పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 182 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 03-10-2026 పేజీలు 15 వేల 5/-

ప్రభుత్వ పాఠశాలలకు ఉదయపు

అల్పాహార పథకం

- ముఖ్యమంత్రి సమక్షంలో కీలక ఒప్పందాలు - రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక వంటశాలల ఏర్పాటు
- రూ.9.17 కోట్ల నిధుల అందజేత - డిసెంబర్ 9 నాటికి ప్రారంభానికి ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబర్ 2: మీడియా టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయపు అల్పాహారం అందించే ప్రతిష్ఠాత్మక కార్యక్రమం అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కీలక ఒప్పందాలు కుదిరాయి. జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్‌తో చేతులు కలిపి ఆధునిక కేంద్రీకృత సామూహిక వంటశాలల ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించనున్నట్లు ప్రకటించాయి. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో ఈ ఒప్పందాల ప్రక్రియ పూర్తయింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పోషకాహార భద్రతకు ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేయనున్న కేంద్రీకృత సామూహిక వంటశాల కోసం జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ రూ. 5.17 కోట్ల చెక్కును హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందించింది. సంస్థ ప్రధాన కార్యనిర్వాహకులు శేఖర్ రెడ్డి, అనిల్ బాబు ఈ చెక్కును అందజేశారు.



విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. విద్యతో పాటు పోషకాహారం కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. వికారాబాద్ జిల్లాలో నిర్మించనున్న ఆధునిక కేంద్రీకృత సామూహిక వంటశాల కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థ రూ. 4 కోట్ల నిధులను అందించింది. సంస్థ ప్రతినిధి డి.సుమంత్, ఉపాధ్యక్షుడు బుగత సంతోష్ కుమార్ ఈ చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు. రెండు సంస్థలు కలిపి మొత్తం రూ. 9.17 కోట్ల నిధులను సమకూర్చడం ద్వారా ఈ కార్యక్రమానికి బలమైన మద్దతు లభించింది. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఈ నిధులు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యా పురోగతిని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని చెప్పారు. ఉదయపు అల్పాహారం అందించడం వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలలకు చేరుకోవడంతో పాటు తరగతుల్లో మరింత చురుకుగా పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆహార నాణ్యత విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల శారీరక ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితి, విద్యా పురోగతికి సంబంధించిన వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆహారంలో అందించే పదార్థాల పోషక విలువలను అంచనా వేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి అక్కడి ఆహార అలవాట్లకు అనుగుణంగా అల్పాహారాన్ని అందించే విధానాన్ని అమలు చేయాలని చెప్పారు. విద్యార్థులు ఏర్పాటు చేస్తున్న వంటశాలలను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని కూడా అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న కేంద్రీకృత సామూహిక వంటశాలలను డిసెంబర్ 9 నాటికి ఒకేసారి ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నవంబర్ 30 నాటికి నిర్మాణ పనులు పూర్తిచేసి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలం పాటు కొనసాగాల్సిన ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వంటశాలలను నియంత్రణ వ్యవస్థతో అనుసంధానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సత్య గౌర చంద్ర దాస్ స్వామి, వివిధ సంస్థల ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రాణరక్షక పైలట్‌కు ప్రధాని అభినందన

- ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన ధైర్యసాహసం
- దేశం గర్వించే సేవాభావం
- అహింస సారాన్ని చేతల్లో చూపిన ఘటన
- సమయస్ఫూర్తికి ప్రధాని ప్రశంసలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 02: మీడియా టుడే

విమాన ప్రయాణికుల ప్రాణాలను కాపాడుతూ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిన పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా మాట్లాడి అభినందించారు. క్లిష్ట పరిస్థితుల్లో చాకచక్యంగా వ్యవహరించి అనేక మంది ప్రాణాలను రక్షించినందుకు దేశం మొత్తం గర్వపడుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ప్రమాదకర పరిస్థితుల్లోనూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రయాణికుల భద్రతను మొదటి ప్రాధాన్యంగా తీసుకుని వ్యవహరించడం గొప్ప విషయమన్నారు. సమయస్ఫూర్తి, బాధ్యతాయుత నిర్ణయాల వల్ల అనేక కుటుంబాలు సురక్షితంగా నిలిచాయని కొనియాడారు.భారతీయులు ప్రాణాలు తీసే వారు కాదని, ప్రాణాలు కాపాడే వారమని నేడు దేశం గర్వంగా చెప్పగలుగుతోందని ప్రధాని వ్యాఖ్యానించారు. మానవత్వం, సేవాభావం, బాధ్యతాయుత చర్యలకు ఈ ఘటన ఒక మంచి ఉదాహరణగా నిలిచిందన్నారు. గాంధీ జయంతి రోజున జరిగిన ఈ సంభాషణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని ప్రధాని పేర్కొన్నారు. అహింస యొక్క నిజమైన సారాన్ని తన కార్యాచరణ ద్వారా కెప్టెన్ స్మిత్ మచ్చర్ చూపించారని తెలిపారు. ప్రాణాలను రక్షించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు.దేశవ్యాప్తంగా ప్రజలు, వివిధ వర్గాల ప్రతినిధులు కూడా కెప్టెన్ ధైర్యసాహసాలను ప్రశంసిస్తున్నారు. క్లిష్ట సమయంలో చూపిన నాయకత్వ లక్షణాలు, వృత్తిపరమైన నిబద్ధత యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో భారతీయ విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది పాత్ర మరోసారి చర్చనీయాంశమయ్యాయి. విధి నిర్వహణలో అప్రమత్తత, మానవతా దృక్పథం ఎంత ముఖ్యమో ఈ సంఘటన స్పష్టంగా చాటిందని పలువురు పేర్కొంటున్నారు.

ఎన్నికల కమిషన్ తీరు.. కంచే చేను మేసినట్టుంది: కోదండరాం

హైదరాబాద్, అక్టోబర్ 2: మీడియా టుడే



కంచే చేను మేసినట్టు.. ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని టీజేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. ఈసీ అక్రమాల నేపథ్యంలో అవకతవకలతో జరుగుతున్న 'సర్' ప్రక్రియను ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగం ఎన్నికల సంఘానికి స్వతంత్ర్య ప్రతిపత్తి కల్పించిందని.. కానీ కమిషన్ మాత్రం అధికారంలో ఉన్నవారు చెప్పినట్టు చేస్తోందని కోదండరాం ఆరోపించారు. ఈసీ.. సమావేశాలు నిర్వహించకుండా, రాజ్యాంగ విరుద్ధంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఇలా చేస్తే ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయన్నారు. ఓటు హక్కు ద్వారానే పౌరుల హక్కులను కాపాడగలమని.. అటువంటి ఓటుహక్కును ఎన్నికల కమిషన్ ఇష్టానుసారంగా తొలగిస్తోందని విమర్శించారు. అవకతవకలతో జరుగుతున్న 'సర్' ప్రక్రియను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో పని విధానం ఉండాలన్నారు. ప్రజల హక్కులకు భంగం కలిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం

తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, అక్టోబర్ 2: మీడియా టుడే



బీఆర్ఎస్ సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెమటలు పట్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చని.. సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని ప్రశ్నించారు. రేవంత్.. సిద్దిపేటలో కూడా సభ పెడతానంటున్నారని అన్నారు. సిద్దిపేట సభ తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని ప్రకటించారు. సిరిసిల్ల సభతో రేవంత్‌కు వచ్చిన మైలేజ్ కంటే నష్టమే ఎక్కువన్నారు. తాము కొడంగల్‌లో పెట్టే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పడతాయని తలసాని అన్నారు. ఖైరతాబాద్ బైపోల్స్‌లో వంద శాతం బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారటంతో దానం నాగేందర్‌పై ఖైరతాబాద్ ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకోని వారు కూడా బైపోల్స్‌లో కసితో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఉపఎన్నిక పరిస్థితి వేరని చెప్పుకొచ్చారు. డబ్బులు ఇచ్చినా ఈసారి ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. 'అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసేంత సీన్ మేము ఏం చేశాం? బయట జరిగిన గొడవకు స్పీకర్‌కు ఏం సంబంధం' అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

రేవంత్‌రెడ్డి, కేటీఆర్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి: రఘునందన్‌రావు

సంగారెడ్డి జిల్లా, అక్టోబరు 2 మీడియా టుడే



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లోని నేతలు దొంగలేనని ఆరోపించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రపురంలో మీడియాతో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ హైకోర్టుకు వారు లేఖ రాయాలని డిమాండ్ చేశారు. సోమవారం వరకు వారిద్దరూ ఉత్తరం రాయకపోతే స్వయంగా తానే హైకోర్టుకు ఈ విషయంపై ఉత్తరం రాస్తానని ఎంపీ రఘునందన్ తెలిపారు. లేదంటే మన ముగ్గురం వెళ్లి హైకోర్టు సిట్టింగ్ జడ్జికి ఉత్తరం ఇద్దామని చెప్పుకొచ్చారు.

ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం

- భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభం
- అందుబాటులోకి ఆర్టీసీ-మెట్రో ఉమ్మడి పాస్ - 'మీటికెట్'తో సులభ డిజిటల్ ప్రయాణం

హైదరాబాద్, అక్టోబర్ 2 మీడియా టుడే


తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, సమగ్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీసీ--మెట్రో ఉమ్మడి పాస్, 'మీటికెట్' మొబైల్ అనువర్తనం, డిజిటల్ వారపు బస్సు పాస్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా రవాణాను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు సులభమైన, వేగవంతమైన, సాంకేతిక ఆధారిత రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆర్టీసీ, మెట్రో సేవలను అనుసంధానం చేయడం ద్వారా ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. నగరంలో ప్రజా రవాణా వినియోగాన్ని పెంచి ట్రాఫిక్ రద్దీ, కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని తెలిపారు. ఉమ్మడి పాస్ ద్వారా ప్రయాణికులు ఒకే కార్డుతో మెట్రో రైళ్లు, నగర బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించారు. నగర శివారు ప్రాంతాల నుంచి మెట్రో స్టేషన్ల వరకు సులభ అనుసంధానం ఏర్పడుతుందని అధికారులు వివరించారు. రోజువారీ, నెలవారీ విధానాల్లో ఈ పాస్‌లు అందుబాటులో ఉంటాయని, అన్ని మెట్రో కేంద్రాల్లో వీటిని పొందవచ్చని వెల్లడించారు. 'మీటికెట్' మొబైల్ అనువర్తనం ద్వారా బస్సు టికెట్లు, ప్రయాణ పాస్‌లను నేరుగా మొబైల్‌లోనే పొందే అవకాశం కల్పించారు. ప్రయాణ ప్రారంభ స్థలం, గమ్యస్థానాన్ని



ఎంపిక చేసుకుని చెల్లింపు పూర్తి చేసిన వెంటనే డిజిటల్ టికెట్ అందుబాటులోకి వస్తుంది. నగదు, చిల్లర అవసరం లేకుండా ప్రయాణికులు సౌకర్యవంతంగా సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. రోజువారీ ప్రయాణికుల కోసం డిజిటల్ వారపు బస్సు పాస్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ పాస్‌ను అనువర్తనం ద్వారా కొనుగోలు చేయడంతో పాటు గడువు ముగిసిన తర్వాత అదే వేదిక ద్వారా పునరుద్ధరించుకునే అవకాశం కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా రవాణాలో మరింత విస్తృతంగా వినియోగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. కార్యక్రమం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా మంత్రుల కోసం ఉమ్మడి పాస్‌లను కొనుగోలు చేశారు. ఈ పాస్‌ల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు రేపు బేగంపేట కేంద్రం నుంచి మెట్రోలో, అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణించనున్నట్లు తెలిపారు. ప్రజా రవాణాను మరింత ప్రజాదరణ పొందేలా చేయడంలో ఈ చర్యలు కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.

పంజాబ్ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ కాల్పులు..

ఇద్దరు పాకిస్థానీయుల హతం



న్యూఢిల్లీ, అక్టోబర్ 02: మీడియా టుడే

పంజాబ్‌లోని రాజోకె సమీపంలోని ఇండో పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు రేఖ వద్ద భారత్‌లోకి అక్రమంగా చొరబడుతున్న ముగ్గురు పాకిస్థానీయుల ప్రయత్నాన్ని సరిహద్దు భద్రతా దళం(బీఎస్ఎఫ్) భగ్నం చేసింది. బీఎస్ఎఫ్ అధికారుల వివరాల ప్రకారం.. కొందరు పాకిస్థానీయులు ఈ రోజు(శుక్రవారం) 12 నుంచి 1 గంట సమయంలో భారత్‌లోకి అక్రమంగా చొరబడే ప్రయత్నం చేశారు. గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వారిని హెచ్చరించారు. అయినప్పటికీ వారు లెక్కచేయకుండా కాల్పులకు దిగారు. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా.. మరో వ్యక్తి తప్పించుకుని పాక్ భూభాగంలోకి పారిపోయాడు. కాగా.. జులైలో కూడా కొంతమంది పాక్ వాసులు జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లా ప్రాంతంలో అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించడానికి యత్నించగా.. సెక్యూరిటీ సిబ్బంది కాల్పులు జరపడంతో వెనుదిరిగారు. అదే రోజు సాయంత్రం హీరానగర్ సెక్టార్ వద్ద అక్రమదారుల కదలికలను గమనించిన బీఎస్ఎఫ్ వారిని హెచ్చరించగా.. వారు కాల్పులు జరిపారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది ఎదురుకాల్పులకు దిగడంతో పరారయ్యారు. ఈ వరుస ప్రయత్నాల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో బీఎస్ఎఫ్ మరింత బలగాలను మోహరించి.. పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను కట్టుదిట్టం చేసింది.

భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాలు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 02: మీడియా టుడే

భారత వాయుసేనను పటిష్ఠం చేయడంలో భాగంగా 114 రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు ప్రక్రియ ముందుకు సాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం(2027 మార్చి) ముగిసేలోగా దీనిపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ తెలిపారు. రఫేల్ విమానాల తయారీలో అధిక స్థాయిలో స్వదేశీకరణతో పాటు భారతీయ ఆయుధాలు, వ్యవస్థలను అనుసంధానించడంపై దృష్టి పెట్టినట్లు ఆయన వివరించారు. ఈ కొనుగోలు ప్రక్రియ 'బై అండ్ మేక్' విధానంలో సాగనుందని, ఇందులో అధిక సంఖ్యలో రఫేల్ విమానాలను భారత్‌లోనే అసెంబుల్ చేయనున్నారని రాజేశ్ తెలిపారు. ఇప్పటికే రఫేల్ మెరైన్ విమానాల్లో భారతీయ ఆయుధాల అనుసంధానానికి అంగీకారం లభించిందని ఆయన అన్నారు. 114 రఫేల్ జెట్ల కోసం ఆహ్వానించిన ప్రతిపాదనలపై(ఆర్ఎఫ్‌పీ) బిడ్లు అందాయని, ప్రస్తుతం వాటిని అధికారికంగా పరిశీలిస్తున్నామని చెప్పుకొచ్చారు. మరోవైపు.. తేజస్ ఎమ్‌కే2 అభివృద్ధి కూడా కొనసాగుతోందని రక్షణశాఖ కార్యదర్శి తెలిపారు.

నత్త నడకన సాగుతున్న బ్రిడ్జి నిర్మాణం..!

ప్రజల ప్రాణాలతో చెలగాటం.....?-వంతెన నిర్మాణ జాప్యానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా...?

లేక నిధుల లేమి కారణమా...?-ప్రమాదాలకు నిలయంగా మారుతున్న నిజామాబాద్ ప్రధాన రహదారి..

వంతెన నిర్మాణం ప్రారంభమైన నాటి నుండి దాదాపు 5 నుండి 10 వరకు ప్రమాదాలు..

గాలిలో ఉయ్యాల ఊగిన లారీ

జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 2

జగిత్యాల పట్టణంలో నిజామాబాద్ రోడ్ లో గల బ్రిడ్జి నిర్మాణ పనులు ఏప్రిల్ నెలలో ప్రారంభమయ్యాయి.. ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ఈ పనులు సీతమ్మ కష్టాలుగా మారుతున్నాయి.. పనులు తాబేలు కన్నా మెల్లగా నత్త నడకన సాగుతున్న అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని దీనిపై స్పందించడం లేదు..ఈ బ్రిడ్జ్ నిర్మాణం ప్రారంభమైన నాటి నుండి చిన్నవి పెద్దవి కలిపి దాదాపు 5 నుండి 10 వరకు ప్రమాదాలు జరిగాయి.. ఎలాంటి ప్రాణా నష్టం జరగకుండా కాళ్లు చేతులు విరిగి మంచానపడ్డ దాఖలు ఉన్నాయి. అయినా కానీ పనులలో వేగం పుంజుకోవడం లేదు. జగిత్యాల నిజామాబాద్ ప్రధాన రహదారి నిత్యం వేలాది వాహనాలతో రహదారి కిక్కిరిసి ఉంటుంది.. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ రహదారి పట్టణ ముఖద్వారానికి ప్రధాన ద్వారం గా నిజామాబాద్ రోడ్డు వైపు మనకు కనబడుతుంది.. ఇలాంటి ఎంతో ప్రాధాన్యత ఉన్న ఈ రోడ్డుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం ఎంత వేగంగా జరగాలి.. కానీ ఇక్కడ అలాంటి వి ఏవి మన కంటికి కనబడవు.. వేసవి కాలంలో ప్రారంభమైన రోడ్డు వర్షాకాలం వర్షాలు నేపథంతో జాప్యం జరిగింది అన్న ఆ తర్వాత పూర్తిస్థాయిలో వర్షాలు పడి పనులకు ఇబ్బంది జరిగేంత వర్షాలు అయితే లేవు.. దానికి తోడు వంతెన నిర్మాణం జరుగుతున్న సమయంలో అటువైపుగా వల్లే వాహనచోదకులకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన కనీస బాధ్యత ఉంటుంది.. కానీ వంద మీటర్ల దూరంలో అక్కడ ఒక పడిపోయిన బోర్డు కనబడడం. మొరం పోసి ఉండడం లాంటివి మాత్రమే అక్కడ మనకు కనబడుతున్నాయి.. ఇంతటి ప్రతిష్టాత్మకమైన రోడ్డుపై వంతెన నిర్మిస్తున్నప్పుడు ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు ఏర్పాటు చేయాలో కాంట్రాక్టర్కు తెలియదా...? పోనీ అధికారులైన ఆ వైపు పరిశీలించి ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించాలి కదా... తూతూ మంత్రంగా అక్కడ ఒకటి ఇక్కడ ఒకటి సూచిక బోర్డు ఏర్పాటు చేస్తే సరిపోతుందా....? అసలే జగిత్యాల - నిజాంబాద్ రహదారి అంటే యమపురికి దారి అని జగిత్యాల పట్టణ వాసంలో నానుడి ఉంది.. కానీ అదృష్టవశాత్తు ఇప్పటివరకు వంతెన నిర్మాణం జరుగుతున్నప్పుడు ప్రమాదాలు జరిగిన కానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.. దీనికి మనం సంతోషించాలా....? ప్రమాదాలు జరిగాయని బాధపడాలా అర్థం కాని పరిస్థితి నెలకొంది..



గాలిలో ఊయల ఊగిన లారీ

ఈ నిర్మాణం ప్రారంభమైన నాటి నుండి జరిగిన ప్రమాదాలలో అత్యంత భయంకరమైన ప్రమాదం ఏదైనా ఉందంటే ఓ భారీ వాహనం (లారీ) నిర్మాణ దశలో ఉన్న వంతెన ను ఢీకొని గాలిలో రెండు టైర్లు వంతెన లోపల మిగతా భాగమంతా రోడ్డు ఉండి ఉయ్యాల ఊగినట్లు స్థానికులు చెబుతున్నారు.. దీనంతటికీ ప్రధాన కారణం రోడ్డుపై ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడమే..ఒక వంతెన కానీ రోడ్డు కానీ నిర్మిస్తున్నప్పుడు ఆ ప్రదేశంలో పనులు జరుగుతున్నాయని తెలిపే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత సదరు గుత్తాదారుకు ఉంటుంది.. కానీ ఇక్కడ అలాంటి సూచిక బోర్డులు రోడ్డు నిర్మాణానికి 100 మీటర్ల దూరంలో ఉండడమే కాకుండా అవి కింద పడిపోయి ఉండటం వలన వాహన చోదకులకు అవి కనబడక ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి...

వంతెనను ఢీకొన్న ద్విచక్ర వాహనం..

గురువారం అర్ధరాత్రి నిజామాబాద్ రోడ్డు వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు రోడ్డుపై ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడం వలన నేరుగా వెళ్లి వంతెనను ఢీకొని వంతెన నిర్మాణానికి అనుసంధానంగా ఉన్న చెరువుమాటకాల్లో పడడం వలన తీవ్ర గాయాలయ్యాయి అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు మనకు తెలుస్తుంది.. వారిని హుటాహుటిన స్థానికులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.. ఇప్పటివరకైతే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

అన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేశాం..

జరిగిన సంఘటనపై సదరు గుత్తా దారును ప్రశ్నించగా నేను అన్ని రకాల సూచిక బోర్డులు ఏర్పాటు చేశానని అవి కింద పడిపోతే నేనేం చేయాలి.. అంటూ పొంతనలేని సమాధానాలు చెప్పాడు...

ఇకనైనా అధికారులు స్పందించాలి...

వంతెన నిర్మాణం వలన జరుగుతున్న ప్రమాదాలు నివారించేందుకుగాను సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి సదరు కాంట్రాక్టర్ తో సూచిక బోర్డు ఏర్పాటు చేయించడమే కాకుండా త్వరితగతిన వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని జగిత్యాల పట్టణ ప్రజలు కోరుతున్నారు

ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి - ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు





రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 2:

తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా రాయికల్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బాలె శేఖర్, గౌరవ సలహాదారుగా మచ్చ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా జూపల్లి వేణుగోపాలరావు, కోశాధికారిగా దేశవేని జనార్దన్, ఉపాధ్యక్షులుగా కైరం సత్యం గౌడ్, సంయుక్త కార్యదర్శిగా మెట్టపల్లి మహేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా అత్తినేని శంకర్, ఇసాక్ అబ్రహం, సత్యనారాయణ, తిరుపతి, ఆఫీస్, సాదిక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాలని అన్నారు. విద్యా ప్రమాణాలను మరింత పెంపొందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాయికల్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియను ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి మహదేవ్, గౌరవ అధ్యక్షులు బోగ రవి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల రాజేష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి ల ప్రత్యక్ష పర్యవేక్షణలో సజావుగా నిర్వహించారు.నూతన కార్యవర్గాన్ని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావుతో పాటు పలువురు ప్రముఖులు అభినందించారు.

"రెడ్డి మంత్రులారా.. రెడ్డి ఎమ్మెల్యేలారా.. రెడ్డి అధికారులారా.. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పండి!"

చెరువులు కబ్జా అవుతుంటే చూస్తూ ఊరుకుంటారా? పేదవాడి భూమి కోసం గడపలు తొక్కాల్సిందేనా?

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 02:

నల్లగొండ జిల్లాలో రాజకీయంగా, పరిపాలనాపరంగా బలమైన ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, చెరువులు--కుంటల ఆక్రమణలు, శాంతిభద్రతలు, రైతులు--కూలీల సమస్యలపై ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని ప్రజా సంఘాలు పేర్కొన్నాయి."రెడ్డి మంత్రులు ఉన్నారు... రెడ్డి ఎమ్మెల్యేలు ఉన్నారు... రెడ్డి ఎంపీలు ఉన్నారు... రెడ్డి అధికారుల పేర్లు కూడా కీలక పదవుల్లో వినిపిస్తున్నాయి... అయినా సామాన్య ప్రజలకు న్యాయం ఎందుకు అందడం లేదు?" అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. నల్లగొండ ఆర్డీఓ =ణూగా వై. అశోక్ రెడ్డి అధికారిక జిల్లా వెబ్‌సైట్‌లో నమోదై ఉన్నారు. నల్లగొండ డీఎస్పీ ణూగా కే. శివరాం రెడ్డి పనిచేస్తున్నట్లు 2026లోని వార్తా నివేదికలు పేర్కొంటున్నాయి.

ప్రజల నిలదీత ఇదే..

=ణూ అశోక్ రెడ్డి గారూ(1): చెరువులు, కుంటలు, శిఖం భూములు, ఖీూ పరిధులు, ప్రభుత్వ భూములపై వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర సర్వే ఎప్పుడు?(2): చెరువు భూములు ఆక్రమణకు గురవుతున్నాయనే ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు ఎప్పుడు?(3): అలుగులు, తూములు ధ్వంసం చేసి నీటి ప్రవాహ మార్గాలను అడ్డుకుంటున్నారనే ఫిర్యాదులపై చర్యలు ఎక్కడ?(4): ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలు పరిష్కరించాలని =ణూ అధికారులకు గతంలో సూచించినట్లు కూడా వార్తా నివేదికలు ఉన్నాయి. అయితే ప్రజల ప్రశ్న"ఆదేశాలు కాగితాలపైనేనా? క్షేత్రస్థాయిలో అమలు ఎప్పుడు?"ణూ శివరాం రెడ్డి గారూ...(1): భూ ఆక్రమణలను ప్రశ్నించే ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వస్తే వారికి న్యాయం చేసే విధానం ఏమిటి?(2): ప్రభావశీలుల ఒత్తిళ్లకు అతీతంగా చట్టం పనిచేస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించగలరా?(3): ఎవరైనా రాజకీయ అండ ఉందనే పేరుతో చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మీరు స్వయంగా ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ప్రజల ప్రశ్న"అదే చట్టం సామాన్యుడికీ, ప్రభావశీలుడికీ సమానంగా వర్తిస్తుందా?"మంత్రులారా... ఎమ్మెల్యేలారా... ఎంపీలారా...మీరు ప్రజల ఓట్లతో పదవుల్లోకి వచ్చారు .ప్రజలే మిమ్మల్ని ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నారు.చెరువులు కబ్జా అవుతున్నాయా? కుంటలు మాయమవుతున్నాయా? ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయా ?రైతుల భూములపై వివాదాలు పెరుగుతున్నాయా ?పేదలు న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారా?బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారా?అయితే ప్రజలు అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిందే."అధికారం మీ చేతుల్లో ఉంటే... బాధ్యత కూడా మీ మీదే!"భూ ఆక్రమణదారులకు రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు లేదా ఇతర శాఖల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వస్తే వాటిని ప్రభుత్వం స్వతంత్రంగా విచారించి నిజానిజాలు ప్రజల ముందుంచాలి.ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.ఆరోపణలు నిరాధారమైతే ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి .మౌనం మాత్రం సమస్యకు పరిష్కారం కాదు.ప్రజల ఆస్తిని కాపాడటంలో వైఫల్యం ఎందుకు? ఒక పేదవాడు తన భూమి కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు.ఒక రైతు తన పంట కోసం ఆందోళన చెందుతున్నాడు.ఒక కూలీ ఉపాధి కోసం అల్లాడుతున్నాడు.ఒక గ్రామం తన చెరువును కాపాడాలని అధికారుల గడప తొక్కుతోంది.అదే సమయంలో చెరువు శిఖం, ఖీూ, అలుగు, తూము ప్రాంతాలపై ఆక్రమణల ఆరోపణలు వస్తున్నాయి."పేదవాడి భూమికి ఇన్ని నిబంధనలు... ఆక్రమణదారుడికి మాత్రం ఇంత స్వేచ్ఛ ఎందుకు?"ఇదే నేడు ప్రజల గుండెల్లో మండుతున్న ప్రశ్న.రెడ్డి మంత్రులారా... రెడ్డి ఎమ్మెల్యేలారా... రెడ్డి ఎంపీలారా... రెడ్డి అధికారులు అని ప్రజలు గుర్తిస్తున్న వారందరికీ ఒకటే ప్రశ్న!మీ సామాజిక గుర్తింపు మీ వ్యక్తిగత విషయం.కానీ...మీ చేతుల్లో ఉన్న అధికారం ప్రజల సొత్తు!ఆ అధికారాన్ని పేదల కోసం ఉపయోగిస్తారా?చెరువుల కోసం ఉపయోగిస్తారా?రైతుల కోసం ఉపయోగిస్తారా?కూలీల కోసం ఉపయోగిస్తారా?భూ ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి ఉపయోగిస్తారా?ప్రజలు ఇక ప్రశ్నించడమే కాదు... లెక్క అడుగుతున్నారుఅభివృద్ధి ఎక్కడ?న్యాయం ఎక్కడ?చెరువులకు రక్షణ ఎక్కడ?ప్రభుత్వ భూములకు భద్రత ఎక్కడ?రైతుకు భరోసా ఎక్కడ?పేదవాడికి న్యాయం ఎక్కడ?బాధితుడికి రక్షణ ఎక్కడ?"ప్రజలు మీ చుట్టూ తిరగడానికి అధికారం ఇచ్చారా?లేక ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికారం ఇచ్చారా?"నల్లగొండ ప్రజల తరఫున ఈ ప్రశ్నలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, =ణూ, ణూశాతో పాటు సంబంధిత శాఖల అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ప్రజల ఆస్తి ప్రజలదే.చెరువులు ప్రజల జీవనాధారం.ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి.అధికారం ప్రజల కోసం మాత్రమే.ప్రజలను పాలించడానికి కాదు... ప్రజలకు సేవ చేయడానికి అధికారం!



ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

సత్యాగ్రహం, అహింసా మార్గాలతో స్వాతంత్ర్య ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహాత్మా గాంధీ ఆదర్శప్రాయులు: సామిడి గోపాల్ రెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 2:

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సత్యాగ్రహాన్ని ఆయుధంగా చేసుకుని, అహింసా మార్గంలో పోరాడిన మహాత్మా గాంధీ కోట్లాది మంది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు.దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి విలువలను ప్రజలకు అందించిన మహనీయుడిగా ఆయన దేశ ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గాంధీజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

నారాయణఖేడ్ కేంద్రంగా జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక సమావేశానికి రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భాస్కర్ దేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ర్రా=జ నివేదికను తీసుకుని 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జ్రూాను రద్దు చేసి ర్రూాను అమలు చేయాలని కోరారు. అలాగే +ూ 25ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఏకమొత్తంగా ఒకేసారి విడుదల చేయాలని, ఖ+దీఎ, ర్రూా ఉద్యోగులకు టైమ్ స్కేల్ వర్తింపజేయడంతో పాటు సమ్మె కాలపు వేతనాలను చెల్లించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, అన్ని గురుకులాల్లో ఒకే విధమైన పని సమయాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తే మరోసారి ఉద్యమానికి సిద్ధమవుతామని భాస్కర్ దేశ్ హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర సేవా విభాగ్ ప్రముఖ్ చంద్రశేఖర్, జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్, జిల్లా అధ్యక్షులు దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షులు వినయ్, మల్లికార్జున్, లక్ష్మణ్, కిషన్, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు జగదీశ్వర్తో పాటు వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

గాంధీజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ కమిటీ

ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , అక్టోబర్ 2:



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకం చేశారని నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సోదరభావం, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, ప్రజలను చైతన్యపరిచిన తీరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని నాయకులు అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ చేసిన ఖేడ్ ఎమ్మెల్యే.



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ కార్మికులకు దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ఎండ, వానలను లెక్కచేయకుండా పనిచేస్తున్న కార్మికుల సేవలను అభినందించారు.సమాజ సేవలో భాగంగా మున్సిపల్ కార్మికులకు దుస్తులను అందించిన లయన్స్ క్లబ్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ సమాజంలోని అవసరమైన వర్గాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , అక్టోబర్ 2:

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకం చేశారని నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సోదరభావం, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, ప్రజలను చైతన్యపరిచిన తీరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని నాయకులు అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ చేసిన ఖేడ్ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ కార్మికులకు దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ఎండ, వానలను లెక్కచేయకుండా పనిచేస్తున్న కార్మికుల సేవలను అభినందించారు.సమాజ సేవలో భాగంగా మున్సిపల్ కార్మికులకు దుస్తులను అందించిన లయన్స్ క్లబ్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ సమాజంలోని అవసరమైన వర్గాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం



కోదాడ, అక్టోబర్ 2 (మీడియా టుడే):

కోదాడ పట్టణ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో వేమూరి సుధాకర్ ఫంక్షన్ హాల్‌లో గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కుసుమ, వైస్ చైర్మన్ మల్లేశ్వరి,12 వార్డు కౌన్సిలర్ పద్మావతి నాగేశ్వర్ రావు హాజరై గర్భిణీలు, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో సీడీపీఓ సత్యనారాయణ, సూపర్‌వైజర్ పూజా రెడ్డి, కార్యాలయ సిబ్బంది వీరయ్యతో పాటు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు .

అబ్దుల్ రహీంకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రక్షణ సేన ఇన్చార్జి బాపు మల్ శెట్టి

నారాయణఖేడ్, అక్టోబర్ 02:



అంబేద్కర్ ఫూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం జన్మదిన వేడుకలు నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా జరిగాయి. గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నాడు తెలంగాణ రక్షణ సేన నారాయణఖేడ్ నియోజకవర్గం ఇన్చార్జి బాపు మల్ శెట్టి.. అబ్దుల్ రహీంను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బాపు మల్ శెట్టి మాట్లాడుతూ.. సమాజ సేవలో అబ్దుల్ రహీం చేస్తున్న కృషి అభినందనీయమని, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు గైని సాయిలు, గౌస్ సిస్తి మరియు పలువురు ముఖ్య నాయకులు, మిత్రులు పాల్గొని అబ్దుల్ రహీంకు బొకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జాతిపిత గాంధీ జయంతి వేడుకలు

మీడియా టుడే ఎర్రుపాలెం:



జాతిపిత మహాత్మా గాంధీ శాంతి అహింస సత్య అన్వేషణతో దేశానికి స్వతంత్రం తెచ్చిన మహనీయుడని ఆయన జన్మదిన వేడుకను జరుపుకోవడం మన అందరి సౌభాగ్యం అని కొనియాడారు. ఎర్రుపాలెం మండలం బనిగిండ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 157 జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సర్పంచ్ బలుసు పాటి జయరాజు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి ప్రజాసేవలో గాంధీకి ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేమిరెడ్డి రామిరెడ్డి, గ్రామ సెక్రెటరీ అశోక్ కుమార్, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, శీలం నరేందర్ రెడ్డి, శీలం భీష్మారెడ్డి, శ్రీరామ లక్ష్మీనరసమ్మ, ఎదురు కృష్ణారెడ్డి, లక్ష్మీ కుమార్ రెడ్డి, బాణాల రాంకోటయ్య, నంద్రు పురుషోత్తం, నాగరాజు, మహేష్ , అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

దుర్గా నగర్‌లో అంబేద్కర్ భవన్‌కు భూమి పూజ

- నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా భవన్



మీడియా టుడే, సెప్టెంబర్ 02,నాచారం ప్రతినిధి:

ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ దుర్గా నగర్‌లో నిర్మించనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్‌కు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేసి పారతో మట్టి తీసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంబేద్కర్ భవన్ దళిత, బడుగు బలహీన వర్గాల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా నిలుస్తుందని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.బీఆర్ఎస్ నాయకుడు మేడల మల్లికార్జున్ మాట్లాడుతూ దుర్గా నగర్ వాసుల చిరకాల కోరిక ఎమ్మెల్యే సహకారంతో నెరవేరుతోందన్నారు. కార్యక్రమంలో పన్నాల దేవేందర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్, వాసుదేవ్ గౌడ్, పొన్నాల సత్యనారాయణ, జర్రిపోతుల విజయభాస్కర్, మంచినీళ్ల చిరంజీవి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఆవరణంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 02

సత్యాన్ని ఆయుధంగా అహింసను మార్గంగా ఎంచుకొని భారత దేశానికి స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా అధికారులు హౌసింగ్ పీడీ సిద్ధార్థ ఎల్ డి ఎం శివప్రసాద్ లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన

- ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేత



జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 2..

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు డిమాండ్ చేశారు .ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల మంచినీళ్ల బావి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కిషన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారుపత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు టీవీ సూర్యం, దాడుల కమిటీ సభ్యుడు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, హైదర్, రమణారెడ్డి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్, జగిత్యాల, మెట్పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, ధర్మపురి, కొడిమ్యాల, గొల్లపెల్లి, మల్యాల, సారంగాపూర్, బీర్పూర్ మండలాల ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, శశిధర్, బూరం సంజీవ్, అజీమ్, వినోద్, మల్లేశం, గోపి, వరప్రసాద్, గంగ మల్లయ్య, రాజకుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరీష్, నరేష్, సాజిద్ పాషా, గౌస్, శంకర్ గౌడ్, మనోజ్, యూనియన్ సీనియర్ నాయకులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ఎమ్మెల్యే

నారాయణఖేడ్ జెట్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 2.

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు .ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కు రక్షించబడాలని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఖ×= ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ తరఫున పలు అభ్యంతరాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితా నుంచి తొలగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం అధికారికంగా ఖ×=-2026 కోసం ఓటర్లకు తమ పేర్లు పరిశీలించుకునే, దరఖాస్తులు/అభ్యంతరాలు సమర్పించే సదుపాయాలను అందుబాటులో ఉంచింది. ఖ×= ప్రక్రియ విషయంలో బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకుని వ్యవహరిస్తోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోందన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే పరిస్థితి ఏర్పడితే అది ప్రజాస్వామ్య హక్కులకు నష్టం కలిగించే అంశమని అన్నారు. ఓటు చోరీకి తావులేకుండా, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని వారు పేర్కొన్నారు. దేశంలో ఖ×=, ఎన్నికల జాబితాలపై రాజకీయ పార్టీల మధ్య ప్రస్తుతం తీవ్ర భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్నాయి; ఎన్నికల సంఘం మాత్రం ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ఓటర్లను చేర్చడం, అనర్హమైన/తప్పుడు నమోదులను సరిచేయడం లక్ష్యమని చెబుతోంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలి : సిపిఎం

ఓటర్ జాబితాపై సమగ్ర -విచారణ చేపట్టాలి

సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులతో స్వతంత్ర విచారణ జరిపించాలి.. సిపిఐ(ఎం) మద్దాల ప్రభాకర్ డిమాండ్



మీడియా టుడే ఎర్రుపాలెం:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తప్పుల తడకల (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని కాచవరం గ్రామంలోని సిపిఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపు పై సమగ్ర విచారణ చేపట్టాలని సవరణ పేరుతో బిజెపికి వ్యతిరేకమైన ఓటర్ పేర్లు తొలగించటం అనైతిక చర్యని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించి ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే దిశగా వ్యవహరించాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ పై వస్తున్న ఆరోపణలపై స్వతంత్ర విచారణ చేపట్టాలని, అవసరమైతే సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో స్వతంత్ర విచారణ జరిపించాలని స్పష్టం చేశారు. జ్ఞానేశ్ కుమార్ ను ఆ పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్క ఓటును పరిరక్షించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నరసింహపురం ఉప సర్పంచ్ గామాస్ జోగయ్య, వృత్తి సంఘం జిల్లా నాయకులు గ్రామ శాఖ కార్యదర్శి కూడేల్లి నాగేశ్వరావు, షేక్ మదర్ సాహెబ్ ,హుస్సేన్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు

గాంధీ భవన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ణజజ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్(మీడియా టుడే ప్రతినిధి) , అక్టోబర్ 2:

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఖజజ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరై మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (ణజజ) అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.మహాత్మా గాంధీ ప్రపంచానికి చాటిచెప్పిన సత్యం, అహింస, శాంతి, ప్రజాస్వామ్య విలువలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గాంధీజీ కలలు కన్న సమసమాజ నిర్మాణం, పేదలు, బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జర్నలిస్టుల డిమాండ్ల సాధనకు నిరసన ర్యాలీ

ములుగు కలెక్టరేట్ నుంచి గాంధీ పార్క్ వరకు ర్యాలీ



ములుగుజిల్లా ములుగు అక్టోబర్02(మీడియా టుడే)

జర్నలిస్టుల సమస్యలు, హక్కుల సాధన కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) ఆధ్వర్యంలో అక్టోబర్ 2న దేశవ్యాప్త జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి గాంధీ పార్క్ వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ యూనియన్ సభ్యులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల కోసం నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల స్థానంలో చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని, నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించి క్యాష్‌లెస్ వైద్య సేవలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే- -ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల వాసుదేవ, యూనియన్ జిల్లా నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

"ఎంపీడీవో భూక్య యాదగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి వెన్కేపల్లి సర్పంచ్ సునీత- రవి"



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 2

సైదాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశ స్వతంత్ర పోరాటానికి కాంగ్రెస్ పార్టీ గాంధీజీ రెండు కళ్ళు లాంటి వారిని ప్రతి భారతీయుని హృదయంలో నాటుకు పోయిన విషయాన్ని రూపకల్పననే ఉద్దేశంతో దేశ స్వతంత్రం కోసం తన జీవితాన్ని అర్పించిన మాత్మ గాంధీ చరిత్రను వక్రీకరించి మహాత్మా గాంధీని సేవలను కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ చరిత్రలో రూపుమాపాలని కొన్ని మాత తత్వ పార్టీలు పని పెట్టుకోవడం అందులోని భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి ఆ పథకాన్ని నిర్వాహర్యం చేయడం చాలా దుర్మార్గం మైన చర్యగా భావించాలని, అలాంటి వ్యక్తులను రాజకీయ పార్టీలను దేశ ద్రోహులుగాపరిగణ



ఉంచాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూక్య యాదగిరి, అగ్రికల్చర్ ఆఫీసర్ వైదేహి, కార్యదర్శి రాజేశ్వరరావు, సుష్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, మిట్టపల్లి కిట్టయ్య, వెన్కేపల్లి సర్పంచ్ సునీత- రవి, మునిగంటి సంతోష్, వార్డ్ నెంబర్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ కలెక్టరేట్:(మీడియా టుడే) అక్టోబర్ 02, 2026

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. యావత్తు దేశాన్ని స్వాతంత్ర్య సంగ్రామంలో సంఘటితం చేసి ముందుండి శాంతి, అహింస మార్గాలలో నడిపించారని అన్నారు. గాంధీజీ జీవితాన్ని అందరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తన జీవితాన్ని మొత్తం భారతదేశ స్వాతంత్ర్యం కొరకు అర్పించారని కలెక్టర్ గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. ప్రతి ఒక్కరు గాంధీజీ చూపిన మార్గంలో పయనించాలని చెప్పారు. సమాజంలోని రుగ్మతల నిర్మూలనలో, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రం కొరకు శాంతి, అహింసా, సత్యం మార్గాలలో నడుస్తూ, గాంధీజీ తన జీవితాన్ని త్యాగం చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, దేశ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ, గాంధీజీ గొప్పతనాన్ని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్రను వివరించారు. ఈ జయంతి వేడుకలలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మైత్రీ అశోక్ నియామకం

నారాయణఖేడ్, అక్టోబర్ 02:

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మైత్రీ అశోక్ నియమితులయ్యారు. నారాయణఖేడ్ లోని అంబేద్కర్ భవన్‌లో డివిజన్ అధ్యక్షులు ఎస్. నర్సింలు అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ నియామకం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం, నూతనంగా ఎంపికైన మైత్రీ అశోక్‌కు నియామక పత్రంతో పాటు అధికారిక ఐడి కార్డును అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ రహీం మాట్లాడుతూ, సమాజంలో మానవ హక్కుల రక్షణకు, సామాజిక న్యాయం కోసం కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో బాధితులకు అండగా ఉంటూ, సంస్థ ఆశయాలకు అనుగుణంగా మైత్రీ అశోక్ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ రహీం,



డివిజన్ అధ్యక్షులు ఎస్. నర్సింలు మరియు కమిషన్ సభ్యులకు మైత్రీ అశోక్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం మహిళాల తోనే సాకారం

సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ -బాల్య వివాహాలు అరికట్టాలి... మెడికల్ ఆఫీసర్ భారతి

అంగన్వాడీ కేంద్రాల్లోనే మాత శిశు సంరక్షణ.. ఐసిడిఎస్ సీడీపీ ఓ చంద్రిక

జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే అక్టోబర్02:

గాంధీ మహాత్ముడు కళ లు కన్నా గ్రామ స్వరాజ్యం మహిళాల సహకారం తోనే నెరవేరుతుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలో గాంధీ జయంతి, లాలబహదూర్ శాస్తి జయంతి సందర్భంగా ప్రత్యేకంగా మహిళలతో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. గాంధీజీ , లాలబహదూర్ శాస్త్రి చిత్ర పాటలకు అధికారులు, జీపీ పాలక వర్గ సభ్యులతో కలిసి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న జీపీ సిబ్బంది కి సన్మానం చేసి వారి పని తీరు పట్ల అభినందించారు. వీబీజీ రాంజీ పథకం అమలు ప్లాన్ , వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ , హర్ గర్ జల మహోత్సవం, స్వచ్ఛతాహి సేవ 2026 పనుల అమలు ఎంపిక, శ్రమదానం పై చర్చ చేశారు.

బాల్య వివాహాలతో మహిళా ఆరోగ్యానికి ముప్పు.....
మెడికల్ ఆఫీసర్ భారతి

సమాజం లో నీ యువతులకు బాల్య వివాహాలు చేయడం వల్ల వారి ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని మెడికల్ ఆఫీసర్ భారతి అన్నారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మహిళా లు ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. యుక్త వయస్సు రాకముందే వివాహాలు చేయడం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించారు.

అంగన్వాడి కేంద్రాల తో నే మాత శిశు సంరక్షణ... సీడీపీఓ చంద్రిక

మాత శిశు, గర్భిణీ బాలింతల సంరక్షణ అంగన్వాడీ కేంద్రాల తోనే జరుగుతుందని కోడకండ్ల ఐసిడిఎస్ సీడీపీ ఓ చంద్రిక అన్నారు. పోషణ మాసం లో భాగంగా గ్రామ పంచాయతీ వద్ద మహిళా లకు ఆరోగ్య సంరక్షణ ఆహారపు అలవాట్లు వివరించారు. లబ్ధిదారులకు సామూహిక అక్షరాభ్యాసం , శ్రీమంతలను , అన్నప్రాసన్నం ఈ సందర్భంగా ఘనంగా నిర్వహించారు. బాలమృతం తో తయారు చేసే 21 రకాల వంటకాలు, వివిధ పోషణ ఆహారాలను ,పిండి వంటలను గ్రామ



మహిళా లకు ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. తాగునీటి ప్రతిజ్ఞ ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ చేయించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ 2026 లో భాగంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాస రచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. వివిధ అంశాలను అధికారులు ప్రజలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు,ఉపసర్పంచ్ ఎండీ షన్నా, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ మహేందర్,వివిధ శాఖల అధికారులు జీపీ పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారూ..! మా రోడ్డు పనులు పూర్తి చేయించండి

నర్సంపేటలోని మాదన్నపేట రోడ్డు వాస్తవ్యుల విన్నపం - పట్టించుకోని అధికారులు, రోడ్డెక్కి ధర్నాకు దిగిన స్థానికులు



వరంగల్/నర్సంపేట, అక్టోబర్ 2, మీడియా టుడే :

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆ ప్రాంత వాస్తవ్యులు ఎమ్మెల్యేకు విన్నపం చేశారు. పలుమార్లు అధికార ులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం రోడ్డెక్కి ధర్నాకు దిగారు.

ఏళ్లుగా అసంపూర్తిగా రోడ్డు పనులు...

మాదన్నపేటకు వెళ్లే ప్రధాన రోడ్డు గత కొన్ని నెలలుగా తవ్వి వదిలేశారని, డ్రైనేజీ, రోడ్డు పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. చిన్నపాటి వర్షానికే రోడ్డు బురదమయంగా మారి వాహనదారులు, పాదచారులు, విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని వాపోయారు.“రోజూ పిల్లలను స్కూల్ కు పంపాలంటే భయమేస్తోంది. ఆటోలు కూడా రావడం లేదు. మా రోడ్డు సమస్యను ఎమ్మెల్యే సారు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. ఇప్పటికైనా స్పందించి పనులు పూర్తి చేయించాలి” అని ఓ స్థానిక మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.

అధికారుల నిర్లక్ష్యం...

మున్సిపాలిటీ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే పనులు నిలిచిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దుమ్ము, ధూళితో వృద్ధులు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని, రాత్రి వేళల్లో రోడ్డుపై గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.దీంతో విసిగిపోయిన మాదన్నపేట రోడ్డు వాస్తవ్యులు, యువకులు, మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎమ్మెల్యే తక్షణమే జోక్యం చేసుకుని పెండింగ్ లో ఉన్న రోడ్డు, డ్రైనేజీ పనులను పూర్తి చేయించాలని, లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాల్నే జగన్, పైండ్ల అర్జున్, కలకోటి సుదర్శన్, కొర్ర దాను నాయక్, తీరాల శ్రవణ్ కుమార్, ఆకారపు కృష్ణమూర్తి, తుమ్మ ఏకాంబరం, కోటేశ్వర్, రాంగోపాల్, రవి, శైలజ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఆర్ ఐ)పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు02/ మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో విధి నిర్వహణలో ఉన్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె వెంకట్ రెడ్డిపై కావాలని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. వివాదంలో ఉన్న ఫౌతి విషయంలో పట్టా మార్పు చేయడం కోసం బొమ్మలరామారంలో రైతు ఆఫీసుకి వచ్చి ఆర్ ఐ వెంకట్ రెడ్డిపై అనుచితంగా ప్రవర్తించి, దుర్భాశలాడిన విషయంలో వారిపై పోలీస్ వారికి కంప్లైంట్ చేయగా ఆ రైతుపై ఎఫ్ఐఆర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా రెవిన్యూ ఉద్యోగులపై ఎవరు ఇబ్బందికి గురిచేసిన , అందరం సంఘటితంగా ఎదుర్కోవాలి అని, ప్రభుత్వ ఉద్యోగులపై అనుచితంగా ప్రవర్తించిన, అకారణంగా దూషించిన, ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాస్,పి దనంత మరియు రాష్ట్ర,జిల్లా నాయకులు అందరూ గ్రామపాలన అధికారులు ముక్త కంఠంతో తెలియజేయనైనది.



నీటి పొదుపు పంటల వైవిధ్యీకరణపై పల్లెర్ల రైతులకు అవగాహన



ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం శుక్రవారం రోజు పల్లెర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక, పంటల వైవిధ్యీకరణ, తేమ సంరక్షణ, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ వినియోగం, ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అధీకృత విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేసి, నాణ్యత, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించడంతో పాటు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తెలిపారు. ఎరువులు, పురుగు మందులను సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని, నేలలో తేమను సంరక్షించే పద్ధతులను పాటించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్, మాజీ జెడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రామలక్ష్మయ్య ,మల్లారెడ్డి, నర్సిరెడ్డి గోపాల్,ముసలయ్య,రైతులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



మంథని అక్టోబర్ 02 (మీడియా టుడే):

దేశ స్వాతంత్రం కోసం గాంధీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ శుక్రవారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మాగాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించి బ్రిటిష్ పాలనపై అహింసా పద్ధతుల్లో పోరాడి భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని అన్నారు.గాంధీజీ చూపిన సత్యం ,అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం ప్రజల హక్కుల కోసం ఆయన చూపిన అంకితభావం సమాజం లో ఐక్యత, స్వభ్రాతత్వం కోసం చేసిన కృషిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ముందుండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,గ్రామ సర్పంచులు ,ఉప సర్పంచ్ లు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



మిర్యాలగూడ, అక్టోబర్ 2 (మీడియా టుడే):

మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఘన నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను స్మరించుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సబ్సిడీతో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు అవకాశం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 02)



పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ అబ్దుల్ కరీం అన్నారు.పథకం ప్రచారానికై సేవా సేతు అభియాన్ పేరుతో గద్వాల విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం వద్ద మూడు రోజులపాటు నిర్వహించు శిబిరాన్ని రెడ్కో, విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఈ మాట్లాడుతూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీకి సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది అన్నారు. వినియోగదారులు తమ ఇంటి పైకప్పులపైనే ఈ ఫలకాలను ఏర్పాటు చేసుకొని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చన్నారు. ఆసక్తి గలవారు తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని, హెల్ప్ డెస్క్ 040 48526869 నెంబర్ లోను మాట్లాడవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ రవిప్రసాద్, ఏడిఈ రమేష్ బాబు, అకౌంట్స్ అధికారులు రాజు, మదన్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్

మీడియా టుడే ఖమ్మం (అర్జున్)



ఖమ్మం: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య సాధనలో పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి సైతం మార్గదర్శకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో పయనిస్తూ సమాజంలో శాంతి, సామరస్యం,సోదరభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా సూచించారు.

గాంధీ ఆశయాలను నెరవేర్చాలి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 02



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ముందుకెళ్లి దేశ ప్రగతిలో ముందుండాలని సూచించారు. దేశానికి చేసిన ఆయన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, కోల కృష్ణ యాదవ్, ఏలూరు శ్రీనివాస్, రాముడు శ్రీనివాస్ రెడ్డి, కోల నాగయ్య, సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి, వనం దాస్ లక్ష్మీనారాయణ, మల్లారపు శివ సాయి గౌడ్, వేణు, కోల లక్ష్మణ్, బక్కని నర్సింగరావు, నవీన్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రాజు, ఆనంద్, వెంకటేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గోడను కూలగొట్టిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం.

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 02)



గద్వాల పట్టణ కేంద్రంలోని 2ఎ రైల్వే గేట్ నందు జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం కమిటీ హాల్ స్థలం లో అక్రమంగా చొరబడి,ఎవ్వరి అనుమతి లేకుండా కాంపౌండ్ గోడను కూలగొట్టిన విజయవాడ వెంకటరాములు అనే వ్యక్తి పై వారి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్లో ా× కళ్యాణ్ కుమార్ రికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు

కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో ఎల్బీ స్టేడియంలో గాంధీ 127వ జయంతి ఉత్సవాలు

ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్

అధ్యక్షకార్యదర్శులు మిద్దెల జితేందర్, పిట్టల బాలరాజు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



మహాత్మాగాంధీ 125వ జయంతి సందర్భంగా శుక్రవారం రోజు గాంధీభవన్లో, ఎల్బీస్టేడియంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి ఘనంగా పూలు సమర్పించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్. అనంతరం వారు మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఎల్బీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు .మాతృగాంధీ జయంతి సందర్భంగా ఎన్నో త్యాగాలతో స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర వహించినారు. ఈ సందర్భంగా వారు క్విట్ ఇండియా 1942 బ్రిటిష్ వారిని భారతదేశాన్ని విడిచి వెళ్ళండి భారతీయులకు డు ఆర్ డై అనే నినాదంతో బలమైన పిలుపునిచ్చారు. మతసామరస్య హిందూ ముస్లిం మధ్య ఐక్యత కోసం ఆయన ఎన్నో ఉపవాస దీక్షలు చేశారు.దేశ విభజన సమయంలో జరిగిన ఘర్షణలను ఆపడానికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతియాత్రలు చేశారు. గాంధీజీ చేసిన నిరంతర సేవ వల్ల భారతదేశానికి 1947లో ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది.అందుకే గాంధీజీనీ మానమంత గౌరవంగా జాతిపిత అనిపించుకుంటున్నాము. ఎల్బీస్టేడియంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహాత్మా గాంధీ విగ్రహాలు ప్రదర్శన చక్ర రాట్నం ప్రదర్శన ప్రతి ఒక్క కళాశాల నుండి వచ్చిన విద్యార్థులకు కళా ప్రదర్శన సంస్కృతి కార్యక్రమాలు ఎన్నో ఘనంగా నిర్వహించిన సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపిన జనరల్ సెక్రెటరీ బండి సురేందర్, రాష్ట్ర సేవ దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు, ఎండి ఫషీద్, రాష్ట్ర సహా కార్యదర్శి సుబ్బూర్ శ్రీనివాస్, రాజశేఖర్, సురేష్, సోమ రవీందర్ రెడ్డి, రాళ్ల బండి మహేష్, బీబీనగర్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

కీర్తిశేషులు మాజీ సర్పంచ్ చీర బోయిన మల్లేష్ యాదవ్ కు నివాళులు అర్పించిన తోటి మిత్రులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అనుముల వెంకట్ నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ సర్పంచ్ చిరబోయిన మల్లేష్ యాదవ్ దశదిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి గడ్డం సిద్ధులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గడ్డం సిద్ధులు మాట్లాడుతూ కొలనుపాక గ్రామానికి బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్, బైరి విశ్వనాథం గౌడ్, రఘుతిరెడ్డి, బాధిని కాళిదాస్, ఒగ్గు మురళీకృష్ణ, అనుముల అంజన్ రెడ్డి, గాదె సోమిరెడ్డి, బండ వీర మల్లయ్య, మామిడాల అశోక్, గంధ మల్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాకలో గాంధీ జయంతి వేడుకలు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోమట్ల మఠంలో ఆర్యవైశ్య సంఘం కొలనుపాక ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకల సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బెదిరబోయిన యాకమ్మ- వెంకటేష్ ,ఉప సర్పంచ్ విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రుషిందర్,రమేష్ గుప్తా, మాట్లాడుతూ అహింసా వాదంతోటి మన భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహానుభావుడు గాంధీజీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంకం. శ్రీనివాస్ ,రాజబోయిన. కొండల్,దిడిగం. అంజయ్య, కాశెట్టి. శ్రవణ్ కుమార్, బొంకూరి. మల్లేశం,చిరబోయిన రమేష్,గాదె. సోమిరెడ్డి, భోగ శ్రీనివాస్,వేంకటేశం, వీరయ్య, కృష్ణమూర్తి, నాగేందర్, నరేందర్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో జాతిపితకు ఐజేయు నాయకుల వినతి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



జాతీయస్థాయిలో సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టి యు డబ్ల్యూ జే (ఐజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శుక్రవారం రోజు మండల కమిటీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆలేరు మండల అధ్యక్షులు మహమ్మద్ కుర్షీద్ పాషా మాట్లాడుతూ మీడియా సంస్థల భద్రతకు కేంద్రం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని పనిచేసే పాత్రికేయులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల పట్టణ నాయకులు తోట మల్లయ్య, చింతకింది వెంకటేశ్వర్లు, బైరి విశ్వనాథం, ముల్లెక్కుల రవికుమార్, కొరుటూరి ఉపేందర్, పోతుగంటి సంపత్ కుమార్, ఎండీ జహంగీర్,కోల ఉపేందర్, సామల సిద్ధులు,తదితరులు ఉన్నారు.

మోత్కూర్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 157వ జయంతి వేడుకలు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలో మహాత్మ గాంధీ157వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ లోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ తీపిరెడ్డి మెగారెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు,అడ్డగూడూరు మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, సింగిల్ విండో డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, సామ పద్మా రెడ్డి జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్,కూరెళ్ల పరమేష్, మున్సిపల్ యూత్ అధ్యక్షులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి,జిట్ట సాయికుమార్,పొన్నెబోయిన మచ్చగిరి, దాసరి నవీన్, నేర్లకంటి శీను,కొమ్మూరి యాదిరెడ్డి, పొన్నెబోయిన జానార్థన్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్ములకు ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ గాంధీజీ నడిచిన మార్గం ప్రపంచానికి ఆదర్శం.ఆయన నేర్పిన సమరం, సరికొత్త చరిత్రకు ఆరంభం గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి ఘన నివాళి అర్పిద్దాం.అసాధారణమైన సంకల్ప శక్తిని కలిగి ఉండి జై జవాన్ జై కిసాన్ నినాదంతో జాతిని ఐకమత్యం చేయటంలో కీలక పాత్ర పోషించిన మాజీ ప్రధాని స్వాతంత్ర సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళులు అర్పించారు.

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 2):



అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఉ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామరస్య మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పేద విద్యార్థులకు సేవాభారతి ట్రస్ట్ అండ

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 02

(మీడియా టుడే ప్రతినిధి):



మూసాపేట మోతీనగర్‌లో సేవాభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పేద విద్యార్థులకు విద్యా సంబంధిత సహాయాన్ని అందజేశారు.ఎంబీబీఎస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో సేవాభారతి ట్రస్ట్ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలుస్తున్న సేవాభారతి ట్రస్ట్ సేవలను ఆయన కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు తన వంతు సహకారంగా ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రవణ్ కుమార్, సేవాభారతి ట్రస్ట్ సభ్యులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వాన్‌లేక్ నాలా సమస్యకు పరిష్కారం

కూకట్‌పల్లి, అక్టోబర్ 02

,(మీడియా టుడే ప్రతినిధి)



స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. నాలా నిర్మాణానికి అవసరమైన స్థలం విషయంలో ఉన్న అడ్డంకులు తొలగడంతో త్వరలో పనులు ప్రారంభించేందుకు మార్గం సుగమమైంది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌తో కలిసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. నాలా నిర్మాణానికి అవసరమైన స్థల సమస్య పరిష్కారం కావడంతో స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. స్వాన్‌లేక్, పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. స్థలానికి సంబంధించిన ప్రధాన అడ్డంకి తొలగినందున పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, ఎస్. రాజేశ్వరరావు, డి.డి. రెడ్డి, నరేష్ కుమార్, శ్రీనివాస్, రాజు, సావూ, స్వర్ణలత, మాధవి, వాణి తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

యువత సత్యం, అహింస మార్గంలో నడవాలి

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్

గజ్వేల్ : గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టిఎస్ జి ఆర్ ఈ ఏ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్ మాట్లాడుతూ యువత సత్యం అహింస మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.గాంధీజీ సిద్ధాంతాలను భావితరాలకు చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.లాల్ బహదూర్ శాస్త్రి దేశ రక్షణకు, రైతు సంక్షేమానికి చేసిన కృషిని కొనియాడారు .అనంతరం ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ జిఆర్ ఈఏ అధ్యక్షులు నాగేశ్వర్ రావు ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి సభ్యులు దేవులపల్లి రాజారాం ఎనగందుల నర్సింలు స్వర్ణం చంద్రశే టి.నరసింహారెడ్డి యాదయ్య తాటి నరసింహాదాసు, సురేందర్ బలరాం,వై.రాజేశం, జై. లింగారెడ్డి,పాశం మహబూబ్ రెడ్డి స్వర్ణం రాములు నరసింహారెడ్డి పి,మేరీ, పుష్ప, కల్పన జ్యోతి,పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గాంధీజీ ఆశయాలు యువతకు ఆదర్శం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ, అక్టోబర్ 02 (మీడియా టుడే ప్రతినిధి)



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అహింసనే ఆయుధంగా మలుచుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ చేసిన సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడుస్తూ యువత దేశ శ్రేయస్సు కోసం తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.మహాత్మా గాంధీ వంటి మహనీయుల కీర్తిని, వారు చేసిన త్యాగాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భావితరాలకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, నాయకులు వెంకటేష్, పవన్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



ఆలేరు ఆర్సీ,అక్టోబరు02/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందడి అనంత రెడ్డి,జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర్య పోరాటానికి కాంగ్రెస్ పార్టీ గాంధీజీ రెండు కళ్ళు లాంటి వారని ప్రతి భారతీయుని హృదయంలో నాటుకు పోయింది.దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అర్పించిన మాహాత్ముడు గాంధీఅని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందడి అనంత రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు ముద్దసాని సిద్దయ్య గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ కోడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపిటిసి దీగోజు నరసింహ చారి,ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోంతరబోయిన భాస్కర్,ఉపాధ్యక్షులు కోరే మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగం లక్ష్మారెడ్డి, నోముల వెంకట్ రెడ్డి,రంగ శ్రీను, మురారిశేట్టి మల్లేశం గుప్తా,నోముల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ వివిధ శ్రేణుల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అహింసా మార్గంతో హక్కుల సాధనకు మార్గదర్శి మహాత్మా గాంధీ

జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే

అక్టోబర్02:



అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను సాధించే మార్గాన్ని ప్రపంచానికి చూపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కొడకండ్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిందే రామోజీ మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి విలువల కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేటి సోమరాములు, కుందూరు అమరేందర్ రెడ్డి, బాకీ ప్రేమ్ కుమార్, ఎండీ ఆసిఫ్, చెంచు రాజిరెడ్డి, దేశగాని సతీష్, జక్కుల ప్రభాకర్, కోటగిరి కుమార్, కె హరీష్,దారావత్ మహేష్, శ్రీనివాస్ యాదవ్, రణధీర్, రాజన్న, యాకూబ్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన



కోదాడ, అక్టోబర్ 02 (మీడియా టుడే)–:

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా బీటెక్ ఎలక్ట్రానిక్స్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హైదరాబాద్ లోని ఎల్ ఈ డి మ్యానుఫ్యాక్చరింగ్ చిప్ ఇండస్ట్రీ ని సందర్శించడం జరిగింది. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ఎల్ ఈ డి చిప్ ఇండస్ట్రీ సీనియర్ అసిస్టెంట్ నరేష్ విద్యార్థినులకు ఎల్ ఈ డి చిప్స్ ప్రాధాన్యత గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు.ఈ క్షేత్ర స్థాయి పర్యటన లో కళాశాల అధ్యాపకులు తమేష్ కుమార్, పుష్ప లత విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్య క్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ పర్యవేక్షించారు.

పాలవరంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ



అనంతగిరి మండలం లిపాలవరం గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.లి ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం లిసర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభలి నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో లిఉపసర్పంచ్, గ్రామశాఖ అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలులి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి -- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలవరం గ్రామ పంచాయతీ ముందుకు సాగుతోంది.మట్టపల్లి నరేష్ గౌడ్సర్పంచ్ – పాలవరం గ్రామ పంచాయతీ

గాంధీ జయంతి సందర్భంగా తిమ్మాపురంలో విబిజీ రామ్ జీ గ్రామ సభ

గాంధీ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించిన సర్పంచ్ కొన్న లక్ష్మికిష్టయ్య యాదవ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ కొన్న లక్ష్మికిష్టయ్య యాదవ్ అధ్యక్షతన విబిజీ రామ్ జీ గ్రామసభ నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందు గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు 2026-27 మరియు2027- 28 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొన్న లక్ష్మికిష్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు నెంబర్స్ బొంత సుజాత, కొన్న శైలజ, పంచాయతీ కార్యదర్శి ఆంబోజు శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ నోముల రవిందర్ రెడ్డి,వివికే ఎన్ సరిత,వివిజీ రామ్ జీ కూలీలు మరియు రైతులు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన వార్డు సభ్యులు

- కర్రె చంద్రశేఖర్, గోపి ఎల్లయ్య ,శిఖ శ్రీనివాస్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ వార్డు సభ్యులు గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహనికీ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని అందించిన మహనీయుడు, భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన జాతిపిత గాంధీజీ కాబట్టి ఆయన పుట్టినరోజు అక్టోబర్ 2న యావత్ భారత దేశంలో ఉన్న ప్రజలందరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డిపిఆర్ఓ తీరు మారకపోతే ఖబర్దార్




మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 2):

కలెక్టర్, కమిషనర్‌లను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణజర్నలిస్టుల హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదని మారుమూల, ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టులకు తీరని అన్యాయంటీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. విజయ్‌కుమార్, సురేష్‌కుమార్ నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) తీరు, వ్యవహారశైలి వల్ల మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతోందని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు పి. విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని జిల్లా, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని వారు మండిపడ్డారు.ఐజేయు జర్నలిస్టు సంఘం పిలుపు మేరకు శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తా నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ పార్క్ వరకు ర్యాలీ కొనసాగిన ర్యాలీ. తర్వాత బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో జిల్లాలోని జర్నలిస్టులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని మారుమూల, ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు రాకుండా డిపిఆర్ఓ కార్యాలయం నుంచి కొర్రీలు పెడుతున్నారని ఆరోపించారు. నిబంధనల మేరకు అర్హతలు ఉన్న జర్నలిస్టులకు సైతం అన్యాయం జరిగేలా వ్యవహరిస్తున్నారని అన్నారు.అధికారి వ్యవహారశైలి కారణంగా అర్హత కలిగిన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు.జర్నలిస్టుల హక్కులు, స్వేచ్ఛను కాలరాసే అధికారం ఎవరికీ లేదని నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా డిపిఆర్ఓ తన తీరు మార్చుకుని అర్హత కలిగిన జర్నలిస్టులకు నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మరింత తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, టౌన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి మల్లేష్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షుడు రాజుగౌడ్, కల్వకుర్తి అధ్యక్షుడు కస్తూరి శ్రీనివాసులు, అచ్చంపేట సాయిబాబా, శేఖర్ బాలరాజు శ్రీధర్ అన్ని నియోజకవర్గాల, జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యువత సత్యం, అహింస మార్గంలో నడవాలి

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్

గజ్వేల్ అక్టోబర్ 2 మీడియా టుడే



గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టిఎస్ జి ఆర్ ఈ ఏ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్ మాట్లాడుతూ యువత సత్యం అహింస మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. గాంధీజీ సిద్ధాంతాలను భావితరాలకు చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.లాల్ బహదూర్ శాస్త్రి దేశ రక్షణకు, రైతు సంక్షేమానికి చేసిన కృషిని కొనియాడారు .అనంతరం ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ జిఆర్ ఈఏ అధ్యక్షులు నాగేశ్వర్ రావు ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి సభ్యులు దేవులపల్లి రాజారాం ఎనగందుల నర్సింలు స్వర్గం చంద్రశే టి.నరసింహారెడ్డి యాదయ్య తాటి నరసింహదాసు, సురేందర్ బలరాం, వై.రాజేశం, జై. లింగారెడ్డి,పాశం మహబూబ్ రెడ్డి స్వర్గం రాములు నరసింహారెడ్డి పి,మేరీ, పుష్ప, కల్పన జ్యోతి,పెన్నానర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన వార్డు సభ్యులు

- కర్రె చంద్రశేఖర్, గోపి ఎల్లయ్య ,శిఖ శ్రీనివాస్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ వార్డు సభ్యులు గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికీ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని అందించిన మహనీయుడు, భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన జాతిపిత గాంధీజీ కాబట్టి ఆయన పుట్టినరోజు అక్టోబర్ 2న యావత్ భారత దేశంలో ఉన్న ప్రజలందరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 2):



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం గట్టుతుమ్మన్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 3 నుంచి 6 సంవత్సరాల అంగన్వాడీ చిన్నారులకు శుక్రవారం నిర్వహించిన "తొలిముద్ద"లి అల్పాహార పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు డ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులకు ఉప్మా, కిచిడీ వంటి పోషకాహార అల్పాహారాన్ని పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు..చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 2):



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గిర్దవర్ శివకుమార్ కొబ్బరికాయ కొట్టి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు శంకరయ్య, బాలయ్య, రికార్డు అసిస్టెంట్లు ఆంజనేయులు, సలీం తదితరులు పాల్గొన్నారు.

గాంధీ, శాస్త్రి సేవలు చిరస్మరణీయం

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 2):



అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటాలకు క్లబ్ అధ్యక్షుడు అంగిరేకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కానోజ్ మనోహర్ ప్రసాద్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ అహింస, సత్యాగ్రహ మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాన్ని, లాల్‌బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను నేటి తరానికి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్ను శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, కోశాధికారి మందుల దశరథం, కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు కేతేపల్లి వెంకటేష్, లింగం శ్రీనివాసులు, బాణాల శ్రీనివాసులు, బాణాల సతీష్, ఆకుల సతీష్, కానుగుల రవి, తీగల వెంకటేష్, సభ్యులు కానోజ్ అశోక్ ప్రసాద్, రామనాథం, గిరి, బేల్లీ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకులు శ్రీశైలం గౌడ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



కూకట్పల్లి, అక్టోబర్ 02,(మీడియా టుడే ప్రతినిధి)

మూసాపేట డివిజన్ సీనియర్ నాయకులు, సామాజిక సేవకులు రామారాం శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శ్రీశైలం గౌడ్ ఆహ్వానం మేరకు హాజరై, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, ఐలయ్య, రామ్మోహన్, సతీష్ గౌడ్, విజయ భవాని, డివిజన్ అధ్యక్షురాలు జానకి, ఈ. సాయి, తులసీరామ్, ప్రశాంత్ రెడ్డి, రవి గౌడ్, సతీష్, పండిత్ రాజేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని శ్రీశైలం గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామ సమగ్రాభివృద్ధే ప్రధాన అజెండా : సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం, అక్టోబర్ 02, మీడియా టుడే:



శ్రీనివాస్,దేవరంగుల వీరన్న,గుంజా తిరుమలేష్ ,పందిటి నవీన్ కుమార్, కాసాని వెంకటేష్,ఏఎన్ఎం లు రాధా,సుజాత, అంగన్వాడీ టీచర్లు కవితా,స్వర్ణ కుమారి, కొండలమ్మశకుంతల ,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఆశా కార్యకర్తలు సునీత, సైదమ్మ,శ్రీలక్ష్మి,వివోలు లావణ్య,ఉమా, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

గ్రామ సమగ్రాభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు అధికారులతో కలసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు పంచాయతీ పాలకవర్గం చేపడుతున్న పనులకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అందుకు గ్రామంలో దాతలు సహకారం అవసరమని తెలిపారు. గ్రామాభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలని కోరారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ప్రతి గ్రామ సభకు గ్రామ పరిధిలో ఉన్న వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.హాజరు కాని వారిపై పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఏపీఓ శ్రీనివాసరావు,పిఏసిఎస్ అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ, సీఈఓ కిరణ్ కుమార్,పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్, ఏఈఓ వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్,మామిడి రామకృష్ణ, నాగారపు సరస్వతి రాము,బాణాల సతీష్ కుమార్,కాసాని శైలజ సతీష్, కాసాని మాధవి గోపినాద్,షేక్ నాజియా రియాజ్,గ్రామ పెద్దలు పందిరి వెంకటరెడ్డి,గుండు శీనివాస్,చిల్లంచల్ల సత్యనారాయణ, కాసాని వెంకన్న,పల్లపు శ్రీనివాస్,బెల్లంకొండ సత్యనారాయణ,లావూరి బాలాజీ,వందనపుసూరిబాబు,జలీల్,గుండు విజయ రామారావు, దున్నా అర్జున్,గుండు వెంకన్న,కాసాని శివకృష్ణ శ్రీరాముల

ఉలవ గింజల్లో గాంధీ, శాస్త్రి మహనీయుల చిత్రాలు

ఆకట్టుకున్న రామకోటి రామరాజు అద్భుత చిత్రకళ

అక్షర తపస్వి కుంచెలో మహనీయుల రూపాలు

గజ్వేల్ అక్టోబర్ 2మీడియా టూ డే



అక్షర కోటిని దాటిన రామభక్తి, కళా తపస్సుతో పరిమళించిన సృజన ఉలవ గింజల్లో జాతిపిత రూపాన్ని ఆవిష్కరించిన అద్భుత కళాకారుడు రామకోటి రామరాజు.మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు వినూత్న రీతిలో నివాళులర్పించారు. సాధారణంగా కుంచెతో చిత్రిస్తే అందరూ చేస్తారు, కానీ నల్లని ఉలవలను ఏరి కూర్చి వాటితోనే ప్రాణం పోసి మహాత్ముడి చిరునవ్వును శాస్త్రి గారి నిరాడంబరతను కళ్ళకు కట్టినట్టు చూపారు. ఒక్కొక్క ఉలవ గింజను జోడిస్తూ గంటల తరబడి చేసిన ఈ కళా సాధన చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ దేశానికి మహాత్మా గాంధీ ఆదర్శమూర్తి కాగా నిజాయితీ నిరాడంబరతకు ప్రతీకగా లాల్ బహదూర్ శాస్త్రి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. మహనీయుల జీవితం ఆదర్శాలే మనందరికీ మార్గదర్శకమని తెలిపారు.

అంగన్వాడీ విద్యార్థులకు తలిముద్ద (అల్పాహారం) పంపిణీ

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 2):




అంగన్వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా "తలిముద్ద (అల్పాహారం)" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పంపిణీ చేశారు.చిన్నారులకు ప్రతిరోజూ ఉదయం ఉప్మా,, కిచిడీ, వంటి పౌష్టికాహారాన్ని అందించనున్నారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడం, ఆరోగ్య కరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న ఈ పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు నాణ్యతతో అందించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

తీవ్రవాదం కన్నా అతి భయంకరమైనది మతోన్మాదం

గాంధీ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ ఎం డి ఫయాజ్.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 2):

ప్రపంచానికి శాంతి సంకేతాన్ని అహింస అని పరిచయం చేసిన మహా మనిషి బాపూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మతోన్మాదాన్ని కులోన్మాదాన్ని ప్రాంతీయ ఉన్మాదాన్ని అరికట్టేందుకు ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి.తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించిన అనంతరం అక్టోబర్ రెండు గాంధీ జయంతి నాడు మతోన్మాద వ్యతిరేక దినాన్ని పాటించాలన్న సిపిఐ జాతీయ నిర్ణయాన్ని వాళ్లు ఇక్కడ అమలు చేశారు మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలలో ఎప్పుడు లేనంత మతోన్మాదం విద్వేషాలు దేశంలో చూడడంజరుగుతుందన్నారు తీవ్రవాదం కన్నా అతి ప్రమాదకరమైన మతోన్మాదాన్ని దేశ సరిహద్దులు అవుతారని తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ పార్టీ ప్రజా సంఘాలు గాంధీని హత్య చేసిన దాడిసేను కొలుస్తూ మరో పక్క గాంధీ విలువల గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వర్ణించినట్టు ఉందన్నారు అందుకే దేశ ప్రజలు మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ రెండు నాలుకల ధోరణిని ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా కార్యదర్శి మధు గౌడ్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, శేఖర్, సంఘం కృష్ణ,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి సభ్యులు పంకేశ్వరం శ్రీనివాసులు, సిపిఐ నాయకులు బాల్ పీర,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొత్త సంతోష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం: బండి రమేష్


కూకట్‌పల్లి, అక్టోబర్ 02
(మీడియా టుడే ప్రతినిధి)



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ జాతీయ రహదారి పక్కన ఉన్న గాంధీజీ విగ్రహానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు (+ఎ=) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సత్యాగ్రహాన్ని ఆయుధంగా చేసుకుని అహింసా మార్గంలో పోరాడిన మహాత్మా గాంధీ దేశ ప్రజలకు స్వాతంత్ర్యాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

తొలి ముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 2):



తెలంగాణలో కొత్త పథకం అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అచ్చంపేట పరిధిలో అంగన్వాడీ చిన్నారుల కోసం తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకం ప్రారంభించింది. తొలిముద్ద పేరుతో అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని తీసుకువచ్చింది ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ పథకాన్ని సరిగా అమలు చేయాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మరియు సూపర్ వైజార్స్ గ్రామ అధికారులు మరియు పాల్గొన్నారు.

బతుకమ్మ కుంటలో పొంచి ఉన్న మృత్యువు

- నిర్లక్ష్యంలో విద్యుత్ శాఖఅధికారులు

నీటిని తాకుతున్న 11 కేవీ తీగలు - పట్టించుకోని ఏఈ సుధీర్

ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు మండిపడుతున్న శివార్ వెంకటాపూర్ వాసులు

బతుకమ్మకు వెళ్తే ప్రాణాలకే ముప్పు - భయంలో మహిళలు

చెప్పినా పట్టించుకోని ఏఈ సుధీర్ నిమ్మకు నీరెత్తిన వైనం

గజ్వేల్ అక్టోబర్ 2 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ లోని బతుకమ్మ కుంట చెరువులో 11 కేవీ విద్యుత్ లైన్ ప్రమాదకరంగా వేలాడుతోంది.చెరువులో నీరు ఉన్న సమయంలో విద్యుత్ తీగలు నీటికి తాకేలా ఉండటంతో ఏ క్షణమైనా పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఉప సర్పంచ్ పుట్టమానస ప్రకాష్ పాలకవర్గం సభ్యులు మహిపాల్ నాయకులు పందేమైనా స్వామి బాబు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏఈ సుధీర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.బతుకమ్మ పండుగ సమీపిస్తున్న వేళ మహిళలు, చిన్నారులు చెరువులోకి వెళ్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, వెంటనే స్పందించి లైన్ ను మరమ్మతు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ టీ20 కప్

కోదాడ, అక్టోబర్ 02 (మీడియా టుడే)-:



గాంధీ జయంతిని పురస్కరించుకుని కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ టీ20 కప్ ఫైనల్లో అహింస జట్టు 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. అహింస జట్టు 144 పరుగులు చేయగా, సత్యం జట్టు 120 పరుగులకు ఆలౌటైంది. అర్హాన్ 43, భాను ప్రకాశ్ 39, వరుణ్ సందేశ్‌రెడ్డి 25 పరుగులతో రాణించారు. బౌలింగ్‌లో యోగేశ్వర్ 4, ఈషాన్ 3 వికెట్లు తీశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ నందకిషోర్, వేమూరి సతీష్, షేక్ ఖాజామియా, ధరావత్ వీరబాబు, కోచ్ షేక్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు. యువతలో క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, ఐక్యత పెంపొందించడమే లక్ష్యమని కోచ్ సిద్ధిక్ తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల నిరసనకు బండి రమేష్ మద్దతుగా బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 02, (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్--1లో తమకు కేటాయించాల్సిన స్థలాలు, ఇళ్ల కోసం ఉద్యమకారులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ గారు హాజరై వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ గారు ఉద్యమకారులతో మాట్లాడి వారి సమస్యలను, డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత ప్రభుత్వ అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని బండి రమేష్ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజానికి గాంధీజి ఆదర్శం

నడిగూడెం, అక్టోబర్ 02. మీడియా టుడే:



మండలంలోని నారాయణపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ అట్లూరి పుష్పావతి గ్రామ శాఖ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. గాంధీ జయంతి అక్టోబర్ 2 సందర్భంగా ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ పుష్పావతి, గ్రామ శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ నేటి సమాజానికి ఆదర్శప్రాయులని అతను అనుసరించిన అహింస, సత్యం, సత్యాగ్రహం వంటి మార్గాలు ఈ సమాజానికి మార్గ నిర్దేశం కల్పిస్తాయని తెలిపారు. ఆయన ఆదర్శాలను పాటిస్తూ నేటి యువత సమ సమాజ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిజి రాంజీ ఉపాధి హామీ పథకంలో ఉన్న 360 రకాల పనులను ప్రజలకు సూచించారు. నీటిపారుదల సంరక్షణ కు సంబంధించిన చెరువుల సంరక్షణ, సాగునీటి కాలువల నిర్మాణం, చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతలు, క్యాటిల్ షీట్ షెడ్లు,మరుగు దొడ్ల నిర్మాణం వంటి అనేక రకాలైన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రత్యూష, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ నాగేందర్, బిజెపి గ్రామ శాఖ మూల బిక్షారెడ్డి, సంఘ బంధం అధ్యక్షురాలు, సంఘ బంధం సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఆల్విన్ కాలనీ, అక్టోబర్ 02 (మీడియా టుడే ప్రతినిధి)



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఆల్విన్ కాలనీ ఫేజ్--2లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. సత్యాగ్రహాన్ని ఆయుధంగా, అహింసను మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన మహాత్మా గాంధీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సత్యం, అహింస గాంధీజీ నమ్మిన సిద్ధాంత మూలాలని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ఆయన పోరాట మార్గాలని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ సమానమేనని చాటిచెప్పిన గాంధీజీ సేవలను కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఎల్లవేళలా అనుసరణీయమని తెలిపారు. దేశ పురోగతికి ఆయన అందించిన సేవలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, నేటి యువత గాంధీజీ బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాఖ గ్రంధాలయ అవరణలో గాంధీ జయంతి వేడుకలో అధ్యక్షులు : ఆదిమూలం సోమేశ్ మేరు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 02



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుక సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శాఖ గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మేరు కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం ఉపసర్పంచ్ మలుగ మాధవి వెంకటేశం వార్డు మెంబర్ కౌడే కృష్ణ గ్రంథాలయ ఇంచార్జ్ పిట్టల ఆంజనేయులు పాఠకులు తదితరులు పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 2:



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో ఇతర బీజేపీ నాయకులతో కలిసి ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేసి తదనంతరం హాస్పిటల్ లోని రోగులు మరియు సిబ్బంది తో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొచ్చినట్లయితే ప్రభుత్వంతో కొట్లాడి అయిన పరిష్కారానికి కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని, అప్పుడే వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని కాపాడగలమని తెలిపారు. స్వచ్ఛతను కేవలం ఒక్కరోజుకే పరిమితం చేయకుండా ప్రతిరోజూ బాధ్యతగా పాటించాలని, పరిసరాల ప్రాంతాల పరిశుభ్రతను మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాల ద్వారానే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్,డివిజన్ అధ్యక్షులు కరణ్ గౌడ్, సీనియర్ నాయకులు ఓబుల్ రెడ్డి, ఎల్లారెడ్డి, రమేష్ యాదవ్, పట్టాభిరామ్,కిషన్, భాస్కర్ రెడ్డి, ఆమని, సరోజ రెడ్డి, లక్ష్మి, క్రాంతి సాగర్, దయాకర్, కృష్ణ, సుబ్బయ్య, ఎమ్.ఎస్ రెడ్డి మరియు స్థానిక నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలి

వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్‌పల్లి, అక్టోబర్ 02 (మీడియా టుడే ప్రతినిధి)

తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్నేహ వేదిక అధ్యక్షులు, కేపీహెచ్‌బీ కాలనీ తొలి వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, తొలి దశ--మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కక్కెర్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1లోని గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. "తెలంగాణ ఉద్యమకారుల కోసం మనమంతా ఒక్కటై నిలుద్దాం" అనే నినాదంతో నిర్వహించిన ఈ దీక్షకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, వసంత్‌నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గురు ప్రసాద్ హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ నుంచి మలిదశ వరకు అనేక మంది ఉద్యమకారులు తమ జీవితాలను, కుటుంబాలను పక్కన పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను కేవలం కార్యక్రమాల సందర్భంగా స్మరించుకోవడం కాకుండా, వారు జీవించి ఉన్నప్పుడే వారి సేవలను గుర్తించి తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని అన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలు, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ మద్దతు కొనసాగిస్తామని తెలిపారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి, వారితో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు కోరారు.

గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి

సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి--డా. వెంకట రమణ

నడిగూడెం, అక్టోబర్ 2: మీడియా టుడే :

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎక్లాస్ ఖాన్‌పేట తండా గ్రామపంచాయతీలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి--డా. వెంకట రమణ అధ్యక్షతన ఎడీ+=ూవీ+ పథకంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గుర్తింపుపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలంటే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లవుతుందని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలు, రైతుల ప్రయోజనాలు, నీటి సంరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎడీ+=ూవీ+ పథకంలో ఉన్న 374 రకాల పనుల్లో ఎక్లాస్ ఖాన్‌పేట తండా గ్రామానికి, కుటుంబాలకు, రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే పనులను గుర్తించినట్లు సర్పంచ్ తెలిపారు. ఇందులో పంట కాలువలు, పంట కుంటలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులు, ఇంకుడు గుంతలు తదితర నీటి సంరక్షణ, వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన పనులను గ్రామ అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేసి, వాటిపై గ్రామసభలో చర్చించి తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ఈ పనుల ద్వారా సాగునీటి లభ్యత మెరుగుపడటంతో పాటు వర్షపు నీటిని సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, రైతులకు మరియు గ్రామీణ కుటుంబాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కల్పించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అవసరాలను గుర్తించి, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు



తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఉప సర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు ధరావత్ అమ్మ, లావుడియా కౌసల్య గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తీవ్రవాదం కన్నా అతి భయంకరమైనది మతోన్మాదం

గాంధీ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ ఎం డి ఫయాజ్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 2):

ప్రపంచానికి శాంతి సంకేతాన్ని అహింస అని పరిచయం చేసిన మహా మనిషి బాపూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మతోన్మాదాన్ని కులోన్మాదాన్ని ప్రాంతీయ ఉన్మాదాన్ని అరికట్టేందుకు ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ అనంద్ జి.తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించిన అనంతరం అక్టోబర్ రెండు గాంధీ జయంతి నాడు మతోన్మాద వ్యతిరేక దినాన్ని పాటించాలన్న సిపిఐ జాతీయ నిర్ణయాన్ని వాళ్లు ఇక్కడ అమలు చేశారు మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన



పది సంవత్సరాలలో ఎప్పుడు లేనంత మతోన్మాదం విద్వేషాలు దేశంలో చూడడంజరుగుతుందన్నారు తీవ్రవాదం కన్నా అతి ప్రమాదకరమైన మతోన్మాదాన్ని దేశ సరిహద్దులు అవుతారని తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ పార్టీ ప్రజా సంఘాలు గాంధీని హత్య చేసిన దాడిసేను కొలుస్తూ మరో పక్క గాంధీ విలువల గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వర్ణించినట్టు ఉందన్నారు అందుకే దేశ ప్రజలు మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ రెండు నాలుకల ధోరణిని ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా కార్యదర్శి మధు గౌడ్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, శేఖర్, సంఘం కృష్ణ,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు, సిపిఐ నాయకులు బాల్ పీర,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొత్త సంతోష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నేటితరం ఆదర్శ కమ్యూనిస్టు పార్టీ నాయకులు

కే.శే. కొమ్మిడి లక్ష్మారెడ్డి -కే.శే. కొమ్మిడి లక్ష్మారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి : జాన్ వెస్లీ

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 02

నేటి తరం ఆదర్శ కమ్యూనిస్టుగా కోమ్మిడి లక్ష్మారెడ్డి నిలిచారని వారి ఆశయం వారి ఆదర్శం గొప్పదని చిన్నతనంలో పట్టిన ఎర్రజెండాను చివరి శ్వాస వరకు విడవకుండా బ్రతికిన గొప్ప నాయకుడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు లు అన్నారు. శుక్రవారం రోజు మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో పులిగిల్ల మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి పూలమాలవేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో సిపిఎం పార్టీలో చేరి యువజన సంఘం నాయకుడిగా సిపిఎం నాయకునిగా పులిగిల్ల గ్రామానికి 20 సంవత్సరాల పాటు సర్పంచ్ గా నీతి నిజాయితీ నిస్వార్థంతో నిరంతరం పనిచేశారన్నారు. ఒకవైపు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ మరొకవైపు పార్టీ నాయకునిగా మండల వ్యాప్త ఉద్యమ నిర్మాణం కోసం కృషి చేశాడన్నారు 20 సంవత్సరాల పాటు సర్పంచ్ గా పనిచేసిన ఎలాంటి హంగు ఆర్భాటాలకు తావు లేకుండా పనిచేస్తూ సమాజంలో దోపిడీ పీడనలు పోవాలని సమ సమాజం రావాలని కులము,మతము ప్రజల మధ్య వైశ్యామ్యాలు తప్ప అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడవని భావించాడని పేద,ధనిక తేడా లేకుండా కూలీలు,రైతులు, కార్మికుల పక్షాన పోరాటాలు మార్గమని నమ్మి జీవితాంతం కృషి చేశాడని అన్నారు. తన పేదరికం ప్రజల కోసం పోరాడే ఎర్ర జెండాకు ప్రజలకు అడ్డుకాకుండా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని ఉక్కు సంకల్పంతో ఎదిరించి పులిగిల్ల గ్రామంలో ఎర్రజెండాను నిలబెట్టాడని తాను ఏనాడు పదవుల కోసం పాకులాట లేదని యువతను ప్రోత్సహించడంలో వారిని పై కమిటీల్లోకి తీసుకపోవడం కోసం నిరంతరం శ్రమించాడని ఆయన జీవితాంతం పాటించిన ఆదర్శాలు, ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు నేటి యువత ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. జహంగీర్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి లు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో రామన్నపేట డివిజన్ కమిటీ సభ్యుడిగా, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యుడిగా,రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సభ్యులుగా పనిచేశారన్నారు. ఒకవైపు ప్రజా సమస్యలపై పనిచేస్తున్న సమయంలో సిపిఎం ఉద్యమాన్ని బలహీనపరిచేందుకు నక్సలైట్ల చేత నిర్బంధాన్ని ఎదుర్కొన్నాడని అనేక బెదిరింపులకు భయపడకుండా మొక్కవోని ధైర్యంతో గ్రామంలో మండలంలో మరిన్ని ప్రజా పోరాటాలను నిర్వహించి పులిగిల్ల గ్రామాన్ని సిపిఎం పార్టీకి కోటగా తయారు చేశారని అన్నారు. గ్రామంలో మండలంలో ఏ ప్రజా సమస్య ఎదురైన వాటిని క్షుణంగా పరిశీలించి వాటిపై ప్రజా పోరాటాలు నిర్వహించడంలో ప్రజల్ని సమీకరించడంలో ఆయన పాత్ర కీలకమైనదని నేటికీ 80 సంవత్సరాల వయసులో కూడా పార్టీ కార్యక్రమాల్లో నిన్నటి వరకు పాల్గొని ఈరోజు ఆయన అకాల మరణం చెందడం సిపిఎం పార్టీకి మండల ఉద్యమానికి తీరని నష్టమని ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ



సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, దాసరి పాండు, పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ, గంగాదేవి సైదులు, బోలగాని జయరాములు, మధ్యపురం రాజు, రాగీరి కిష్టయ్య, గడ్డం వెంకటేష్, కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మేక అశోక్ రెడ్డి, కల్లెం సుదర్శన్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కందాడి సత్తిరెడ్డి, సిపిఎం శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ, సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు కామ్రేడ్స్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి లేఖలు

పోస్ట్ కార్డు ఉద్యమానికి అనూహ్య స్పందన - భారీ సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులు



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్:

అక్టోబర్ 2: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ "టి యు డబ్ల్యూ జే హెచ్ 143 "రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన పోస్ట్ కార్డు ఉద్యమానికి రంగారెడ్డి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా క్యాస్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలనే డిమాండ్ తో యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారభించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ పోస్ట్ ఆఫీస్ వద్ద జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో యూని యన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ల విఠల్ రెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డిలు పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. హెల్త్ కార్డుల విషయంలోనే కాకుండా ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ ల మంజూరిలో కూడ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల క్యాస్ లెస్ హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పోస్ట్ కార్డులు రాశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్ ముదిరాజ్, రాజు సాగర్, జే. కృష్ణ, మహేష్ కుమార్, శివ ముదిరాజ్, పరమేష్, శ్రీకాంత్, కృష్ణ, పులి అశోక్, దేవేందర్, మల్లేష్ కుమార్, కుర్మయ్య, కృష్ణ, శ్రీనివాస్, సీతారాం, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, గోపి ఎల్లయ్య ,శిఖ శ్రీనివాస్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ వార్డు సభ్యులు గాంధీ జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రపంచానికి సత్యం అహింసా సమానత్వం సిద్ధాంతాన్ని అందించిన మహనీయుడు, భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన జాతిపిత గాంధీజీ కాబట్టి ఆయన పుట్టినరోజు అక్టోబర్ 2 రోజున యావత్ భారత దేశంలో ఉన్న ప్రజలందరూ ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా మల్లాపురం గ్రామ పంచాయతీలో గ్రామ అభివృద్ధి కోసం పోరాటం చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపురం గ్రామ ప్రజలు గౌడ శ్రీశైలం, కారింగుల కిష్టయ్య, కంకల సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

దోరకుంట ప్రత్యేక గ్రామసభలో అభివృద్ధి పనులపై చర్చ

కోదాడ ,అక్టోబర్ 2 (మీడియా టుడే):



కోదాడ మండల పరిధిలో దోరకుంట గ్రామంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ పాలకి సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా గ్రామంలో 125 రోజుల ఉపాధి హామీ పనిదినాలు కల్పించే అవకాశం ఉందని తెలిపారు.ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామంలో బస్టాండ్, కళ్యాణ మండపం, పాఠశాలల ప్రహరీ గోడలు, గోదాములు తదితర మౌలిక వసతుల నిర్మాణం చేపట్టి దోరకుంట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాంబాబు, ఏపీఓ టనియా, అగ్రికల్చర్ ఏఈ రజని, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పత్తిపాక రమాదేవి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కామ్రేడ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి మృతి

వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

సిపిఎం జిల్లా కార్యదర్శి : యానాల దామోదర్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 02



యాదాద్రి జిల్లా వలిగొండ వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కామ్రేడ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి మరణించడం సిపిఎం పార్టీకి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు స్వగ్రామంలో కీ.శే. కొమ్మిడి లక్ష్మారెడ్డి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, ఎల్లంకి మహేష్, సలబాద్రి రవీందర్, సుద్దాల సాయికుమార్, మండల కౌన్సిల్ సభ్యులు సొప్పరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాగర్ కర్నూలు జిల్లా దళిత మోర్చా

ప్రధాన కార్యదర్శిగా శంకర్ నియామకం.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి

(అక్టోబర్ 2):



భారతీయ జనతా పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగానా ఎన్నికకు సహకరించి, నాకు అండగా నిలిచిన అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డా గువ్వల బాలరాజు, బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు భూషయ్య , బీజేపీ జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అఖిల్ రెడ్డి, బీజేపీ పదర మండల అధ్యక్షులు నీలం రవి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ శంకర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ఎంతో సంతోషంగా ఉంది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, దళిత మోర్చా బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తూ, నాకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని.శంకర్ మాదిగ అన్నారు.

గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొని డీసీఎం డ్రైవర్ మృతి

మిర్యాలగూడ అక్టోబర్ 2

మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



నార్కట్‌పల్లి--అద్దంకి రహదారిపై కిష్టాపురం గ్రామం దాటిన అనంతరం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా న్యూజెండ్ల గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి క్రిష్ణారెడ్డి (52) డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.దర్శి నుంచి హైదరాబాద్‌కు కరివేపాకు లోడుతో డీసీఎం (+ 07 బె 1008)లో వెళ్తుండగా రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ముందుగా వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. ప్రమాదంలో డీసీఎం రోడ్డు ఎడమ వైపునకు ఒరిగిపడగా, క్రిష్ణారెడ్డి వాహనంలో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం, డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.రహదారులపై వాహనాలను అప్రమత్తంగా, జాగ్రత్తగా నడపాలని పోలీసులు సూచించారు.

సాయి గ్రామర్ పాఠశాలలో బాపూజీ, లాల్

బహుదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు

చిలుకూరు,అక్టోబర్ 2 మీడియా టుడే



చిలుకూరు మండల కేంద్రంలోని సాయి గ్రామర్ పాఠశాలలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత గాంధీజీ శాస్త్రీజీ లా చిత్రపటాలకు ప్రధానోఏ ాధ్యాయులు గవిని ఆంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీ అవలంబించిన అహింసా సత్యము అనే మార్గములను విద్యార్థులకు బోధించారు. రవి అస్తమించని బ్రిటిష్ పాలకులను ఒక మానవ మాత్రుడు అహింస మార్గము ద్వారా వారిని భారతదేశ నుండి తరిమి వేశారు అంటే రాబోయే తరాలు నమ్మరు. కావున ఈ సత్యాన్ని నేటి బాలలకు గాంధీజీ అహింస మార్గాన్ని బోధించాలన్నారు. అనంతరం శాస్త్రి ఒక గొప్ప నీతివంతమైన ఆదర్శప్రాయమైన రాజకీయ నాయకుడని భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఆయన యుద్ధనీతి ప్రపంచ దేశాలకు ఆదర్శమని యుద్ధంలో పాకిస్తాన్ ను ఓడించడంలో ఆయన చూపిన తెలివిని ప్రపంచ దేశాలు కొనియాడాయి. భారత్ అభివృద్ధి చెందాలంటే జై జవాన్, జై కిసాన్ నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించిన ఆయన సేవలు చిరస్మరణీయమని ఆ నాయకులను వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని బావి భారత పౌరులు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దీప్తి, లావణ్య, ఉమా, అనూష, అరుణ, ఇందిరా పాల్గొన్నారు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్డీవో, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు



మిర్యాలగూడ, అక్టోబర్ 2 (మీడియా టుడే):

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నల్లగొండ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు కలిమెల నాగయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి అస్లాం, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జూపల్లి బాలాజీరావు డిమాండ్ చేశారు.దేశవ్యాప్త ధర్నాలో భాగంగా శుక్రవారం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, నూతన వేజ్‌బోర్డును ఏర్పాటు చేసి జర్నలిస్టుల వేతనాలు పెంచాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయడంతో పాటు హెల్త్ కార్డులు అందించి జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్యసేవలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, రైల్వే పాసులు అందించి ప్రయాణ రాయితీ కల్పించాలని కోరారు. అనంతరం ఆర్డీవోకు, సాగర్ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌లను కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు హమీద్, రమేష్, నాజీమ్, అశోక్, రంగా శ్రీనివాస్‌తో పాటు వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సుమన్, కరుణాకర్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, కామిశెట్టి రామకృష్ణ, హరీష్, రాజారాం, సునీల్, పేర్ల వెంకటయ్య, చిట్యాల శ్రీనివాసరావు, రాంబాబు, పొదిల హరి, నగేష్, కోన శ్రీనివాస్, పర్సనబోయిన శ్రీనివాస్, సురేష్, కట్ట బాబు, వసీం, మొగిలి రామకృష్ణ, మంద లక్ష్మణ్, సుదర్శన్, వంగూరి రవి, మహేష్, రాజు, పాపులర్ వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

వర్కట్ పల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు బందారపు సంతోష్, పిఎసిఎస్ డైరెక్టర్ : బంగారి మైపాల్

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 02

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో శుక్రవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిరుపేద కుటుంబాలకు వరంగా అందించే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వలిగొండ పిఎసిఎస్ డైరెక్టర్ బంగారి మైపాల్ గ్రామ శాఖ అధ్యక్షులు బందారపు సంతోష్ ల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు మీసాల మౌనిక తండ్రి బిక్షపతి 46,000/-,వీసాం శ్రీను తండ్రి స్వామి 23,000/-, గుండు రాజు 21,000/-, నాగేళ్ళి బానుప్రకాష్ తండ్రి సైదులు 24,500/- రూపాయలనుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చేతులమీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బందారపు సంతోష్ గౌడ్, గ్రామశాఖ వైస్ ప్రెసిడెంట్ మీసాల శంకరయ్య, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు బందారపు రవీందర్ గౌడ్, కార్యదర్శి మాడుగుల రమేష్, గుర్రం అంజయ్య, గంధమల్ల శ్రీశైలం రాం ప్రసాద్, శివాజీ, శ్రీకాంత్, ఉపేందర్, శ్రీకాంత్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



మత సామరస్యంను కాపాడాలి

గాంధీజీ పోరాట స్ఫూర్తి తో ప్రజా స్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడుకోవాలి

సిపిఐ సినీయర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



చిగురుమామిడి మండల రిపోర్టర్

మీడియా టుడే, అక్టోబర్ 02 :

మత సామరస్యంను కాపాడాలి,గాంధీజీ పోరాట స్ఫూర్తి తో ప్రజా స్వామ్యాన్ని,ఓటు హక్కును కాపాడుకోవాలి అని సిపిఐ సినియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ లర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూరాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల ఓటు హక్కు రక్షించుకోవాలని దీని కోసం గాంధీజీ ఇచ్చిన అహింస వాదంతో ముందుకు సాగాలని, గాంధీజీ ఇచ్చిన పిలుపుమేరకు తన సిద్ధాంతాలను అమలు చేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రజలే ఓటు హక్కు కాపాడుకోవాలని దీని కోసం దేశ ప్రజలందరూ పోరాడలన్నారు ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓట్లను తొలగించడం సరైన పద్ధతి కాదని,ఓటు హక్కును చట్టబద్ధత అని,అందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు, భిన్నత్వంలో ఏకత్వం ఉన్నటువంటి దేశం మనదని నీ మతాలకు ప్రాంతాలకు కులాలకు అతీతంగా ప్రజాస్వామ్య బద్ధంగా జీవించే హక్కు ప్రజలకు ఉందన్నారు, మతాలను ఒకరిపై ఒకరు మీద రుద్దే హక్కు ఎవరికీ లేదని దేశంలో బిజెపి నరేంద్ర మోడీ మతోన్మాద శక్తులతో కలిసి మతసామరస్యా దెబ్బతీసే పనిగా పెట్టుకొవడం మానుకోవాలని భారత రాజ్యాంగానికి కట్టుబడే అందరూ పని చేయాలని చాడ వెంకటరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందే స్వామి, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, నియోజక వర్గ సిపిఐ నాయకులు నాగేల్లి లక్ష్మారెడ్డి,అందే చిన్న స్వామి,తేరాల సత్య నారాయణ, హుస్నాబాద్ మండల సిపిఐ నాయకులు పిట్టల మెగిలయ్య, పుదరిరఘుపతి,ఇజ్జగిరికిష్టయ్య,పోదిల కనకస్వామి,అయిలేని మల్లారెడ్డి,కాల్వల ఎల్లయ్య,బింగి సమ్మయ్య, పిట్టల బాలయ్య, బొయిని ఎల్లయ్య,దొంతరవేని రజిత,సిపిఐ నాయకురాల్లు రాయిళ్ళ శోభ,దొంతరవేని రాజవ్వ తదితరులు పాల్గొన్నాని మహాత్మ గాంధీ విగ్రహానికి పుల మాలలు వేసి ఘనంగా నివాళ లర్పించారు అర్పించారు.

రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న వారికి పునరావాసం కల్పించి,నష్ట పరిహారం ఇవ్వాలి

బాధితులకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తా

సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.


చిగురుమామిడి మండల రిపోర్టర్

మీడియా టుడే , అక్టోబర్ 02

కొత్తపెల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణలో భాగంగా ఇండ్లు,భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం పునరావాసం కల్పించి, నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. చిగురుమామిడిలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న బాధితులు రెండు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం చాడ వెంకటరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా బాధితులు చాడ వెంకటరెడ్డితో తమ గోడు వెళ్లబోసుకున్నారు.అనంతరం ఆయనకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నాలుగు లైన్ల రోడ్డు కు వ్యతిరేకం కాదని కానీ వెడల్పు కోసం ప్రజల నివాసాలు కూల్చి వారికి ఎలాంటి న్యాయం చేయకపోవడం,నష్టపరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గమని, 70ఏండ్ల నుండి ఇండ్లు ఉన్నవారు,ఇటీవల నూతనంగా లక్షలాది రూపాయలు వెచ్చించి ఇండ్లు నిర్మించుకున్న వారు ఇండ్లను కూల్చడం వల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని, వారి కుటుంబాలు వీధినపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్మించుకొని ఉన్న ఇంటిని కోల్పోతే వారి బాధ వర్ణాతీతమని,కంటి తుడుపు చర్యగా ఏదో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాటల వరకు చెప్పడం వల్ల వారి నష్టాన్ని భర్తీ చేయలేమని అన్నారు.బై పాస్ ద్వారా రోడ్డు మార్గం వేయడానికి అవకాశం ఉన్నా ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడం లేదన్నారు. సాగు నీటి ప్రాజెక్ట్ ప్రాజెక్టుల నిర్మాణంలో,కాలువల నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించినట్లుగా ఈ ఇండ్లు కోల్పోతున్న బాధితులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని, గతంలో కొన్ని చోట్ల ప్రాజెక్టులలో భూములు కోల్పోతే భూములు, ఇండ్లు కోల్పోతే ఇండ్లు ఇచ్చినట్లుగా ఇక్కడ కూడా ఎంత ఇంటి జాగా పోతే అంత ఇంటి జాగా,కోల్పోయిన ఇంటి నిర్మాణ వ్యయం లెక్కేసి బాధితులకు నష్టపరిహారం అందించాలని అందు కోసం ఈ మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గా,సిపిఐ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి వివరిస్తామని బాధితులకు న్యాయం జరిగేవిధంగా చూస్తానని వెంకటరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా ల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,తేరాల సత్యనారాయణ, సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపురెడ్డి, సిపిఐ నాయకులు కయ్యం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉచిత మెగా వైద్య శిబిరం, మహా రక్తదాన శిబిరంలో ఖేడ్ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు



నారాయణఖేడ్. మున్సిపల్ పట్టణంలోని బాలాజీ అనురాధ హాస్పిటల్‌లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి గారి జయంతి సందర్భంగా బాలాజీ అనురాధ హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం, మహా రక్తదాన శిబిరంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి గార్లు దేశానికి అందించిన సేవలు, చూపిన ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే తన తండ్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి జయంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషకరమన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, వైద్య సలహాలు అందించడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బాలాజీ అనురాధ హాస్పిటల్ యాజమాన్యానికి, లయన్స్ క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఇలాంటి సామాజిక మాధ్యమాల్లో సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలాజీ అనురాధ హాస్పిటల్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి గారు వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

మిర్యాలగూడ అక్టోబర్ 2

మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిపాడు గ్రామ శివారులో విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ధనావత్ కీర్య (52) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు.గురువారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో సర్వే నం.46లోని తన వ్యవసాయ భూమిలో వరి పంటకు నీరు పెట్టేందుకు బోర్ మోటార్ ఆన్ చేసేందుకు వెళ్లాడు. స్టార్టర్ బాక్స్ వద్ద ఫీజులు సరిచేస్తుండగా విద్యుత్ స్తంభం నుంచి స్టార్టర్‌కు వచ్చే సర్వీస్ వైరు తెగి కీర్యపై పడటంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదంపై కుటుంబ సభ్యులు ఎలాంటి అనుమానం లేదని, విద్యుత్ షాక్‌తోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మిర్యాలగూడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.విద్యుత్ తీగలు, పరికరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితుల్లో స్వయంగా విద్యుత్ పనులు చేయకుండా సంబంధిత సిబ్బంది సహాయం తీసుకోవాలని అధికారులు సూచించారు.

గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన గొంగిడి దంపతులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శాంతి నాగర్ వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత,మాజీ డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం)మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మగాంధీ జయంతి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున మండల కేంద్రంలో మహాత్మగాంధీ 157వ జయంతిని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలిశెట్టి నర్సయ్య, మాజీ జడ్పీటీసీ కొడుత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్లెర్ల వెంకన్న, మురారిశెట్టి మల్లేశం, శ్రీధర్, శ్రీశైలం, సురేశ్, సందీప్, నరేందర్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ఐడీఓసీలో నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే అక్టోబర్ 02



మహాత్మాగాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ముందుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ సేవలను కొనియాడారు. ఆ మహనీయుడి బాటలో ముందుకు సాగాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మైనింగ్ ఏడీ క్రాంతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , అక్టోబర్ 02 :




శాంతి, అహింస మార్గాలను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని మంచిర్యాల చౌరస్తా సమీపంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం.. ఆయన చూపిన బాటలో అందరం నడుద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, నగర పాలిక కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు

ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 2 :



ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్ లో గల మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస పద్ధతుల ద్వారా దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహోన్నత నాయకుడు మాత్మ గాంధీ అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. నేటి తరాలకు మహాత్మా గాంధీ చరితను తెలియజేసే విధంగా ప్రతి గ్రామపంచాయతీ ఆవరణలో విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో సైతం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, హమీద్, నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదు

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు

సమస్యల పరిష్కారం కోసం కూకట్‌పల్లిలో జర్నలిస్టుల శాంతియుత ఆందోళన

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత



కూకట్‌పల్లి, అక్టోబర్ 2 (మీడియా టుడే ప్రతినిధి)

ప్రభుత్వాలు మారుతున్నా ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నంబర్--1లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కూకట్‌పల్లి జర్నలిస్టులు శాంతియుత ఆందోళన నిర్వహించారు. కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ. కరీమ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆశించిన స్థాయిలో చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులు, వారి కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం తగిన చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు.జర్నలిస్టుల కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.జర్నలిస్టులకు వేతన బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.అనంతరం కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ. కరీమ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ జర్నలిస్టుల ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు మెరుగైన ఆరోగ్య భద్రత, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వేతన బోర్డు, రక్షణ చట్టం తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోట్ల పరమేశ్, నవీన్ రెడ్డి, గంగరాజు, హరిబాబు, శశిధర్, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గింజుపల్లి వేణు మాధవ్, జయకుమార్, కావూరి ప్రవీణ్, సముద్రాల కిరణ్, రాము సామల, విద్యాసాగర్ రెడ్డి, బంటు ప్రవీణ్, హరికృష్ణ, చాటమోని రాము, మారుతి సాగర్, రాజు, రాకేష్, ఆనంద్, పంతం వెంకటేష్, శ్రావణ్, భాస్కర్, అనిల్ యాదవ్, రామ్ రెడ్డి, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి తదితర స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

జైలు జీవితం మార్పునకు వేదిక కావాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే అక్టోబర్ 02 :

జైలు జీవితం మార్పునకు వేదిక కావాలని గతం గురించి ఆలోచించకుండా ఇక్కడున్న సౌకర్యాలతో స్కిల్స్ పెంచుకుంటూ,చదువు నేర్చుకుంటూ బయటకు వెళ్లిన తర్వాత మంచి పౌరులుగా ఉన్నత స్థాయిలో ఉండేలా బాటలు వేసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఖైదీలకు సూచించారు.మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకేంద్రంలోని జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శివకుమార్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జైలు సిబ్బంది ఖైదీల సంక్షేమం, నైపుణ్యాలు పెంచేందుకు అందిస్తున్న శిక్షణ వివరాలు, పెట్రోల్ బంకు, అప్రెంటిషిప్ ద్వారా కల్పిస్తున్న ఉపాధి, వసతి, కౌన్సెలింగ్, వైద్య సౌకర్యాలు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఖైదీల కుటుంబ సభ్యుల్లో అనారోగ్యం బారిన పడితే అవసరమైన వైద్యసాయం, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ఖైదీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు.ఖైదీల సంక్షేమం కోసం జైలు వెల్ఫేర్ సొసైటీ తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.జైలు జీవితం ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ.సత్యం, అహింస అనే ఆయుధాలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. జైలు అంటే శిక్షించే స్థలం కాదని ఖైదీలను సంస్కరించే ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారన్నారు. గాంధీజీ జైలు జీవితంలోనే క్రమశిక్షణ నేర్చుకొని రామాయణం ఇతర పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకున్నారన్నారు. జైలు జీవితం శిక్షకాలం కాదని ఆధ్యాత్మిక శిక్షణ కేంద్రం అని గాంధీజీ చెప్పినట్లు జడ్జి పేర్కొన్నారు. ఖైదీల సంక్షేమానికి వైద్య సేవలు, ఉల్లాసంగా గడపడానికి యోగ విద్య , ఇతర ఆటల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సెక్రటరీ యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ.జైలుకు వచ్చిన తర్వాత స్వేచ్ఛ అంటే తెలుస్తుందని కోపం, ప్రతీకారం తగ్గించుకోవాలని ఖైదీలకు సూచించారు. సమస్య వచ్చినప్పుడు ఆందోళన చెందకుండా, భావోద్వేగాలను నియంత్రించుకొని ప్రశాంతంగా ఆలోచించి ముందుకు సాగాలని పేర్కొన్నారు. గతం మన చేతుల్లో లేదని.. మన భవిష్యత్తు ఎలా ఉండాలో నిర్ణయించుకొని ముందుకు సాగాలని ఖైదీలకు సూచించారు. జైలు నుంచి బయటకు వెళ్లేటప్పటికీ మన కుటుంబ సభ్యులకు మనలో మారిన మనిషి కనిపించాలన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ.ఇక్కడున్న సౌకర్యాలు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకొని బాధ్యత కలిగిన మనిషిలాగా బయటకు వెళ్లాలని ఖైదీలకు సూచించారు.కోపంలో నిర్ణయం తీసుకుంటే తర్వాత బాధపడతారని.. కొత్త ఆలోచనలతో మనల్ని మనం ఆవిష్కరించుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాకారుల పాటలు, చిన్నారుల నృత్యాలు అలరించాయి. అనంతరం పాటల పోటీల్లో ప్రతిప కనబరిచిన ఖైదీలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జైలు శాఖ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గీతం హైదరాబాదులో ఘనంగా గాంధీ జయంతి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 2 :



హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని, ఆయన శాశ్వత ఆదర్శాలైన సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీలకు ఘన నివాళులర్పించింది. భారత స్వాతంత్ర్య పోరాటానికి గాంధీజీ చేసిన విశేష కృషిని, ఆయన విశ్వవ్యాప్త శాంతి, అహింసా సందేశాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన కాలాతీత సూత్రాలు సత్యం, కరుణ, సామాజిక బాధ్యత, శాంతియుత సహజీవనాన్ని నిలబెట్టడానికి వ్యక్తులను, సమాజాలను ప్రేరేపిస్తూనే ఉన్నాయి. ఈ నివాళులర్పించే కార్యక్రమంలో గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ ఇన్ ఛార్జి డాక్టర్ శామ్యూల్ ధరు, బాబా అణు పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. వారు మహాత్మాకు నివాళులర్పించి, నేటి ప్రపంచంలో ఆయన ఆదర్శాల ఔచిత్యాన్ని స్మరించుకున్నారు. గీతం హైదరాబాదు తన విద్యార్థులలో ఈ విలువలను పెంపొందించడానికి, సత్యం, అహింస, సామాజిక బాధ్యత, సేవ అనే సంస్కృతిని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. ప్రపంచం సవాళ్లు, సంఘర్షణలను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో, గాంధీజీ శాంతి, సామరస్య సందేశం నేటికీ ప్రగాఢంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు.



రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 02 :

జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి యువత గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను అనుసరిస్తూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలు, విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్లే ఆయన కీర్తి, ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సురేష్, రమేష్, సీఐలు మోగిలి, మధుకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్: అక్టోబర్ 02 మీడియా టూ డే

గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ లక్ష్మాపూర్ 11వ వార్డుకు చెందిన మాజీ వార్డు మెంబెర్ చెన్న నవీన్ గౌడ్ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి, నవాజ్ మీరా, భిక్షపతి గౌడ్, శ్రీనివాస్, పరశురాములు, సత్యనారాయణ, బాలముత్యం బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్

సత్యం కోసం సైన్స్ అనే ఆశయాలతో జన విజ్ఞాన వేదిక

ఖమ్మం జిల్లా 6 వ మహాసభలు.



ఖమ్మం మీడియా టుడే అక్టోబర్ 02:

సామాన్య ప్రజానీకంలో శాస్త్ర విజ్ఞాన ప్రచారం, శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించడం, శాస్త్ర విజ్ఞానం ద్వారా మూడవిశ్వాసాలను, చాందస భావాలను అరికట్టడం సత్యాన్వేషణకు, సమగ్రతకు, సామాజిక అభివృద్ధికి సంస్కృతిక వికాసానికి కృషి చేయాలని ముఖ్య ఏజెండాగా జన విజ్ఞాన వేదిక 6 వ ఖమ్మం జిల్లా మహాసభలను మంచి కంటి భవన్ లో సభాధ్యక్షుడిగా వి మోహన్ , ముఖ్యఅతిథిగా ప్రముఖ డాక్టర్ ఎలమంచిలి రవీందర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లంపాటి వీరభద్రరావు, వంజాకు లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామారావు, జిల్లా సమతా కమిటీ కన్వీనర్ కే రాములమ్మ తదితరులు ఈ సభలో ప్రసంగించి జిల్లా ప్రజలను కార్యకర్తలను చైతన్య పరిచే పలు విషయాల పట్ల అవగాహనను కలిగించారు.

అక్టోబర్ 3న చిలుకానగర్ పరిధిలో
విద్యుత్ సరఫరాకు అంతరాయం

- రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ లైన్లను స్తంభాల నుంచి టవర్లకు మార్చిడి

మీడియా టుడే, చిలుకానగర్, అక్టోబర్ 2:

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ లైన్లను స్తంభాల నుంచి టవర్లకు మార్చే పనులు చేపట్టనున్నందున అక్టోబర్ 3న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చిలుకానగర్ ఏఈ వినయ్‌కుమార్ రెడ్డి తెలిపారు.ఇందిరానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సాయిదుర్గానగర్, బయ్యన్నగూడ, గణేష్‌నగర్, వీరారెడ్డినగర్‌లో కొంతభాగం, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రధాన రహదారి ప్రాంతాలు ప్రభావితమవుతాయని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుని, అంతరాయం సమయంలో సహకరించాలని ఏఈ కోరారు.00

కొమ్మాలలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,అక్టోబర్ 02



మండలంలోని కొమ్మాల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ ఆఫీసర్,గ్రామస్థాయి అధికారులు, గ్రామస్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

మానవత్వం చాటుకున్న శ్రీరామ్ సేన యూత్



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 02 :

ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపెల్లి గ్రామానికి చెందిన బంగారి రాజు ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని గ్రామంలోని శ్రీరామ్ సేన యూత్ సభ్యులు శ క్రవారం పరామర్శించారు.ఈసందర్భంగా మృతుడి తల్లిదండ్రులకు 25 కిలోల బియ్యం, 5 లీటర్ల వంట నూనె, రూ.2 వేల నగదును అందజేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన శ్రీరామ్ సేన యూత్‌ను గ్రామస్థులు అభినందించారు.

జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన


-ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

-టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్ర శేఖర్

- జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ను కలిసి వినతిపత్రం అందజేత

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 02 :

కరీంనగర్ జిల్లా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్ర శేఖర్ లు డిమాండ్ చేశారు.ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పాలనాధికారి చిత్ర మిశ్ర కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గాండ్ల శ్రీనివాస్ , కొయ్యడ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల సంపత్, ఎండి షుకూర్,సంయుక్త కార్యదర్శి దాడి సంపత్ కోశాధికారి గాజుల వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి యా.రవీందర్, సీనియర్ నాయకులు కే విజయందర్ రెడ్డి అనుబంధ కమిటీ ల రాష్ట్ర నాయకులు ఈద మధుకర్, ఎన్ మహీంద్రా చారి, జిల్లా కార్య వర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, కే గంగరాజు, ఎలిగేటి శ్రీనివాస్, కే వేణు గోపాల్, బుర్ర తిరుపతి, కంకణాల రఘు, రేగుల నర్సింగం, సిరిసిల్ల అనిల్ కుమార్, బుర్ర పరుశురాం గౌడ్, బీ సదానందం అజ్గర్ హుస్సేన్,ఎంఎ అసద్, వి సదానందం,శంకరపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జక్కోజు రమేష్, జిల్లా అనుబంధ కమిటీల నాయకులు జక్కుల సుమ బీ సతీష్, లతో పాటు ప్రింట్ అండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందివ్వాలి - టిజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్

ఖమ్మంలో ఆందోళన బాట పట్టిన జర్నలిస్టులు -జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిజేఎఫ్ పోస్టు కార్డు ఉద్యమం

గాంధీ జయంతి నాడు జర్నలిస్టుల నిరసన గళం



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి తక్షణమే మానుకోవాలని,జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించకపోగా వారి పట్ల చిన్న చూపు చూడడం సరైనది కాదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జర్నలిస్టులు వారం రోజులు పాటు చేపట్టే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఖమ్మం కేంద్రంలోని గాంధీ చౌక్ లో గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నేరుగా ఉత్తరాలు చేరే విధంగా జర్నలిస్టులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అవి అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన ఉత్తరాలను నేరుగా ముఖ్యమంత్రి పేరుతో సీఎం కార్యాలయానికి బట్వాడా చేశారు. గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పోస్ట్ ఆఫీస్ బాక్సుల్లో ఉత్తరాలను వేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... గత ప్రభుత్వం 23. 2 ఎకరాల స్థలానికి క్యాబినెట్ ఆమోదం పొంది జీవో తీసుకువచ్చిందని, ఖమ్మం జర్నలిస్టులకు నివాస స్థలాల కోసం ఈ స్థలాన్ని కేటాయించిందని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాన్ని ఇవ్వ కుండా తన వెయ్యి రోజుల పాలనను పండగల జరుపుకోవడం సరైదేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల అంశంలో చిత్తశుద్ధి చూపించడం లేదని,గతంలో జారీ చేసిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పనిచేయడం లేదని, హెల్త్ కార్డులు ఏ హాస్పిటల్ లో పనిచేస్తాయో ఆయా ఆసుపత్రుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ...న్యాయబద్ధంగా జర్నలిస్టులకు రావాల్సిన ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం మంచిది కాదని, తమకు అవసరం వచ్చినప్పుడు జర్నలిస్టులను ఒక పావుగా వాడుకొని కరివేపాకుల తీసివేయటం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేయలేని దుస్థితిలో మన మంత్రులు ఉండటం బాధాకరం అన్నారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వారి పాలనలో జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేసి సంపూర్ణ సార్థకత నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పొన్నె బోయిన పానకాలరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు ఉత్కంఠం శ్రీను, కె.వి, మీడియా ఇన్చార్జ్ తిరుఎ తిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, మాధవి, కిరణ్మయి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, బొల్లెపోగు అప్పారావు, బత్తుల శంకర్, లింగయ్య, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు,సాయి, రామకృష్ణ, కళ్యాణ్, ఎన్ టీవీ సాయి, పాశం వెంకటేశ్వర్లు, వెంపటి నాయుడు, బిక్షం, కీర 9 న్యూస్ రమేష్, రవి, శ్రీధర్, పప్పుల వేణుగోపాల్, వెంకన్న, సంగమేశ్వర ప్రసాద్ , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జరిగిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షత జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినైనది. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతిని పురస్కరించుకొని అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దెబోయిన నరసింహారావు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్,మరియు శ్రేణులతో కలిసి మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈరోజు మన దేశ చరిత్రలో అత్యంత పవిత్రమైన రోజు అని భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన యుగపురుషుడు మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారికి భక్తి పూర్వక నివాళులు అర్పిస్తున్నానని అదే విధంగా ఇదే రోజున జన్మించిన మన దేశ మాజీ ప్రధాని జై జవాన్ జైకిసాన్ నినాదకర్త లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.మహాత్మ గాంధీ అంటే కేవలం ఒక వ్యక్తి కాదని ఆయన ఒక గొప్ప సిద్ధాంతం , జీవన విధానం.ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించడానికి ఆయుధాలు పట్టకుండా సత్యం,అహింస,సత్యాగ్రహం అనే మూడు శాంతియుత మార్గాలతో దేశ ప్రజలను ఏకం చేసి తెల్లదొరలను గడగడలాడించారని ,ప్రపంచ చరిత్రలో రక్తపాతం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత కేవలం మహాత్మ గాంధీ నాయకత్వంలోని భారత దేశానికి దక్కిందని, కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ,కార్యకర్తలుగా ఈరోజు మనం మరింత గర్వపడాలని,మహాత్మ గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి,స్వాతంత్ర్య ఉద్యమాన్ని అగ్రపధాన నడిపించారని, కాంగ్రెస్ సిద్ధాంతాలైన లౌకికవాదం, సర్వధర్మ సమభావం, పేదల అభ్యున్నతి వంటివన్నీ గాంధీజీ ఆలోచనల నుండి పుట్టినవే అని,గ్రామాలే దేశానికి వెన్నుముక అని నమ్మిన గాంధీజీ కలలను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చిందని, కానీ నేడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో మనమంతా ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని,గాంధీజీని చంపిన సిద్ధాంతాలు ఈరోజున దేశాన్ని ఏకపక్షంగా ఏలాలని చూస్తున్నాయని,గాంధీజీ బోధించిన అహింస, మత సామరస్యం నేడు ప్రమాదంలో పడ్డాయని ఇలాంటి సమయంలో గాంధీజీ వారసులుగా కాంగ్రెస్ నాయకులపై ,కార్యకర్తలపై బాధ్యత మరింత పెరిగిందని ,ద్వేషాన్ని ప్రేమతో జయించడమే గాంధీజీ మనకు నేర్పిన పాఠం అని దేశంలో శాంతి,సమానత్వం, సోదరభావాన్ని కాపాడటం కోసం మనమంతా పునరంకితం కావాలని అన్నారు.గాంధీజీ అన్న ఒక మాటను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ మీరు చేసే పని చిన్నదా,పెద్దదా అన్నది ముఖ్యం కాదని ఆపని చేయడం చాలా ముఖ్యం, కాబట్టి మనమంతా గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని పేద,బలహీన వర్గాల అభ్యున్నతికి , దేశ ఐక్యతకు కట్టుబడి ఉందాం అని, పూజ్య బాపూజీ కన్న గ్రామ స్వరాజ్యం,సురాజ్యం కలలను నిజం చేస్తూ వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నిజమైన ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు పులిపాటి వెంకయ్య,పట్టాభి,కిలారు అనిల్ కుమార్, మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, దామా స్వరూప, గాదెల ఝాన్సీ, సిరాజుద్దీన్ ,బ్రహ్మారెడ్డి,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,కిలారు వెంకట రమణ, మద్దినేని రమేష్, భూక్యా సురేష్ నాయక్, బానోత్ లాల్ సింగ్ నాయక్,బోజెడ్ల సత్యనారాయణ, నగర కాంగ్రెస్ నాయకులు ప్రతిభ రెడ్డి,పందిరాజు, ఉపేందర్, కోనేటి నారాయణ,నారపోగు సుదర్శన్, ఫరీద్ ఖాద్రి, దుర్గ,కల్యాణి,పుల్లారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

హంగిర్గలో ఘనంగా పవిత్ర పాట్ కార్యక్రమం





తానూర్ అక్టోబర్ మీడియా టుడే జిల్లా ప్రతినిధి


తానూర్ మండలం హంగిర్గ గ్రామంలో హట్టే రావు బాపూరావు నేతృత్వంలో పవిత్ర పాట్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్రలోని గోలేగాం ప్రాంతానికి చెందిన ధమ్మ గురువు బంతే బోధి దమ్మో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బౌద్ధ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముందుగా గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ విగ్రహాలకు ధమ్మ గురువు బంతే బోధి దమ్మో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి హట్టే రావు బాపూరావు నివాసానికి వెళ్తున్న సందర్భంగా బౌద్ధ ప్రజలు బంతే బోధి దమ్మో పాదాలకు పూలు సమర్పించి ఘన స్వాగతం పలికారు.అనంతరం హట్టే రావు బాపూరావు నివాసానికి చేరుకున్న బంతే బోధి దమ్మోకు కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా బౌద్ధ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భోజనం వడ్డించారు. బంతే బోధి దమ్మోతో పాటు కార్యక్రమానికి హాజరైన పలువురు బౌద్ధులు అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం బంతే బోధి దమ్మో బుద్ధ విహార్‌కు చేరుకున్నారు. అక్కడ గౌతమ బుద్ధుని విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి బుద్ధ వందనం నిర్వహించారు. అనంతరం బౌద్ధ ప్రజలను ఉద్దేశించి ధమ్మ బోధన చేశారు. మరాఠీ భాషలో గౌతమ బుద్ధుని జీవితం, బోధనలు, బౌద్ధ ధర్మం గొప్పతనం గురించి వివరించారు.ఈ సందర్భంగా బంతే బోధి దమ్మో మాట్లాడుతూ ఒక బంతేకు అన్నదానం చేస్తే వెయ్యి మందికి అన్నదానం చేసినంత పుణ్యఫలం లభిస్తుంది" అని పేర్కొన్నారు. వర్షావాస కార్యక్రమం ఎంతో పవిత్రమైనదని అన్నారు. మూడు నెలల పాటు బౌద్ధులు బుద్ధ విహార్‌ను సందర్శిస్తూ గౌతమ బుద్ధుని జీవితం, చరిత్ర, బోధనలు తెలుసుకోవాలని సూచించారు. బుద్ధుని మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సమానత్వం, సోదరభావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.వర్షావాస కాలంలో బౌద్ధ ధర్మానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవడంతో పాటు యువత, పిల్లలకు బుద్ధుని ఆలోచనలు, అంబేద్కర్ ఆశయాలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. బౌద్ధ విహారాలు ధమ్మ జ్ఞానానికి కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హట్టే రావు బాపూరావు కుటుంబ సభ్యులు, గ్రామ బౌద్ధ ప్రజలు, గ్రామం పరిసర గ్రామ బౌద్ధ ప్రజలు ధమ్మానుయాయులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో జర్నలిస్టుల నిరసన ర్యాలీ

గాంధీ విగ్రహానికి వినతిపత్రం

సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్:

గాంధీ జయంతిని పురస్కరించుకుని, జాతీయ జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవ సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ నుండి జర్నలిస్టులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులను అరికట్టి, వారి ఉద్యోగ భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వీడాలి.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్ల మరియు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేస్తున్న హెల్త్ కార్డుల విధానం జర్నలిస్టులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు..కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఈ. వెంకటేశం, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రాహుఫ్, ఈసీ సభ్యుడు హసీబ్ పాటిల్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు హలీం, డివిజన్ అధ్యక్షుడు జీ. సత్యం, ప్రధాన కార్యదర్శి కే. భూమయ్య పాల్గొన్నారు.వీరితో పాటు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బి. రాములు, ప్రధాన కార్యదర్శి జావిద్, ఉపాధ్యక్షులు జి. విఠల్, అశోక్, కోశాధికారి నాథేక్, జాయింట్ సెక్రటరీలు అంజయ్య, జైపాల్ రెడ్డి, రషీద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వీర రెడ్డి, సంతోష్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు నిసార్, కోశాధికారి రవీందర్, జాయింట్ సెక్రటరీ అంబదాస్ ,జర్నలిస్టులు రాములు, శ్రీశైలం,వడ్ల వెంకటరమణ, వడ్ల జ్ఞానేశ్వర్,గౌలి మేఘారం , కౌసర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 2 :



మహాత్మా గాంధీ గారి 157 వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల సందర్భంగా సంగారెడ్డి జిల్లా సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వోదయ మండల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు ముదిరాజ్ మాట్లాడుతూ గాంధీజీ మార్గంలో నడుస్తూ హైంసా మార్గాన్ని పాటిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని భూమిలేని నిరుపేద ప్రజలకు భూదాన్ భూములను పంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు టౌన్ కాంగ్రెస్ నాయకులు సాయిలు ముదిరాజ్, రవి ముదిరాజ్ శ్రీనివాస్, ముదిరాజ్ వెంకటేష్, ముదిరాజ్ నరేష్, బోయినిశ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బసవన్న మృతి

- కన్నీటి వీడ్కోలు పలికిన లింబా (బి) గ్రామస్తులు

కుంటాల, అక్టోబర్ 2 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



నిర్మల్ జిల్లా కుంటాల మండలం లింబా (బి) గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.గ్రామస్తుల ఆదరాభిమానాలు పొందుతూ పవిత్రంగాపూ జలందుకుంటున్న బసవన్న' అనే ఎద్దు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది.బసవన్న మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి .గ్రామంలోని విద్యుత్ తీగలు సక్రమంగా లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు .విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని వారు కోరారు.సుమారు రూ.లక్ష విలువైన బసవన్న మృతి చెందడంతో నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పశువైద్యాధికారి పశువుకు పంచనామా, పోస్టుమార్టం నిర్వహించారు.విద్యుత్ షాక్ కారణంగానే ఎద్దు మృతి చెందినట్లు పశువైద్యాధికారి నిర్ధారించారు.బసవన్న మృతివార్త తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.పవిత్ర బసవన్నకు భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించారు.హిందూ సాంప్రదాయ పద్ధతిలో బసవన్న పార్థివదేహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.భజనలు, కీర్తనలు చేస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంలో అంతిమయాత్ర నిర్వహించారు.గంగాజలాలు, మంగళహారతులతో అంత్యక్రియల క్రతువును నిర్వహించారు.బసవన్నను కుటుంబ సభ్యుడిగా భావించిన గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వి.డి.సి. సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లీడ్ గ్రంథాలయంలో ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుక.

మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 2



నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో జాతిపిత మహాత్మా గాంధీజీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గం, లాల్ బహదూర్ శాస్త్రి పాటించిన క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను విద్యార్థులు, యువత చదివి వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే ప్రదేశం మాత్రమే కాకుండా, విలువలను పెంపొందించే విజ్ఞాన కేంద్రాలుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జీవిత విశేషాలను వివరించి, పుస్తక పఠనం ప్రాముఖ్యతను తెలియజేశారు.
కార్యక్రమంలో లీడ్ గ్రంథాలయ ప్రధాన నిర్వాహకురాలు కాసుల శోభారాణి, ఉపాధ్యాయులు నందగోపాల్, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

- కేంద్రం కొత్త మీడియా చట్టం తీసుకురావాలి
- మీడియా కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి
- ఈసీఐఎల్ చౌరస్తాలో జర్నలిస్టుల భారీ ర్యాలీ
- గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ




మీడియా టుడే, కాప్రా అక్టోబర్ 02:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం కొత్త మీడియా చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తాలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు.టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి.వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు పి.మల్లయ్య అతిథులుగా పాల్గొన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కాప్రా ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా), మేడిపల్లి ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్, షామీర్‌పేట్ ప్రెస్ క్లబ్, కీసర ప్రెస్ క్లబ్, ఘట్కేసర్ ప్రెస్ క్లబ్, అల్వాల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో పాటు జవహర్‌నగర్, మల్కాజిగిరి ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జర్నలిస్టుల నిరసనకు మద్దతుగా ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) నాయకులు కే.ధర్మేంద్ర, టి.సత్యప్రసాద్ ర్యాలీలో పాల్గొన్నారు.

బొంద్రట్‌లో ఘనంగా అభివృద్ధి కార్యక్రమాలు

తానూర్ అక్టోబర్ 2 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



తానూర్ మండలంలోని బొంద్రట్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేరుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ పద్ధతిలో ఎడ్లబండిపై ఎమ్మెల్యేను ఊరేగిస్తూ కార్యక్రమ వేదిక వద్దకు తీసుకువచ్చారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి చేపడుతున్న వివిధ పనులపై నాయకులు, అధికారులు వివరాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. పాఠశాల ప్రహరీ గోడ, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంతో గ్రామ ప్రజలకు, విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. మహిళా సమాఖ్య భవనం నిర్మాణంతో మహిళలకు అవసరమైన సమావేశాలు, కార్యక్రమాలకు వసతి అందుబాటులోకి రానుంది.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్ పాటిల్ షిండే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, జూనియర్ ఇంజినీర్ శివలింగం, మండలంలోని పలువురు సర్పంచులు, బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అమీరోద్దీన్ తదితరులు హాజరయ్యారు.

సీనియర్ సిటిజన్ల అనుభవం సమాజానికి సంపద

సీపీ బి.సుమతి- టాస్కా చిల్కానగర్ నూతన శాఖ ఆవిర్భావం ఘనంగా

- సామాజిక పార్కు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు



మీడియా టుడే,చిల్కానగర్, అక్టోబర్ 2:

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) చిల్కానగర్ డివిజన్ నూతన శాఖ ఆవిర్భావ కార్యక్రమం శుక్రవారం నోవా బ్యాంకెట్ హాల్‌లో ఘనంగా జరిగింది. శాఖ అధ్యక్షుడు బొమ్మగాని దాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 100 మంది సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీ బి.సుమతి మాట్లాడుతూ నేటి అభివృద్ధి, సౌకర్యాల వెనుక సీనియర్ సిటిజన్ల కృషి, త్యాగం, సేవలు ఉన్నాయని అన్నారు. తరాల మధ్య పరస్పర అవగాహన, గౌరవం అవసరమని, యువతకు సీనియర్ సిటిజన్లు మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించాలని సూచించారు. వారి గౌరవం, భద్రత, సంక్షేమానికి పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ చిల్కానగర్‌లో సీనియర్ సిటిజన్ల కోసం సామాజిక పార్కు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు తగిన స్థలాన్ని కేటాయించేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తానన్నారు. టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక సీనియర్ సిటిజన్ సెల్ ఏర్పాటు చేసి, వారి అర్జీలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు.టాస్కా చిల్కానగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొమ్మగాని దాస్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల కోసం సామాజిక పార్కు, వాకింగ్ ట్రాక్, ప్రత్యేక భవనం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. వారి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక...!!

టాస్కా చిల్కానగర్ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మగాని దాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బోడ విద్యాసాగర్, కోశాధికారిగా షామీర్‌పేట్ చంద్రయ్య ఎన్నికయ్యారు. అడ్వైజర్లుగా శంభు ప్రసాద్, పెండెం నాగార్జున, రామ్‌చర్ల బలరాం, దండు అంజయ్యలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఏసీపీ వెంకట్ రెడ్డి, టాస్కా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌహరి, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి వెంకటయ్య గౌడ్, రాజిరెడ్డి, బీజేపీ ఉప్పల్ కన్వీనర్ దేవసాని బాలచందర్, నెర్రంభాస్కర్ గౌడ్, అంబటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా

నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 2:
జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటి చెప్పారని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దేశ సేవకు, సాదాసీదా జీవన విధానానికి, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగాల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, సిరిగిరిపురం గ్రామ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు మోతే యాదయ్య, ఇసాక్ రెడ్డి, వెంకటేష్, యువ నాయకులు కాకి మల్లేష్ ముదిరాజ్, ముచ్చింతల శీను,



పినమోని శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు

నర్సంపేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గాంధీజీ అహింసా సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం: డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి
అక్టోబర్ 2(మీడియా టుడే న్యూస్)



వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సంపేటలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ అందించిన సేవలను, ఆయన అనుసరించిన సత్యం, అహింసా సిద్ధాంతాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, సమాజంలో ఐక్యత, సేవాభావం, పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ నడకను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా వాకర్స్ అసోసియేషన్నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, పాషా, సాంబయ్య, అశోక్, రామస్వామి, శారంగపాణి తదితరులు పాల్గొన్నారు

దుర్గా నగర్‌లో అంబేద్కర్ భవన్‌కు ఘనంగా భూమిపూజ

- రూ.37 లక్షల సీడీఎఫ్ నిధులతో నిర్మాణం.. పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


- దుర్గా నగర్ వాసుల చిరకాల కోరిక నెరవేర్పు

మీడియా టుడే, నాచారం,అక్టోబర్ 02:
ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో రూ.37 లక్షల సీడీఎఫ్ నిధులతో నిర్మించనున్న డా. బీఆర్ అంబేద్కర్ భవన్‌కు శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, పారతో మట్టి తీసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ భవన్ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్పొరేటర్ అభ్యర్థి మేడల మల్లికార్జున్ మాట్లాడుతూ దుర్గా నగర్ వాసుల చిరకాల కోరిక ఎమ్మెల్యే సహకారంతో సాకారమవుతోందన్నారు. డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం సహకరిస్తున్నారని తెలిపారు.
కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, పన్నాల దేవేందర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్, తండా వాసుదేవ్ గౌడ్, పొన్నాల సత్యనారాయణ, పొన్నాల సంజీవ, పొన్నాల రాజేష్, జర్రిపోతుల విజయభాస్కర్, పొన్నాల లలిత, పొన్నాల మహేందర్, పొన్నాల మూర్తి, సంతోష్, జర్నలిస్ట్, సామాజికవేత్త



మంచినీళ్ల చిరంజీవి, చీదురాల యాకస్వామి తదితరులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా గురంపూజోత్సవం




ఆలేరు ఆర్సీ, అక్టోబరు02/మీడియా టుడే:
గాంధీ జయంధి సందర్భంగా గురుపూజోత్సవం (సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి) సెప్టెంబర్ 5న నిర్వహించాల్సిన వేడుకలను బి స్మార్ట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) వారు శుక్రవారం రోజు భువనగిరిలోని వివేరా హోటల్లో ఉత్తమ ఉపాధ్యాయులను అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవి కుమార్,వైస్ చైర్మన్ , గ్రంథాలయ చైర్మన్ ఉపాధ్యాయులను వారి సేవలను ఉద్దేశించి ప్రసంగించారు.వారి ప్రసంగంలో సమాజంలో అన్నిటికన్నా పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఈ వృత్తిని ఎంచుకొని ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విద్యార్థులను తీర్చి దిద్దటమే లక్ష్యంగా సేవలందిస్తున్న మీకు అభినందనలు అని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనైనా ప్రవేట్ రంగంలోనైనా ఉపాధ్యాయుల గౌరవం, విలువలో ఎలాంటి మార్పు ఉండదు అని ఉపాధ్యాయులను ఉద్దేశించి కొనియాడారు.ముఖ్య అతిథులు చామల కిరణ్ కుమార్ రెడ్డి (భువనగిరి పార్లమెంట్ సభ్యుడు) మరియు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి శాసన సభ్యులు వారి చిన్న నాటి (విద్యార్థి దశలోని) ఉపాధ్యాయులను తలచుకోవడం అలాగే వారి బాల్యం గురించి కొన్ని విషయాలను పంచుకోవడం జరిగింది.శుక్రవారం రోజు జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా ఆలేరు మండలం మందపల్లి గ్రామంలోనీ లివింగ్ ట్రీ డిస్కవరీ స్కై స్కూల్ కు చెందిన ప్రధానోపాధ్యాయుడు డి. రమేష్, మధిర సంజీవరావు (సైన్స్ టీచర్),గుండాల శ్రీనివాస్ (తెలుగు ఉపాధ్యాయుడు) ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పగడాల జలంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిట్టి బాబు,బసవరెడ్డి, తీగల జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ అవార్డులు పొందిన రమేష్, సంజీవరావు, శ్రీనివాస్ లను పాఠశాల డైరెక్టర్ అభిలాష కర్నాటి మరియు తోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

గుడిలో పనికిరాని ఎస్సీలు గుడికి ఎస్సీ భూమిని ఎలా వాడతారు

:ఎస్సీల భూమి... ఎవరి సొత్తు కాదు! వినియోగిస్తే చట్టబద్ధ సమాధానం చెప్పాలి.
:భూమి హక్కు ఎస్సీలది... వినియోగం మాత్రం ఇతరులదా? న్యాయం ఎక్కడ?"
:గుడి పేరుతో ఎస్సీ భూమి వినియోగం ఎందుకు? హక్కుదారులకు సమాధానం చెప్పాలి!"
:పవిత్రమైన దేవాలయం పేరుతోనైనా, హక్కుల భూమిని హక్కుదారుల అనుమతి లేకుండా వాడటం ఎలా?"
:ఎస్సీ భూమిపై ఎవరి పెత్తనం? హక్కుల పరిరక్షణకు అధికారులు స్పందించాలి.
:ఎస్సీ భూమి వినియోగంపై స్పష్టత ఇవ్వాలి... పత్రాలు బయటపెట్టాలి... నిజం ప్రజలకు తెలియాలి!"

కోదాడ, అక్టోబర్ 02 (మీడియా టుడే)-:
కోదాడ మండలం గుడిబండ గ్రామంలో దళితులకు చెందిన భూమిని యరగాని గాంధీ కుమారుడైన యరగాని రామయ్య భూమిని కబ్జా చేసి ఆ భూమిని నేడు రామాలయానికి ఒక ఎకరం ఆంజనేయ స్వామి గుడికి ఒక ఎకరం ఇస్తానని తెలియడంతో ఎస్సీ కాలనీవాసుల విషయం తెలుసుకొని మాభూమిని కబ్జా చేసి ఎన్నాళ్లు అనుభవించి రేపు ఎప్పటికైనా ఎస్సీలకు భూమికి చెందిన ఆలోచనతోటి దేవాలయం పేరుతో భూమి కట్టబెట్టడం సరైనది కాదని పలువురు ఎస్సీలు పోతున్నారు. శుక్రవారం ఆ భూమి లో దళితుల ధర్నా చేసి ఆ భూమిలోకి ఎవరైనా వస్తే భారీ మూల్యం చెల్లించుకుంటారని ఎస్సీలు వాపోతున్నారు. దళితుల భూమిని దేవాలయానికి ధారా దత్తం చేయడానికి ఆయన ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. మా తాతలు ముత్తాతల నుండి ఈ కాలనీలోనే నివాసం ఉంటున్నాము. ఒక్కొక్క ఇంట్లో నాలుగైదు కుటుంబాల నివాసం ఉంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. కాలనీ వాసులు ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని మా భూమిని దేవాలయ కమిటీ వారు తీసుకోవద్దు ఒకవేళ మా మాటలను బేకాతర్ చేసి తీసుకుంటే ఇప్పటివరకు అన్నదమ్ములుగా కలిసి ఉన్న గ్రామం రెండుగా విచ్ఛిన్నమవుద్దని పలువురు పోతున్నారు. రాను రోజులలో రోడ్డుపై రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సోమపంగు శ్రీను, సురవరపు వంశీ, పులి పున్నయ్య, పులి తిరపయ్య, పులి బాబు, పులి శేఖర్, సోమపంగు గాంధీ తదితరులు పాల్గొనడం జరిగింది.



ఆధ్యా 1134 పత్తితో అధిక దిగుబడులు

నారాయణఖేడ్, అక్టోబర్ 2:



నూజివీడు సీడ్స్‌కు చెందిన ఆధ్యా 1134 పత్తి రకం వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడులు సాధించేందుకు అనుకూలంగా ఉందని సంస్థ సీనియర్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మనూర్ మండలంలో నిర్వహించిన ఆధ్యా 1134 పత్తి క్షేత్ర ప్రదర్శన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు రైతులు హాజరై పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యా 1134 పత్తి రకం అన్ని రకాల నేలలకు అనుకూలంగా ఉండటంతో పాటు చీడపీడలను తట్టుకునే లక్షణాలను కలిగి ఉందన్నారు. టొబాకో స్ట్రీక్ వైరస్‌ను తట్టుకోవడంతో పాటు అధిక వర్షాలు, బెట్ట పరిస్థితుల్లోనూ మంచి దిగుబడులు ఇచ్చే సామర్థ్యం ఉందని వివరించారు. పత్తి ఏరుకోవడం సులభంగా ఉండటంతో పాటు అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసుకునేందుకు ఈ రకం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. క్షేత్రంలో ఒక్కో పత్తి మొక్కకు సగటున 60 నుంచి 84 వరకు కాయలు ఉన్నట్లు రైతులు తెలిపారు. ప్రస్తుత పంట పరిస్థితులను బట్టి ఎకరాకు 12 నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయడం ద్వారా దిగుబడితో పాటు రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందని తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు. కార్యక్రమంలో స్థానిక డీలర్ సహస్ర ఫర్టిలైజర్స్ యజమాని సుదర్శన్, నూజివీడు సీడ్స్ టీమ్ లీడర్ ప్రవీణ్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు, స్థానిక రైతులు, పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు. క్షేత్ర ప్రదర్శనలో పంటను పరిశీలించిన రైతులు ఆధ్యా 1134 పత్తి రకంపై ఆసక్తి వ్యక్తం చేశారు.

మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడిగా కక్కెళ్ళ సాంబయ్య ఏకగ్రీవ ఎన్నిక

జేడీ మల్లంపల్లి, అక్టోబర్ 02 (మీడియా టుడే)



మల్లంపల్లి గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా కక్కెళ్ళ సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌడ సంఘం అధ్యక్షులు ముత్యాల వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో శుక్రవారం (02-10-2026) నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సంఘ అభివృద్ధితో పాటు గౌడ సోదరుల సంక్షేమం కోసం కక్కెళ్ళ సాంబయ్య నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కక్కెళ్ళ సాంబయ్య సంఘ నాయకులకు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తేవాలి

జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్

కొమురం భీమ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్02(మీడియా టుడే):

భారతదేశంలో జర్నలిస్టులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తేవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే- ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టు డిమాండ్స్ డే లో భాగంగా శుక్రవారం టి యు డబ్ల్యూ జే జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్, మీదుగా గాంధీ చౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్నారని అనేక మంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్త లేబర్ కోడ్‌లలో రద్దయిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టబద్ధ హక్కులను పునరుద్ధరించాలని కోరారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం తమ ఎన్నికల హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడపా సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, చంద్రకాంత్, నవీన్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్ వేణుగోపాల్, వారణాసి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు ,జర్నలిస్టులు అహ్మద్ పాషా, నరేందర్, షేక్ జమీల్, మేకల శ్రీనివాస్, సురేష్ చారి, అబ్దుల్ హన్నన్, రాధాకృష్ణ చారి, మోహన్, భాస్కరాచారి, శ్రీధర్, పోచయ్య, డోంగ్రి రవీందర్, నరేష్ , దూడల గోపి,కృష్ణపల్లి సురేష్, రమేష్ రాథోడ్, సృజన్, నితేష్, రవి, రాజు, సయ్యద్ సోజర్, వినోద్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో గాంధీ జయంతి వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్



భూపాలపల్లి / చిట్యాల మీడియా టుడే అక్టోబర్ 2

చిట్యాల మండలంలో మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించడం జరిగిందిఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ సత్యం అహింస శాంతి అనే సిద్ధాంతాలతో స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన జాతి పిత మహాత్మా గాంధీ, దేశ ఐక్యత, సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు.నిజాయతీకు నిలువెత్తు నిదర్శనం దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారు చేసిన త్యాగాన్ని గుర్తుచేశారుఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు పింగళి జ్యోతి జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు చిట్యాల టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ సర్పంచ్ లు కొడారి అశోక్ పర్లపెల్లి రవి మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ సిరిపురం కుమారస్వామి కాల్వ లక్ష్మారెడ్డి అరెపెల్లి నర్సింహా రాములు కొర్రి మైసయ్య క్యాతం మార్కండేయ గ్రామ వార్డు సభ్యులు శనిగరపు మొగిలి తీగల నాగరాజు ఏకు కిషన్ గుర్రపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి,తెలంగాణ రాష్ట్ర డీజీపీకి,నల్లగొండ జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రం

నకిలీ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం తయారీ, ఆస్తి వివాదం, బెదిరింపులు

నాకు, నా భర్తకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ రక్షణ కల్పించాలని గంధం జ్యోతి వినతి



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 02:

నా పేరు గంధం జ్యోతి నా భర్త పేరు గంధం అశోక్ యాదవ్. మాది నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం, ఊటుకూరు గ్రామం.మా గ్రామం ప్రస్తుత నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం స్వగ్రామం.మా గ్రామానికి సంబంధించిన ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి, డీజీపీ ప్రత్యేకంగా దృష్టి సారించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.నేను ఊటుకూరు గ్రామానికి చెందిన దివంగత బొడ్డు వీరమల్లు గారి కుమార్తెను. నాకు 2014 సంవత్సరంలో ఇటుకులపాడు గ్రామానికి చెందిన గంధం అశోక్ తో వివాహం జరిగింది.మా నాన్నగారికి ముగ్గురు సంతానం. ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలం. నా తండ్రి తన జీవితకాలంలో సంపాదించిన ఆస్తిలో నాకు కూడా వాటా ఉంటుందని, నా వివాహ సమయంలోనే నాకు చెప్పారు. నా అన్న బొడ్డు విజయ్ కూడా నాకు రావాల్సిన భూమిని రెండు సార్లు రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పారు.నా అన్న జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లిన సమయంలో, మా తల్లిదండ్రుల మంచి చెడులను మేమే చూసుకున్నాము. నా భర్త గంధం అశోక్ కూడా నా తండ్రికి ఆర్థికంగా, ఇతర విషయాల్లో సహకరించారు.ఆ సమయంలో నా తండ్రి తన ఆస్తిలో నాకు ఒక ఎకరం భూమిని పసుపు కుంకుమ కింద ఇస్తానని నాకు, నా భర్తకు చెప్పిన విషయం ఉంది. అయితే నా భర్త అశోక్, “మీ ఇష్టం, నన్ను ఇందులో ఇన్వాల్వ్ చేయవద్దు” అని చెప్పారు.కానీ ప్రస్తుతం భూముల ధరలు పెరగడంతో ఆస్తి విషయంలో కుటుంబంలో వివాదాలు ఏర్పడ్డాయి. నా అన్న బొడ్డు విజయ్, నా అక్కలు దొంగల రేణుక, మర్రి సైదమ్మ, వారి భర్తలు తదితరులు కలిసి నాకు రావాల్సిన ఆస్తి విషయంలో నా భర్తను నా నుంచి దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, మాకు ఇబ్బందులు కలిగిస్తున్నారని నా ఆరోపణ.

నకిలీ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంపై ఫిర్యాదు

నేను జీవించి ఉండగానే, నేను చనిపోయినట్లు చూపిస్తూ నకిలీ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తయారు చేయించారని నేను ఆరోపిస్తున్నాను.ఈ పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయానికి చెందిన కొంతమంది అధికారులతో కుమ్మక్కై తయారు చేయించారని నా ఆరోపణ.నేను జీవించి ఉన్నప్పటికీ, నన్ను మరణించిన వ్యక్తిగా చూపిస్తూ ఇలాంటి పత్రం ఎలా తయారైంది? దానికి సంబంధించిన దరఖాస్తు ఎవరు చేశారు? ఏ ఆధారాలు సమర్పించారు? ఎవరు పరిశీలించారు? ఏ అధికారి సంతకం చేశారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నాను.

నాకు, నా భర్తకు బెదిరింపులు

నా భర్త గంధం అశోక్ కు రాజకీయ నాయకుల నుంచి ఫోన్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు ఆయన నాకు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ నా భర్తకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తున్నాము.అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్న వేముల రామచంద్ర కూడా నా భర్తకు ఫోన్ చేసి బెదిరించినట్లు మా ఆరోపణ.ఈ బెదిరింపుల కారణంగా నేను, నా భర్త మరియు మా కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నాము.

ఆర్డీవో అశోక్ రెడ్డి కౌన్సెలింగ్‌పై అభ్యంతరం

నల్లగొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి నా భర్తకు పాఠశాల స్థాయి గురువుగా పరిచయం ఉన్న వ్యక్తి.కుటుంబ సమస్యకు సంబంధించి మమ్మల్ని కౌన్సెలింగ్ కోసం పిలిచిన సమయంలో, నా భర్త సమక్షంలో నా రూపురేఖలు, శరీర రంగు గురించి అవమానకరంగా మాట్లాడారని నేను ఆరోపిస్తున్నాను.“ఈ కర్రె పిల్ల ఎక్కడ దొరికింది?” అనే విధంగా నా భర్త ఎదుట నన్ను అవమానించేలా మాట్లాడారని నా ఆరోపణ.ఈ సంఘటనతో నేను తీవ్ర మానసిక వేదనకు గురయ్యాను. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటన కారణంగా నేను మరియు నా కుటుంబం మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. నా భర్త అశోక్ ఆర్డీవో ను గురువుగా గౌరవిస్తారని, అందువల్ల ఆ సమయంలో ఆయన ఎదుట ఏమీ మాట్లాడలేకపోయారని నాకు తెలిపారు.నేను గతంలో ఆర్డీవో కార్యాలయానికి పలు తేదీల్లో వెళ్లి మా సమస్యను వివరించినప్పటికీ, నాకు న్యాయం జరగలేదని భావిస్తున్నాను.కుటుంబ సభ్యుల మాటలను మాత్రమే ఆధారంగా చేసుకుని నన్ను కించపరిచే విధంగా వ్యవహరించారని నా ఆరోపణ. ఈ వ్యవహారంపై కూడా ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని కోరుతున్నాను.మా ప్రాణాలకు రక్షణ కల్పించాలి ప్రస్తుతం నా భర్తకు, నాకు రాజకీయంగా మరియు స్థానికంగా ప్రభావం ఉన్న వ్యక్తుల నుంచి బెదిరింపులు ఉన్నాయని మేము భావిస్తున్నాము.వేముల రామచంద్ర, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ మరియు ఇతర వ్యక్తుల నుంచి వచ్చినట్లు చెబుతున్న బెదిరింపులపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపించాలని కోరుతున్నాము. మాకు లేదా మా కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే, ప్రస్తుతం మేము చేసిన ఫిర్యాదులు మరియు మాకు వచ్చిన బెదిరింపులను పరిగణనలోకి తీసుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.అదేవిధంగా, శాలిగౌరారం మండలం మాజీ డీటీ వరప్రసాద్ వ్యవహారంలో కూడా తమకు అన్యాయం జరిగిందని మేము భావిస్తున్నాము. ఈ అంశంపై కూడా సంబంధిత రికార్డులను పరిశీలించి విచారణ చేయాలని కోరుతున్నాము.

మా వినతులు

(1): నేను జీవించి ఉండగానే నన్ను మరణించిన వ్యక్తిగా చూపిస్తూ తయారు చేసినట్లు ఆరోపిస్తున్న నకిలీ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంపై సమగ్ర విచారణ జరిపించాలి.(2): ఆ పత్రం కోసం దరఖాస్తు చేసిన వ్యక్తులు, సమర్పించిన పత్రాలు, సాక్షులు, సంబంధిత అధికారులు మరియు పత్రంపై సంతకం చేసిన అధికారుల వివరాలను వెలికితీయాలి.(3): శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయంలో ఈ పత్రం తయారైన విధానంపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలి.(4): నాకు, నా భర్తకు వచ్చినట్లు చెబుతున్న ఫోన్ బెదిరింపులపై కాల్ వివరాలు, ఫిర్యాదులు మరియు ఇతర ఆధారాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.(5): నాకు, నా భర్తకు మరియు మా ముగ్గురు పిల్లలకు అవసరమైన పోలీసు రక్షణ కల్పించాలి.(6): కుటుంబ ఆస్తికి సంబంధించిన అసలు రికార్డులు, పట్టాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు కుటుంబ సభ్యుల వివరాలను అధికారికంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలి.(7): ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కౌన్సెలింగ్ సమయంలో నేను ఎదుర్కొన్న అవమానకరమైన వ్యవహారంపై కూడా ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి.(8): స్థానిక రాజకీయ ప్రభావాలకు అతీతంగా, ఈ మొత్తం వ్యవహారంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి మాకు న్యాయం చేయాలి.(9): నల్లగొండ బీసీ జేఏసీ తరపున కూడా మా కుటుంబానికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.ముఖ్యంగా, నాకు లేదా నా భర్తకు, మా పిల్లలకు ఏదైనా హాని జరిగితే, మేము ఇప్పటికే అధికారులకు తెలియజేసిన బెదిరింపులు మరియు వివాదాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, డీజీపీ గారు ఈ విషయాన్ని అత్యంత సున్నితమైన అంశంగా పరిగణించి, ఉన్నతస్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, మాకు తగిన రక్షణ కల్పించి, న్యాయం చేయాలని మనవి.విన్నపదారులు:గంధం జ్యోతిభర్త: గంధం అశోక్ యాదవ్గ్రామం: ఊటుకూరుమండలం: శాలిగౌరారంజిల్లా: నల్లగొండ, తెలంగాణఈ రూపంలో ఆరోపణలను “నా ఆరోపణ”, “మా ఆరోపణ”, “విచారణ జరిపించాలని” అనే విధంగా ఉంచాను. దీనివల్ల ఫిర్యాదులో వాస్తవ నిర్ధారణకు అవకాశం ఉండి, సంబంధిత అధికారులను విచారణ కోరే విధానం స్పష్టంగా ఉంటుంది.

నర్సింహా పురం గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

వికసిత్ గ్రామపంచాయతీ ప్రత్యేక గ్రామసభ లో పలు తీర్మానాలు ఏకగ్రీవం

మునగాల అక్టోబర్ 2 (మీడియా టుడే-:)

నరసింహపురం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి తదుపరి జరిగిన వికసిత్ గ్రామపంచాయతీ ప్రత్యేక ప్రణాళిక గ్రామసభను. నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సిద్ధం చాలన్నా. పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలుగా మారాలన్న. గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని. అదేవిధంగా .. దేశం అభివృద్ధిలో ముందుండాలన్న .. ముందు గ్రామస్థాయిలో అభివృద్ధి చెందాలని అలాగే గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు రావాలని కోరారు. ప్రస్తుతం. ఎలినీనో. ప్రభావంతో వర్షాలు సరిగా లేక రైతులు .. సరైన పంటల వేయక. గ్రామాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సరైన ఉపాధి లేక. ఇబ్బంది పడుతున్న. నేపథ్యంలో. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. వి బి జి రామ్ జి పథకంతో జలసిరి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని. ముఖ్యంగా ప్రతి ఇంటికి. ఇంకుడు గుంత అలాగే పొలానికి. పంట కుంట గ్రామానికి ఊట కుంట. ఇలా 375 రకాల పనులను చేపట్టి. గ్రామంలో. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి. జాను ఏడాదికి 125 రోజులు చొప్పున రెండు సంవత్సరాలకు గాను250 రోజులు పని కల్పించే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తామని. అందుకు తగినట్లుగా గ్రామంలో రైతుల సహకారంతో. అందరికీ పని కల్పిస్తామని అన్నారు ఈ సందర్భంగా గ్రామంలో వారి సొంత. భూములలో వ్యవసాయ బావులు మరియు ఫారం పాండ్లు .. చేపల చెరువులు. తీసుకోవడానికి ముందుకు వచ్చిన రైతులకు. సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్. వార్డు సభ్యులు. షేక్ అజీజ్ మియా పచ్చిపాల అశ్విని వీరబోయిన నరేష్ మీసాల బిక్షం. పంచాయతీ కార్యదర్శి. మరియు సన్మానం పొందిన రైతులు. బొమ్మ వెంకటేశ్వర్లు వీరబోయిన వెంకన్న. గుండు కరుణాకర్. పెద్దలు కేసగాని వెంకన్న రేపూరి బాబు వినోద్. వీరస్వామి. అధిక సంఖ్యలో మహిళలు యువత రైతులు అంగన్వాడీ.గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు



గద్వాల జిల్లా జూనియర్ బాలికల కబడి సెలక్షన్స్‌లో రాష్ట్రస్థాయికి 14 మంది ఎంపిక



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరా (అక్టోబర్ 02)

జోగులాంబ గద్వాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్వాల ఇండోర్ స్టేడియంలో జూనియర్ బాలికల కబడ్డీ జిల్లా స్థాయి సెలక్షన్స్ ట్రయల్స్ నిర్వహించారు. కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు డికె.స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 70 మంది కబడ్డీ క్రీడాకారిణులు పాల్గొన్నారు.ఇందులో 14 మంది ఎంపిక కాగా ఎంపికైన క్రీడా కారిణులు అక్టోబర్ 10 నుంచి 12వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో జోగులాంబ గద్వాల జిల్లా తరఫున పాల్గొననున్నారు.ఈ సెలక్షన్స్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు క్రీడాకారిణులను ఉద్దేశించి మాట్లాడుతూ.రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జోగులాంబ గద్వాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించేందుకు పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరమని సూచించారు.జిల్లా వ్యాప్తంగా సెలక్షన్స్‌కు హాజరైన క్రీడాకారిణులకు డికె. స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో భోజనం, ఇతర అవసరమైన వసతులు కల్పించారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కబడ్డీ అసోసియేషన్ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండోర్ స్టేడియం ఇన్‌చార్జ్ బషీర్, పీడీ, కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కబడ్డీ నర్సింహా, ట్రెజరర్ చందు, హేమవతి, పీడీలు కె. స్రవంతి, అరుణతార, రాధ, శివాని, దీప్తి, పీఈటీలు, ఈసీ మెంబర్ వెంకటన్న, సీఎం జిమ్ పాషా, సీనియర్ క్రీడాకారులు రాము, కేఆర్, మహేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం రోడ్డెక్కిన వర్కింగ్ జర్నలిస్టులు

క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి - పోస్ట్‌కార్డులతో ప్రభుత్వానికి విజ్ఞప్తి

జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబరు 02:

అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేసి, వారికి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యు డబ్ల్యూ జె హెచ్ -143) తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించారు జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట జర్నలిస్టులకు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని నినాదాలు చేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబాల వైద్య అవసరాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు సిరిసిల్ల హెడ్ పోస్టాఫీసుకు చేరుకుని ప్రత్యేకంగా పోస్ట్‌కార్డులపై తమ డిమాండ్‌ను వ్యక్తపరిచారు. “అర్హులైన జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి” అనే ప్రధాన డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపించారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి నగదు చెల్లింపులు లేకుండా ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందే విధంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డు సదుపాయాన్ని త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య భద్రత అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకో వాలని, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ అంశాలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, అనిల్ రావు, పరశురాం, కంటాల విజయ్,పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రఘువీర్, మల్లిక్,కాశీ, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ,ఫహద్ పాషా,ఇమ్రాన్,నయీం, బాలరాజు, బాబు,సలీం, నాగరాజు, అస్లాం, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.



దళితులపై అగ్రవర్ణ పెత్తందార్ల దాడులను అరికట్టాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ

ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ



భూపాలపల్లి/టేకుమట్ల మీడియా టుడే అక్టోబర్ 2

టేకుమట్ల మండలం కుందన పెల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగలు గత 30 సంవత్సరాలుగా అసైన్డ్ ల్యాండ్ భూములను దున్నుకొని జీవనం సాగిస్తున్నారు దాన్ని జీర్ణించుకోలేని కొంతమంది అగ్రవర్ణాలు ఎస్సీ మాదిగలు దున్నుతున్నటువంటి భూమి పైకి ఎడ్ల నా గండ్లు గట్టి వారు వేసుకున్నటువంటి పంటను నష్టం చేయడం జరిగింది . అంతేకాకుండా వారు ఇదెక్కడి అన్యాయమని అడగగా వారిని కులం పేరుతో దూషిస్తూ వారిపై చేతులతో నెట్టి వేయడం జరిగింది దీనికి కారకులైన అగ్రవర్ణాలను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎంఆర్పిఎస్ పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నాం అదేవిధంగా కుందన పెల్లి గ్రామానికి చెందిన అసైన్ ల్యాండ్ భూమి గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో దళితులకు ఇచ్చిందని అట్టి భూమిని దళితులకే చెందే విధంగా స్థానిక ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి మచ్చ పైడి మాదిగ,అరకొండ రాజయ్య,ప్రారంద రాజు మాడుగుల రాజకొరయ్య, అరకొండ సదయ్య, నక్క స్వరూప, మాడుగుల కొమురమ్మ, మాడుగుల ప్రకాష్, చింతల స్వరూప, మాడుగుల శంకర్, మాడుగుల స్వామి తదితరులు పాల్గొన్నారు

గాంధీ జయంతి సందర్భంగా మహమ్మదాపూర్ గ్రామంలో శ్రమదాన కార్యక్రమం



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి పిలుపుమేరకు గాంధీ జయంతి సందర్భంగా మహమ్మదాపూర్ గ్రామంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మామిడి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని గ్రామ వార్డులో చేపట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లాల తిరుమల ఉపసర్పంచ్ కత్తుల సాంబరాజు వార్డు సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించారు

సఫాయి కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా బాండ్ల పంపిణీ



కోదాడ,అక్టోబర్ 2 (మీడియా టుడే)–:

కోదాడ మండల పరిధిలో దోరకుంట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా బాండ్లను ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాలకి సురేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రమాద సమయంలో కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు బీమా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు

సోషలిస్ట్ ఫోరం అధ్యక్షుడు ఆకుల సుభాష్


భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 2

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సోషల్ జస్టిస్ పోరం అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలో జరిగాయి.జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు దామెరుప్పుల మధు స్వామి,జిల్లా కార్యదర్శి ముత్తోజు వేణ చారి, కోశాధికారి పసునూటి శంకర్ ,జిల్లా నాయకులు కుక్కముడి బాబు, మామిడి నటరాజ్ లతో కలిసి ముందుగా విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఆకుల సుభాష్ ముదిరాజ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ శాంతి అహింస వాది అహింసయే ఆయుధంగా సత్యమే గెలుపుగా తను నడచిన శాంతి మార్గం యావత్ భారతవానికి ఒక స్ఫూర్తి దాయకమని వారన్నారు.మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 02గుజరాత్ లోని పోరంబంధర్ లో జన్మించారని వీరు స్వతంత్ర పోరాటంలో ముఖ్యభూమిక పోషించి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారని అన్నారు.

తేనెటీగల దాడిలో వ్యవసాయ కూలీలకు అస్వస్థత

బాధితులకు 108 సిబ్బంది పైలట్ నాగరాజు, ఈ ఎం టి ప్రవీణ్ ప్రథమ చికిత్స..

నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ పాలడుగుల రవి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 2

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండా గ్రామానికి చెందిన కొంతమంది వ్యవసాయ కూలీలపై తేనెటీగలు దాడి చేయడంతో వారు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటీ ప్రవీణ్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. తేనెటీగల దాడికి గురైన వారికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితులను 108 అంబులెన్స్‌లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గుడిబండలో ప్రత్యేక గ్రామ సభ

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

గుడిబండ, అక్టోబర్ 2 (మీడియా టుడే)–:

కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామపంచాయతీ లో ప్రత్యేక గ్రామ సభతో పాటు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య అధ్యక్షతన, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామ సభలో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలశ్రీ కార్యక్రమం, వీజీపీ రాంజీ పథకం, బాలల హక్కులు, తాగునీటి సమస్యలు, ఉపాధి హామీ పనులు, రేషన్ కార్డుల సమస్యలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర అంశాలపై చర్చించి, ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ గ్రామ సభలకు హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని సర్పంచ్ మందుల నాగయ్య కోరారు.

బెస్ట్ సేవా సొసైటి ఆధ్వర్యంలో ఘనంగా 157 గాంధీ జయంతి వేడుకలు

సామాజిక సేవా కార్యక్రమాలే గాంధీజీకి నిజమైన నివాళులు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 02: రామన్నపేట,ప్రతినిధి

మహాత్మా గాంధీజీకి మనం అర్పించే సామాజిక సేవా కార్యక్రమాలే నిజమైన నివాళులు అని బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో బెస్ట్ సేవా సొసైటీ ఫౌండర్ బుక్కా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీజీ157 వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్, గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి తదితరులతో కలిసి మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు,దుప్పట్లు పంపిణీ, పండ్ల పంపిణీ చేశారు.హై స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బహుముఖ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు.అనంతరం గ్రామ సర్పంచ్,పాలక వర్గానికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బుక్కా ఈశ్వరయ్య మాట్లాడుతూ 2016లో స్థాపించిన బెస్ట్ సేవా సొసైటీ ద్వారా పలు ప్రాంతాలలో అన్ని వర్గాలకు విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమాలకు, అనాధ పిల్లలకు పలు రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. కక్కిరేణి పాఠశాలలకు ప్రొజెక్టర్,వాటర్ ప్లాంట్ , ఎల్ఈడి టీవీ,డ్రైరీలు స్కూల్ బ్యాగులు, భోజనం ప్లేట్లు, స్టేషనరీ, ఆట వస్తువులు రక్షాబంధన్,జ్యూట్ బ్యాగులు,పోలీస్ ఉద్యోగం పొందిన యువకులకు చిరు సత్కారం కూడ చేశామని వృద్ధులకు రెండు పర్యాయములు చేతి కర్రలు,దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. మహాత్ముని జయంతి పురస్కరించుకొని పలు బహుముఖ కార్యక్రమాలు నిర్వహించమన్నారు. తోట వేణుగోపాల రావు, శ్రీదేవి,అల్లాని జ్యోతి, కుక్కడపు నరేష్, ఉప్పల రామకృష్ణల సహకారాలతో వేముల సైదులు,మిర్యాల రామకృష్ణ కృషి కూడ కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నడిగోటి పాండు,సోమనబోయిన ఆదినారాయణ, దాచేపల్లి ఈశ్వరయ్య, మల్లయ్య, రవిందర్, దేవేందర్,రంగాశీను దాచెపల్లి వెంకన్న, దాచెపల్లి శీను,వార్డు సభ్యులు కోళ్ల సుమలత,కన్నెబోయిన మంగమ్మ, బుర్ర వెన్నెల, బుర్ర నాగేష్, వంగాల అవినాష్,నూకల యాదయ్య,భాషకర్ల నరేందర్ రెడ్డి,గ్రామ వృద్ధులు,యువకులు, విద్యార్థులు,సేవా సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

జిల్లా అటవీ శాఖ అధికారిని బాలమణి -జిల్లాలో ప్రారంభమైన జాతీయ వన్యప్రాణి వారోత్సవం

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్02(మీడియా టుడే):

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారిని బాలమణి తెలిపారు. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నుండి గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీకి ఆసిఫాబాద్ ఎఫ్ ఆర్ ఓ గోవింద్ చంద్ సర్దార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల్లో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో 1955 నుండి నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా వారం రోజులపాటు అంటే ఈ నెల 8వ తారీకు వరకు జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వన్యప్రాణులతో వాతావరణ సమతౌల్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల సహాయ సహకారాలు ఉన్నప్పుడే జంతువుల సంరక్షణ సాధ్యమవుతుందన్నారు. గతంతో పోలిస్తే వన్యప్రాణుల జనాభా కొంత పెరిగిందని మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని ప్రజలకు వన్యప్రాణి వారోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ఝాన్సీ రాణి, సెక్షన్ అధికారులు మహేందర్, సాయి, మల్లయ్య, సతీష్, గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాల పిడి మీనా రెడ్డి, బీట్ అధికారులు విద్యార్థులు



పాల్గొన్నారు.

అంగన్ మిలన్ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహణ

అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బందికి ఘన సన్మానం



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 02 న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల ప్రజా సేవను పురస్కరించుకుని రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్ మిలన్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్‌లో ఉన్న వివిధ అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన టీచర్లు, వర్కింగ్ స్టాఫ్‌ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. చిన్నారుల సంరక్షణ, విద్య, పోషణతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఇన్‌చార్జ్, రాష్ట్ర నాయకులు శ్రీ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తించి వారిని సత్కరించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు విజయలక్ష్మి రాజు, శ్వేత, మమత, ప్రధాన కార్యదర్శులు సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు సుల ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ నాయకులు సోమేశ్వర్, మాజీ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కేసర హరినాథ్ రెడ్డి, గౌరీ శంకర్, మేకల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే సీనియర్ నాయకులు గడ్డం జగన్, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, కృష్ణ, ఎడ్ల మల్లేష్ యాదవ్, మల్లికార్జున్, ఉదయ్, వంటేరు నరసింహ రెడ్డి, తులసి వెంకటేశ్వర్లు, నిఖిల్ సింగ్, మల్లారెడ్డి, రవీందర్, ఆంజనేయులు ప్రసాద్, కృష్ణ, ఆనంద్, లింగస్వామి, శ్రీను, అంజయ్య, నరసింహ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అంగన్‌వాడీ సిబ్బందిని సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమంగా అంగన్ మిలన్ సేవా కార్యక్రమం కొనసాగిందని నిర్వాహకులు తెలిపారు.

వికలాంగులకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నడిచే అన్ని ఆర్టిసి బస్సుల్లో వికలాంగుల పాసులు అనుమతించాలి

అక్టోబర్ 8న ఆర్టిసి బస్సు భవన్ ముందు ధర్నా

పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 02:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం నిదాన పెల్లి గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు అక్టోబర్ 8న ఆర్టిసి బస్సు భవన్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పోస్టర్ ను వారు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టిసి బస్సులలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 34 నెలలు పూర్తి అవుతున్న హామీని అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికే మహిళా వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలులో ఉందని కేవలం పురుషులకు మాత్రమే అమలు చేయాల్సి ఉందని అన్నారు.జిల్లా స్థాయిలో డీలక్స్ బస్సుల్లో వికలాంగుల రాయితీ పాసులను అనుమతిస్తున్నారని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నడిచే ఎక్స్ ప్రెస్, డీలక్స్ బస్సుల్లో మాత్రం వికలాంగుల పాసులను అనుమతించడం లేదని అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆర్డినరీ బస్సుల తక్కువ సంఖ్యలో తిరుగుతున్నాయని అలాంటప్పుడు వికలాంగులకు ఎలా ఉపయోగపడుతుందని అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నడిచే అన్ని రకాల బస్సుల్లో వికలాంగుల పాసులు అనుమతించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు కోసం 34 నెలల నుండి వికలాంగులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఆర్టిసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని,గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నడిచే అన్ని రకాల ఆర్టిసి బస్సుల్లో వికలాంగుల పాసులు అనుమతించాలని అక్టోబర్ 8న హైదరాబాద్ లోని బస్సు భవన్ ముందు జరిగే ధర్నాలో జిల్లా వ్యాప్తంగా వికలాంగుల పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిదాన పెల్లి గ్రామ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి భాష బోయిన యాదయ్య, ఉపాధ్యక్షులు భాష బోయిన ప్రభుదాస్,చల్ల నాగార్జున,వంగాల రాజు, వీరమ్మల్ల శీను,వర్ధాల స్వామి, నారపాక శ్యామసుందర్‌ఆగుల లచ్చమ్మ,వి.జానమ్మ,ఏ, లక్ష్మయ్య,వి.పద్మ తదితరు పాల్గొన్నారు.

గాంధీ మార్గమే ఆదర్శం

కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో మహాత్ముడి విగ్రహావిష్కరణ

సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను ఆచరించాలని మంత్రుల పిలుపు

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధిఅక్టోబర్ 02

జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం గాంధీజీ సాగించిన పోరాటాన్ని, ఆయన అనుసరించిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ సిద్ధాంతాలను స్మరించుకున్నారు.గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రులు పేర్కొన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో పయనిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ దేశానికి అందించిన విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వట్టిపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు



జగదేవ్‌పూర్, అక్టోబర్ 2 (మీడియా టుడే):

జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో చింతల విద్యాధర్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను గాంధీజీ చూపించారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత రాజేందర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,మునీర్, అమరేందర్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

బాల్యవివాహాలు లేని గ్రామంగా గణపురం ను తీర్చిదిద్దాలి

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్జీ ఓ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల - గాంధీజీ చెప్పిన మాట

దేశములో మహిళ అర్ధరాత్రి ఎలాంటి భయం లేకుండా రోడ్డుపై స్వేచ్ఛగా నడిచి నప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అన్నారు



భూపాలపల్లి / గణపురం మీడియా టుడే అక్టోబర్ 2

గణపురం మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2న గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, మహిళలు, చిన్నారుల భద్రత, బాలల హక్కులు తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ -- షేర్ ఎన్జీఓ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల మాట్లాడుతూ, గాంధీజీ కలలు కన్నా కలలు కలగానే మిగిలిపోతున్నాయి మహిళలు, బాలికలు అర్ధరాత్రి సమయంలోనూ ఎలాంటి భయం లేకుండా రోడ్లపై స్వేచ్ఛగా నడిచినప్పుడే దేశానికి నిజానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్లు లెక్క అని అన్నారు. మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.బాల్యవివాహాలు లేని గ్రామంగా ఘన్పూర్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ఇందుకోసం బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి, బాల్యవివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్కూరి రాధ శ్రీనివాస్ ఎంపీడీవో, శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి శనిగరపు నవీన్,ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ , వాడు సభ్యులు తిక్కా సంపత్, అనిల్, దూడపాక గీత పసునూటి సౌమ్య జె ఆర్ సి కమ్యూనిటీ సోషల్ మోబిలైజర్ ఆలూరి స్వప్న గ్రామస్తులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి

తొర్రూరు, అక్టోబర్ 2 (మీడియా టుడే)

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణలక్ష్మి పథకాన్ని అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 2014 అక్టోబర్ 2న ప్రారంభించారు. ఈ పథకం ప్రారంభమై 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి మండల కౌన్సిలర్లు, మహిళా నాయకురాళ్లు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.పేద కుటుంబాల్లో పెళ్లి భారాన్ని తగ్గించిన పథకం.కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ, పేద తల్లిదండ్రులకు పెళ్లి ఖర్చుల విషయంలో భరోసా కల్పించింది. 18 సంవత్సరాలు నిండిన అర్హత కలిగిన యువతులకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందించే విధంగా ఈ పథకం అమలు చేయబడుతోంది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందించడంతో పాటు ఆడబిడ్డల వివాహాలను గౌరవప్రదంగా నిర్వహించుకునేందుకు తోడ్పడిందని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం, ఆడబిడ్డల గౌరవం కోసం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాల్లో కళ్యాణలక్ష్మి ఒక ముఖ్యమైన పథకంగా నిలిచిందన్నారు.కేసీఆర్ హయాంలో ప్రారంభమైన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని, ఆడబిడ్డల తల్లిదండ్రులకు కళ్యాణలక్ష్మి



పథకం ఒక ఆర్థిక అండగా నిలిచిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల ముఖ్య నాయకులు కౌన్సిలర్లు, మహిళా నాయకురాళ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు గ్రామసభలో అభివృద్ధి పనుల గుర్తింపు



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వేలేరు,అక్టోబర్ 02

వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో వి.బి.జి. రామ్‌జీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభను సర్పంచ్ బిల్లా యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ గ్రామసభకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ అభివృద్ధి పనులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి,ఏపీవో విజయ మాట్లాడుతూ వి.బి.జి. రామ్‌జీ పథకం ద్వారా గ్రామంలో వ్యక్తిగత,సామూహిక అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహిళా సంఘాల భవనాలు,అంగన్‌వాడీ భవనాల నిర్మాణంతో పాటు గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రధానంగా కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. నూతన ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డుల కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి జాబ్‌కార్డులు మంజూరు చేస్తామని వెల్లడించారు. వి.బి.జి. రామ్‌జీ పథకం కింద ప్రభుత్వం 375 పనులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో గ్రామాల అభివృద్ధికి ఈ పథకం దోహదపడుతుందని, ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ గ్రామసభకు సుమారు 600 మంది గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఉప సర్పంచ్ శ్రీకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ, పీఆర్ ఏఈ రూపవతి, ఏఓ కవిత, పోలీస్ శాఖకు చెందిన బాబు,విద్యుత్ శాఖ అధికారి వెంకట్రాంరెడ్డి, రెవెన్యూ శాఖ అధికారులు, విద్యాశాఖ సత్యం, పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారి డాక్టర్ మేఘన, మహిళా సంఘాల ప్రతినిధులు,శిశు సంక్షేమ శాఖ,బ్యాంకు ప్రతినిధులు,వార్డు సభ్యులు సంధ్య, పర్వీన్, ప్రశాంత్, లక్ష్మీనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు, తొలిముద్ద' దోహదం,

కల్వకుర్తిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 02

చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తొలిముద్ద' కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు హరిజనవాడ కాలనీలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, డీఆర్ఓ పాండుతో కలిసి ఎంపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తొలిరోజు అంగన్వాడీ చిన్నారులకు కిచిడీ, ఉప్మా, ఉడకబెట్టిన గుడ్లను అందించారు. చిన్నారులకు రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలను అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. చిన్నారుల పోషణ అనేది భవిష్యత్ తరాల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశమన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పోషకాహార కార్యక్రమాలు ప్రతి అర్హులైన చిన్నారికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీల నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం కార్యక్రమాలను అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీ సందర్భంగా తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.... పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కార్యక్రమం పూర్తి ప్రయోజనం అందేలా స్థానికంగా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై తల్లిదండ్రుల్లో కూడా అవగాహన పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించే కేంద్రాలుగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ... 'తొలిముద్ద' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందించే ఆహారం నాణ్యత, పరిమాణం, మెనూ అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పంపిణీ ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, పోషక స్థాయిని గుర్తిస్తూ అవసరమైన సేవలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారులకు ఇంటి వద్ద కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ ల్లో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



టిఎన్జిఓఎస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



కోదాడ, అక్టోబర్ 02 (మీడియా టుడే)–:

జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం కోదాడ టిఎన్జిఓఎస్ యూనిట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అలాగే లాల్ బహదూర్ శాస్త్రి దేశ సేవ, నిజాయితీ, నిరాడంబరత, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి కోసం వారు చూపిన మార్గదర్శకత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జిఓఎస్ కోదాడ యూనిట్ అధ్యక్షులు జి చిరంజీవి, సెక్రటరీ పొలంపల్లి వెంకట్ నాగేష్, ట్రెజరర్ మట్టపల్లి మహేష్, వైస్ ప్రెసిడెంట్ గంటెపొంగు విక్రమ్, ఉపాధ్యక్షురాలు రమాదేవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం స్రవంతి, వార్డెన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సిహెచ్ పద్మ, మహేశ్వరి, ఏఈవో, టిఎన్జిఓఎస్ హుజూర్‌నగర్ మాజీ అధ్యక్షులు అశోక్, చైతన్య, బాలాజీ, కొండపల్లి క్రాంతి, పులి శ్రీనివాస్ తదితర టిఎన్జిఓఎస్ సీనియర్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను స్మరించుకుంటూ, వారి సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.

జాతీయ సెలవు దినమైన గాంధీ జయంతి రోజున పాఠశాల నిర్వహణపై విచారణ జరపాలి

శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 02

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం రోజు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న జాతీయ సెలవు దినం ఉన్నప్పటికీ, నిబంధనలను ఉల్లంఘిస్తూ శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తరగతులు నిర్వహించడంపై ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు సుద్దాల సాయికుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ నాయకుల జయంతి రోజున విద్యార్థులకు సెలవు ఇవ్వకుండా పాఠశాలను నిర్వహించడం సరైన పద్ధతి కాదని అన్నారు. జాతీయ పండుగలు, మహనీయుల జయంతుల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వ నిబంధనలు, విద్యాశాఖ ఆదేశాలను ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లు వచ్చిన ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చట్టప్రకారం తగిన చర్యలు



తీసుకోవాలని కోరారు.కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతగా భావించాలని, విద్యార్థులపై అనవసరమైన ఒత్తిడిని తగ్గించాలని సూచించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

దుగ్గొండిలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

1,178 మందికి కంటి పరీక్షలు.. 93 మందికి ఉచిత ఆపరేషన్లు



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 2

దుగ్గొండి మండలం గిర్నిబావిలోని కనిష్క ఫంక్షన్ హాల్‌లో జనతా ట్రస్ట్ చైర్మన్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా ట్రస్ట్, బంధన్ హాస్పిటల్స్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం, 4వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.శంకర కంటి ఆసుపత్రి వైద్యులు 1,178 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 93 మందిని ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. బంధన్ హాస్పిటల్స్‌కు చెందిన 12 మంది నిపుణులైన వైద్యులు 900 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అరూర్ గ్రామంలో గాంధీ జయంతి, గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ : సుక్క ముత్యాలు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 02



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు. అనంతరం గ్రామసభ నిర్వహించి సర్పంచ్ మాట్లాడుతూ వి బి జి-రామ్ - జి, గ్రామ అభివృద్ధి పనుల గురించి ప్రజలతో చర్చించి పలు సమస్యలను అడిగి తెలుసుకుని గ్రామ అభివృద్ధి ముఖ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి , అరూర్ సామాజిక కార్యకర్త చిలకమర్రి విష్ణుమూర్తి, గ్రామ ఉపసర్పంచి గుడ్డిటి సత్యం, వార్డ్ మెంబర్లు, రేఖ మత్స్యగిరి, కసర బోయిన మత్స్యగిరి, బాసాని శ్రీనివాస్, ఆవుల బిక్షపతి, వేముల అనిల్, వెలిమినేటి సంతోష్, సుంకి ఆనంద్, బోగారం రామదాసు, ఎండి సుల్తాన్, ఎంపీఓ. వై, ప్రేమలత , గ్రామ కార్యదర్శి లాల్ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ డా. మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ ఇందిరా, అంగన్వాడీ టీచర్లు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అధిక లోడుతో నడిరోడ్డుపై వెళ్లే గ్రానైట్ లారీలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్

ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 2



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోని గ్రానైట్ క్యారీలు, నుంచి అధిక లోడుతో నడిరోడ్డు పైకి వెళ్లిన గ్రానైట్ లారీలపై సమస్య తీవ్రంగా ఉంది. సైదాపూర్ ప్రాంతంలోని గ్రానైట్ లారీలు రాకపోకల వల్ల ఎదుర అవుతున్న ప్రధాన సమస్యలపై గ్రామస్తుల ఆగ్రహం లారీల అడ్డుగింత సైదాపూర్,ఘన పూర్, ఆకునూర్, జాగిరిపల్లి దాని పరిసరాల గ్రామాల్లో అర్ధరాత్రి వెళ్లాలో కూడా నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో గ్రానైట్ లారీలు నడుపుతుండటంతో గ్రామస్తులు రోడ్డుపైకి వచ్చి లారీలను అడ్డుకుంటున్నారు. రోడ్డు గుంతలు భారీగా గ్రానైట్ రాళ్లను మోసుకెళ్తున్న ఈ లారీలను వల్ల గ్రామ రోడ్డును పూర్తిగా గుంతల మాయంగా మారి రాకపోకలకు వీల్లేకుండా పాడవుతున్నాయి. ప్రమాదాల భయంగా నడిరోడ్డు పైకి అతివేగంతో ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా గ్రానైట్ భారీగా రాళ్లను తరలించడం వల్ల స్థానికులు, ద్విచక్ర వాహన దారులు తీవ్రంగా భయాందోళనకు గురవుతున్నారు. క్యారీ నిర్వాహకులకు కోట్లాది రూపాయలు గడుస్తున్నప్పటికీ, దెబ్బతిన్న రహదారులను కనీసం మరమ్మత్తులు చేయడం లేదని, దీనిపై అధికారులు, ప్రజా ప్రతినిధులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గాంధీ ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి

- మాజీ మంత్రి కొండా సురేఖ



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్,అక్టోబర్ 02:

సత్యం,అహింస నినాదాలతో స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ గొప్ప దార్శనికుడని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ పోస్ట్ ఆఫీస్ స్టేషన్ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి కొండా సురేఖ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని నవభారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సత్యం, అహింస, శాంతి, సామరస్యాలను ఆయుధాలుగా చేసుకుని గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు.గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని, సమాజంలో శాంతి, సోదరభావం, సామాజిక సమానత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని కొండా సురేఖ పేర్కొన్నారు.

చీకటాయిపాలెం గ్రామంలో గ్రామసభ

ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి రేవంత్..

గ్రామంలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చ...

తొర్రూరు, అక్టోబర్ 2 (మీడియా టుడే)

మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు మండలం,చీకటాయపాలెం గ్రామంలో శుక్రవారం గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామసభకు జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు. వి బి జి రామ్ జి పథకాన్ని సంబంధించి గ్రామసభలో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులపై ప్రజలు తమ అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారం చూపాల్సిన అవసరాన్ని పలువురు గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థుల నుంచి సమస్యలు, సూచనలు స్వీకరించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామసభ ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని అధికారులు తెలిపారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి , ఉప సర్పంచ్ పోడకంటి సరస్వతి శేఖర్, జిపి కార్యదర్శి కృష్ణ స్వామి,వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. గ్రామసభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు.

రు.2.47 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం స్వాహా

- ఐదుగురిపై కేసు నమోదు

తోర్రూరు,అక్టోబర్ 2 (మీడియా టుడే)




మండలం లోని మటేడు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్లులో ప్రభుత్వ ధాన్యం నిల్వలపై విజిలెన్స్, సివిల్ సప్లయ్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. భౌతిక తనిఖీలో 2022-23 సం.కి సంబంధించిన రికార్డుల ప్రకారం మిల్లులో ఉండాల్సిన 1,011.880 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం అందుబాటులో లేదని నిర్ధారించారు. దీని విలువ రూ.2,47,09,098/-గా తేలింది.ఈ మేరకు టీజీఎస్సీఎస్సీఎల్ జిల్లా మేనేజర్ ఫిర్యాదు చేయగా, శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్లు ప్రొప్రైటర్ బొల్లం వెంకన్నతో పాటు బాగా స్వాములు ఐనా బొల్లం కొమురెల్లి, మహంకాళి రమేష్, తాటికొండ వెంకన్న, ఎక్కటి కృష్ణారెడ్డిలపై కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తోర్రూరు డి.ఎస్.పి కృష్ణ కిశోర్ తెలిపారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగానికి సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం

-13వసారి రక్తదానం

రాయికల్-మీడియా టుడే- అక్టోబర్ 2:



రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ 13వసారి రక్తదానం చేశారు. కథలాపూర్ మండలం ఊట్పల్లికి చెందిన తొగరి రాధ అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. శుక్రవారం ఆమెకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తకణాలు అవసరమని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించగా.... కడకుంట్ల జగదీశ్వర్ స్పందించి భారతి బ్లడ్ బ్యాంక్‌లో రక్తకణాలు దానం చేశారు. అపోహలు విడి..రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చని జగదీశ్వర్ అన్నారు. అత్యవసర సమయంలో 13వసారి రక్తదానం చేసిన జగదీశ్వర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక





రాయికల్-మీడియా టుడే- అక్టోబర్ 2:

రాయికల్ మండలం రామాజీపేట రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షునిగా బేతి మల్లారెడ్డి, ఉపాధ్యక్షునిగా అంబల్ల రాము రెడ్డి, కోశాధికారిగా అయిండ్లేని భరత్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా అంబల్ల శివకుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అంబల్ల భూమా రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఇద్దం తిరుపతి రెడ్డి, సూర విజయ రెడ్డి, ఇద్దం సుధీర్ రెడ్డి, అంబల్ల అర్జున్ రెడ్డి, బేతి మల్లారెడ్డి, గుజ్జుల కిరణ్ రెడ్డి, బేతి జగతి రెడ్డి, అంబల్ల రాజురెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బేతి మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ మిలన్ సేవ కార్యక్రమం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 2:


రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం పిఎం నరేంద్ర మోదీ జన్మదినోత్సవాలను పురస్కరించుకొని సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా అంగన్ మిలన్ సేవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నియజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి అంగన్‌వాడీ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, సర్పంచ్ నిరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జిల్లా మహిళా మోర్చా కోశాధికారి గొడ్డండ్ల అనితా, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బద్ధం సుజాత , ప్రధానకార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్, ఏనుగు రవీందర్ రెడ్డి, మండల కార్యదర్శి సుంకిసాల సత్యం, పాక్స్ చైర్మన్ మహిపతి రెడ్డి, బూత్ అధ్యక్షులు అంజి, రవికిరణ్, ఉట్నూర్ నరేష్, గడ్డం సంజీవ్, సాయికుమార్, కుంట రమేష్ రెడ్డి, కార్యదర్శి రాజేష్, వీడీసీ చైర్మెన్ లింబద్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధేయ మార్గం ఆదర్శం.. అనుసరణీయం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 2:

సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి మహాత్మా గాంధీ చూపిన విలువలు నేటి సమాజానికి ఆదర్శప్రాయమైనవి. ప్రతి ఒక్కరూ గాంధేయ మార్గాన్ని అనుసరిస్తే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటాయని పలువురు అన్నారు. రాయికల్ పట్టణంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో...వైశ్య సంఘం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో....మండలంలోని భూపతిపూర్, మైతాపూర్ లలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మైతాపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చూపిన మార్గంలో నడవలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 2

మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకొని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇస్లాపత్ దేవన్, పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుందర్, వెంకీ యాదవ్, పరమేశ్వరి, ప్రేమ్ కుమార్, కౌన్సిలర్లు పృథ్వి, స్వామి, సహదేవ్, అరుణ్ రావు, బొద్ధ రాజేష్, శ్రీనివాస్, శారద, చల్ల రేణుక, జంబోజు పద్మ, ఆఫీస్ హైమద్ పాల్గొన్నారు.అలాగే ఎన్ ఎస్ యు ఐ నాయకులు సురేష్, రాజు, నాగరాజు, విజయభాస్కర్, అఖిల్, సాయి, రత్నాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పృథ్వి, చరణ్, శివ, సహదేవ్, శారద, అశోక్ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.

కళ్యాణ లక్ష్మీ పథకానికి 12 ఏళ్ళు



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 2:

రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం కేసిఆర్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన కళ్యాణలక్ష్మి పథకం నేటికి 12సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ఎన్నో వస్తాయి, కానీ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మీ పథకం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, సర్పంచ్ గుమ్మడి సంతోష్ , నాయకులు సిరపురం గంగాధర్, బత్తిని నాగరాజు, కొయ్యాడి మహిపాల్ రెడ్డి, మారంపెల్లి సాయికుమార్, బత్తిని భూమయ్య, హరీష్ రావు, మండ రమేష్, చింతలపెల్లి గంగారెడ్డి, ఇద్దం సుధీర్, భుక్య శంకర్, దుంపల నర్సారెడ్డి, రమాపతి రావు, లాల్ చావ్లా రాజన్న, గాజెంగి నర్సయ్య, ఎనుగంటి రవి, ఎనుగంటి రాములు, దొంతి నాగరాజు, ఆదిరెడ్డి, రుక్కు బాయ్, స్వామిరెడ్డి, గంగ మల్లయ్య, సాగర్, గంగాధర్ రావు, సంతోష్ రావు, రాజేశ్వర్ రావు, మాల్యాల జలపతిరెడ్డి,వేముల మురళి, కంటే విష్ణు, రవి గౌడ్, నాగిరెడ్డి తిరుపతిరెడ్డి, గంగాధర్, కట్కం సాయి, దారవత్ శ్రీను, రమేష్, రజినీకాంత్, సురేష్, మహేందర్ యాదవ్, షాకీర్, సోహైల్, మంజూర్ ఖాన్, బొమ్మకంటి నవీన్, వినోద్, మహేష్, గడ్డం గంగారెడ్డి, నల్ల గంగారెడ్డి,నాగుల మహేష్, మ్యాకల రాజేశం, వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం

టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాదు అక్టోబర్ 02 (మీడియా టుడే ప్రతినిధి):

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి శాస్త్రి అందించిన సేవలను, ఆయన నిరాడంబర జీవన విధానాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.దేశ స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్ర పోషించిన లాల్ బహదూర్ శాస్త్రి, స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణంలోనూ కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రధానమంత్రిగా దేశాన్ని ముందుకు నడిపిస్తూ, ప్రజల సంక్షేమం, జాతీయ సమైక్యత, ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు."జై జవాన్, జై కిసాన్"అనే నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రతో పాటు, దేశ ఆహార భద్రతలో రైతుల ప్రాధాన్యతను శాస్త్రి ప్రపంచానికి చాటారని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ధైర్యం, నిజాయితీ, క్రమశిక్షణతో దేశానికి నాయకత్వం వహించిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.సాధారణ కుటుంబం నుంచి ఎదిగి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన శాస్త్రి, తన నిరాడంబరత, నిబద్ధత, దేశభక్తితో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గాంధేయ మార్గం ఆదర్శం, అనుసరణీయం

జయంతి వేడుకల్లో మేయర్



నిజామాబాదు అక్టోబర్ 02 (మీడియా టుడే ప్రతినిధి):

గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ లో గల మహాత్ముని విగ్రహానికి మేయర్ తో పాటు అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇరువురు జాతి నేతలు దేశానికి అందించిన సేవల గురించి కొనియాడారు. మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ దేశాభ్యున్నతికి, సమాజ హితానికి పాటుపడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఆయా సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

ఆర్టీసీ యూనియన్ ఎలక్షన్లలో బహుజన వర్కర్స్ యూనియన్ తరపున ప్రచారం

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు దండు వినోద్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 02

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సూచన మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మద్దతుతో ఆర్టీసీ కార్మికుల యూనియన్ ఎలక్షన్లలో పోటీ చేస్తున్న బహుజన వర్కర్స్ యూనియన్ కు శుక్రవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలో బహుజన వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు కుమార్ ఆధ్వర్యంలో జిల్లాకు విచ్చేసినటువంటి బృందానికి మద్దతుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో సిరిసిల్ల వేములవాడ డిపోలలో ప్రచారం నిర్వహించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ పాటు ప్రతినిధులు. ప్రచారం నిర్వహించారు . పార్టీ అధ్యక్షులు వినోద్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆర్టీసీని పాలించినటువంటి యూనియన్లు ముకుమ్మడిగా ఒక్కటై యూనియన్ ఆస్తులను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ముందుకు వస్తున్నటువంటి నేపథ్యంలో బహుజన వర్కర్స్ యూనియన్ ఒంటరిగా ముందుకు రావడం చాలా సంతోషం అని అన్నారు బహుజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇచ్చినటువంటి 26 హామీలను 6 నెలల లోపల నెరవేర్చకపోతే యూనియన్ రద్దు చేస్తామని తీన్మార్ మల్లన్న మాట ఇవ్వడం జరిగిందని ఆర్టీసీ డ్రైవర్ల సమస్యలు ఆర్టీసీ కండక్టర్ల సమస్యలు ఆర్టీసీ గ్యారేజీలో పనిచేస్తున్నటువంటి వారి యొక్క సమస్యలు అందరు కార్మికుల యొక్క సమస్యలను ఆరు నెలల లోపల నెరవేర్చడంతో పాటు బెనిఫిట్స్ విషయంలో , మీరు పని చేసే విషయంలో , సెలవుల విషయంలతోపాటు అన్ని రకాల సమస్యలకు సంబంధించి పూర్తి మేనిఫెస్టో ముందుకు వచ్చినటువంటి బహుజన వర్కర్స్ యూనియన్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కలికోట రేణుక కార్మిక విభాగం అధ్యక్షులు కోడూరు శ్రీహరి యువజన విభాగం అధ్యక్షులు లక్కం గణేష్ పట్టణ అధ్యక్షులు అర్కాల రమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి నరేందర్ సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ తో పాటు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

రోడ్డు ఊడుస్తున్న కార్మికుడిని ఢీకొట్టిన కారు

- అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌తో ప్రమాదం.. కార్మికుడికి తీవ్ర గాయాలు

- కుడికాలు, ఎడమ కాలి మడిమ, ముక్కు, తల వెనుక భాగంలో ఎముకలకు విరుగుళ్లు



మీడియా టుడే, నాచారం, అక్టోబర్ 2:

హబ్సిగూడ మెట్రో రైలు స్టేషన్ సమీపంలోని సీసీఎంబీ బస్‌స్టాప్ వద్ద రోడ్డు ఊడుస్తున్న పారిశుద్ధ్య కార్మికుడిని కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. దుర్గానగర్‌కు చెందిన చిదురాల యాకస్వామి ఎంఎంసీ ఎస్ఎఫ్ఏగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన వద్ద పనిచేసే నాగారం నరసింహ (47) అక్టోబర్ 2న ఉదయం 6 గంటల సమయంలో సీసీఎంబీ బస్‌స్టాప్ వద్ద రోడ్డు ఊడుస్తుండగా టీజీ08యూ-8135 నంబరు గల కారు ఢీకొట్టింది.కారు డ్రైవర్ సర్దార్ సిమర్జీత్ సింగ్ (33) అజాగ్రత్తగా, అతివేగంగా వాహనం నడపడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రమాదాన్ని గమనించిన తోటి కార్మికులు యాకస్వామికి సమాచారం అందించగా, ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని నరసింహను నాచారం ఈఎస్ఐ ఆస్పత్రికి తరలించారు.వైద్యులు పరీక్షించి నరసింహ కుడికాలు మోకాలి కింది భాగంలోని ఎముక, ఎడమ కాలి మడిమ ఎముక, ముక్కు ఎముక, తల వెనుక భాగంలోని ఎముకలకు విరుగుళ్లు అయినట్లు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం అనంతరం సనత్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రికి తరలించారు.బాధితుడి తరపున అందిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై నాచారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తును ఎస్ఐపీ బి. రామ మోహన్ నిర్వహిస్తున్నారు.

ఉప్పల్‌లో బెల్ట్ దుకాణాలపై ఎక్సైజ్ దాడులు

- రామంతాపూర్‌లో వరుస తనిఖీలు.. మూడు కేసులు నమోదు- - వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం సీసాలు స్వాధీనం

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 2:

ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు శుక్రవారం వరుస దాడులు నిర్వహించారు. రామంతాపూర్‌లోని దేవేందర్‌నగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో మూడు కేసులు నమోదు చేసి, వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

దేవేందర్‌నగర్‌లో తొలి కేసు: దేవేందర్‌నగర్‌లో ఉదయం 11.30 గంటలకు నిర్వహించిన దాడిలో ధీరావత్ కవిత (43)కు చెందిన కిరాణా దుకాణంలో మద్యం నిల్వలు గుర్తించారు. కింగ్‌ఫిషర్ స్ట్రాంగ్ బీర్ ఒకటి, మాన్షన్ హౌస్ 180 మి.లీ. సీసాలు 2, రాయల్ స్టాగ్ 4, ఇంపీరియల్ బ్లూ 8, ఆఫీసర్స్ ఛాయిస్ 180 మి.లీ. సీసాలు 2, ఆఫీసర్స్ ఛాయిస్ 90 మి.లీ. సీసాలు 20, మోర్ అండ్ మోర్ 180 మి.లీ. సీసాలు 12 స్వాధీనం చేసుకున్నారు.

ఇందిరానగర్‌లో రెండు కేసులు: ఇందిరానగర్‌లో మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించిన తనిఖీల్లో కొత్త రత్నమాల (50) వద్ద మద్యం నిల్వలను గుర్తించారు. మాన్షన్ హౌస్ 180 మి.లీ. సీసాలు 4, మెక్‌డోవెల్స్ నం.1 సీసాలు 12, కే కే విస్కీ సీసాలు 10, గుడ్‌డే ప్రెస్టీజ్ విస్కీ సీసాలు 38 స్వాధీనం చేసుకున్నారు.అదే ప్రాంతంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించిన మరో దాడిలో బనోత్ వనిత (32) వద్ద నుంచి మాన్షన్ హౌస్ 180 మి.లీ. సీసాలు 3, ఆఫీసర్స్ ఛాయిస్ 90 మి.లీ. సీసాలు 2, మోర్ అండ్ మోర్ విస్కీ 180 మి.లీ. సీసాలు 11, ఆఫీసర్స్ ఛాయిస్ 180 మి.లీ. సీసా ఒకటి, మెక్‌డోవెల్స్ విస్కీ 180 మి.లీ. సీసాలు 8 స్వాధీనం చేసుకున్నారు.దేవేందర్‌నగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో మొత్తం మూడు ఎక్సైజ్ కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయించే దుకాణాలపై నిఘా కొనసాగిస్తామని పేర్కొన్నారు.